PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 189 | విజయవాడ, శుక్రవారం 10 ఫిబ్రవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 10 February 2023 | Rs

దేశానికే అప్రతిష్ట

- అదానీకి దేశాన్ని రాసిచ్చిన మోడీ
- రాష్ట్రం మొత్తం ఆయన చేతుల్లోనే
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

లోపలి పేజీలో..



విద్యుద్దీపాలతో అలంకరణలో గుణదల మేరీ మాత ఆలయం

లోపలి పేజీలో..

ఆయిల్ కంపెనీలో ఘోరం

ట్యాంకు శుభ్రం చేసేందుకు దిగిన ఏడుగురు కార్మికులు మృతి

యాజమాన్య నిర్లక్ష్యంపై సిఐటియు ఆధ్వర్యాన ధర్నా

మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

ప్రభుత్వం, ఫ్యాక్టరీ యాజమాన్యం కలిసి రూ.50 లక్షలు చొప్పున ఇచ్చేందుకు అంగీకారం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, అమరావతి బ్యూరో

కాకినాడ జిల్లాలో బుధవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న ఆయిల్ కంపెనీకి చెందిన పరిశ్రమలో ఆయిల్ ట్యాంకర్ క్లీన్ చేయడానికి దిగి ఊపిరి ఆడక ఏడుగురు కార్మికులు మృతి చెందారు. వీరిలో ఐదుగురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు, మిగిలిన ఇద్దరూ కాకినాడ జిల్లాకు చెందినవారు. తోటి కార్మికులు, స్థానికులు, మృతుల బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పెద్దాపురం మండలం జి.రాగంపేటలో అంబటి సుబ్బన్న అండ్ కో ఆయిల్ కంపెనీకి చెందిన పరిశ్రమను ఏడాది క్రితం నిర్మించారు. అప్పటి నుంచి ఉత్పత్తిని ప్రారంభించారు. బుధవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో ఫ్యాక్టరీలోని ఐదో నెంబరు ఆయిల్ ట్యాంకును శుభ్రం చేసేందుకు ప్యాకింగ్ సెక్షన్‌కు చెందిన ఇద్దరు కార్మికులను అందులోకి యాజమాన్యం దింపింది. 25 అడుగుల ఎత్తున్న ఈ ట్యాంకులోకి ఎలాంటి భద్రతా పరికరాలు ఇవ్వకుండా కార్మికులను పంపింది. వారు రాకపోయే సరికి మరో ఇద్దరిని, ఆ తర్వాత మరో ఇద్దరిని ఇలా విడత విడతలుగా ఏడుగురుని ట్యాంకులోకి దింపింది. ట్యాంకులో దిగిన కార్మికుల్లో ఏ ఒక్కరూ బయటకు రాకపోవడంతో తోటి కార్మికులు అనుమానం వచ్చి చూసేసరికి అందులో వారు విగత జీవులుగా పడి ఉన్నారు. ఘాటైన వాయువుల వల్ల ఊపిరాడక మిగతా 2లో



ఫ్యాక్టరీ వద్ద నిరసన తెలుపుతున్న మృతుల బంధువులు, కార్మికులు

'ఈజ్ ఆఫ్ డూయింగ్' మత్తు నుండి బయటకు రండి : సిపిఎం

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మత్తు నుండి బయటకు వచ్చి, కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విడుదల చేసిన ప్రకటనలో ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. మరణించిన ఏడుగురు కార్మికుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని, ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీల్లో, పని ప్రదేశాల్లో కార్మికులు మరణిస్తున్న ఘటనలు ఈ కాలంలో ఎక్కువయ్యాయని, కార్మికులకు భద్రతా చర్యలు కల్పించడంలో యాజమానులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కూడా యాజమానులకే కొమ్ముకాస్తున్నాయని తెలిపారు. ఇకనైనా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫ్యాక్టరీలలోనూ, పని ప్రదేశాలలోనూ కార్మికులకు భద్రతా ఏర్పాట్లు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ముఖ్యమంత్రి వెంటనే కార్మికుల భద్రత, సంక్షేమంపై కార్మిక సంఘాలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాలని కోరారు.

అదానీ అక్రమాలపై
నేడు విచారణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపు సంస్థల అక్రమాలకు సంబంధించిన వ్యవహారంపై శుక్రవారం నాడు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సన్నిహితుడైన గౌతమ్ అదానికి చెందిన ఈ గ్రూపు సంస్థలు అనేక అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ సంస్థ విడుదల చేసిన నివేదికపై దర్యాప్తు జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అత్యవసర ప్రాతిపదికన దీనిపై విచారణ చేపట్టేందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వద్ద లిస్టు చేశారని ఈ పిల్ దాఖలు చేసిన న్యాయవాది విశాల్ తివారి గురువారం తెలిపారు. ఇదే అంశానికి సంబంధించి దాఖలైన పిటిషన్లు శుక్రవారం నాడు విచారణకు రానున్నాయని, తన పిటిషన్‌ను కూడా అదే రోజు విచారణ చేపట్టాల్సిందిగా న్యాయవాది విశాల్ చేసిన విజ్ఞప్తికి జస్టిస్ చంద్రచూడ్ అంగీకరించి, అనుమతించారు. 'ఇదే తరహా పిటిషన్లు శుక్రవారం విచారణకు రానున్నాయి. ఇవి కూడా హిండెన్‌బర్గ్ పరిశోధన నివేదికలకు సంబంధించినవే. దేశ ప్రతిష్టతను దెబ్బతీయడమే గాకుండా, ఆర్థికంగానూ తీవ్ర నష్టాన్ని కలిగించిన ఈ వ్యవహారంపై అత్యవసర విచారణ అవసరం' అని న్యాయవాది విశాల్ విజ్ఞప్తి చేయగా..' సరే..జత చేయండి' అని సిజెఐ పేర్కొన్నారు. ఈ ధర్మాసనంలో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ జెబి పర్దివాలా ఉన్నట్లు తెలిపారు. బడా కార్పొరేట్ సంస్థలకు రూ.500 కోట్లు మించి రుణాలు మంజూరుకు సంబంధించిన విధానాన్ని పున్ణసమీక్షించాల్సిన అవసరం కూడా ఉందని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కూడా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని తివారి తన పిల్‌లో పేర్కొన్నారు.

మోగిన ఎమ్మెల్సీ నగారా

- రాష్ట్రంలో 14 స్థానాలకు పోలింగ్
- 5 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు
- 9 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. 14 ఉపాధ్యాయ, పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణలో ఒక ఉపాధ్యాయ, ఒక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ మార్చి 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మార్చి 16న వెల్లడిస్తారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి, కడప, అనంతపురం, కర్నూలు పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, కడప, అనంతపురం, కర్నూలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. అనంతరం, కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు గుణపాటి దీపక్ రెడ్డి, బిటెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి) పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, పశ్చిమ గోదావరి స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్, మంతెన వెంకట సత్యనారాయణరాజు, తూర్పు గోదావరి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ చిక్కల రామచంద్రరావు, శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బిఎన్ రాజ సింహులు, కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనుంది.

తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనర్ధన్ రెడ్డి పదవీ కాలం మార్చి 29తోనూ, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సయ్యద్ అస్సాన్ జాఫ్రి పదవీకాలం మే1తో ముగియనుంది. రెండు రాష్ట్రాల్లో నోటిఫికేషన్ తేదీతోపాటు ఎన్నికల తేదీ, ఫలితాల వెల్లడి ఒకే రోజున జరగనుంది.

ఎన్నికల షెడ్యూల్

నోటిఫికేషన్	ఫిబ్రవరి 16
నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ	ఫిబ్రవరి 23
నామినేషన్ల పరిశీలన	ఫిబ్రవరి 24
నామినేషన్ల ఉపసంహరణ	ఫిబ్రవరి 27
పోలింగ్	మార్చి 13
ఎన్నికల ఫలితాలు	మార్చి 16

గాడిలో ఆదాయం

- జిఎస్‌టి వసూళ్లలో మనమే టాప్
- ఆదాయ వనరులశాఖపై సిఎం సమీక్ష
- ఉద్యోగుల జీతాలు, ఓడిపైనా చర్చ!

లోపలి పేజీలో..



విజయవాడ బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు నాయకులు

వ్యవసాయ అనుబంధ రంగాలకు
బడ్జెట్‌లో నిధులు పెంచాలి

రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర కార్యాలయాల వద్ద నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్రం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు, ఉపాధి హామీ చట్టానికి, ఆహార భద్రతకు నిధులు తగ్గించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తపాలాశాఖ, బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయాల ఎదుట అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. విజయవాడలోని బిఎస్‌ఎన్‌ఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మిగతా 2లో

పుస్తకంతో కొత్త ఆలోచనల ప్రపంచం

విజయవాడ పుస్తక మహోత్సవ ప్రారంభ సభలో గవర్నర్

ప్రజాశక్తి- ఎడ్యుకేషన్ (విజయవాడ)

కొత్త ఆలోచనల ప్రపంచంలోకి తీసుకెళ్లేది పుస్తకమేనని, తద్వారానే విజ్ఞాన వినోదాలను ఆశ్వాదించవచ్చని రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో పది రోజుల పాటు జరగనున్న 33వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో గవర్నర్ మాట్లాడుతూ పుస్తకాలు మనలను మరింత జ్ఞానవంతులను చేస్తాయని, పుస్తకం నిజమైన స్నేహితుడని అన్నారు. ఇతర భాషలను నేర్చుకునే ముందు మాతృభాషను ప్రేమించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని, మాతృభాష మాధ్యమంగా సాగే సంభాషణలు, రచనలు ఎంతో ప్రభావవంతంగా ఉంటాయని పేర్కొన్నారు. మాతృభాషపై ప్రేమ, అభిరుచి పెంపొందించడానికి పుస్తకాలు ఉత్తమ సాధనమన్నారు. మాతృభాషలోని పుస్తకాల నుండి ఇతిహాసాలు, నీతి కథలను చదవాలని ప్రోత్సహించిన తన చిన్ననాటి రోజులు ఇంకా గుర్తున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 81 మిలియన్ల మంది తెలుగు మాట్లాడుతుండగా, దేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు నాలుగోదని అన్నారు. చిన్నప్పటి నుంచీ పుస్తకాలను చదివేలా పిల్లలను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతి ఏటా పుస్తక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పుస్తకం విజ్ఞానం వికాసాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులు, మహిళలు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ప్రతి ఒక్కరికీ ఈ పుస్తక ప్రదర్శన ఉపయోగపడుతుందని తెలిపారు. తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ విజయవాడ పుస్తక మహోత్సవానికి దేశవ్యాప్తంగా మంచి పేరుందన్నారు. ఎంతోమంది ఈ ప్రదర్శన కోసం ఎదురు చూస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ్‌కుమార్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య, గౌరవాధ్యక్షులు బి.బాబ్జి, పలువురు పబ్లిషర్లు పాల్గొన్నారు. అనంతరం పుస్తక ప్రదర్శనను గవర్నర్ తిలకించారు.



పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు

'యువగళం' బందోబస్తులో హెడ్‌కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి- జీడీనెల్లూరు (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా జీడీనెల్లూరు మండలంలోని బంగారెడ్డిపల్లి పంచాయతీ సమిసిరెడ్డిపల్లి గ్రామంలో లోకేష్ నిర్వహిస్తున్న 'యువగళం' పాదయాత్ర బందోబస్తు విధులకు వచ్చిన హెడ్‌కానిస్టేబుల్ ఎ.రమేష్ (52) గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో హఠాత్తుగా గుండెపోటుతో కుప్పకూలారు. అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది ఎస్ఐ వాహనంలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే రమేష్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఐరాల పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆయన అదే ఊర్లో ఉంటున్నారు. పని ఒత్తిడి వల్లే గుండెపోటుకు గురైనట్లు సమాచారం. చిత్తూరు జిల్లా ఎస్‌పి వై.రిశాంత్‌రెడ్డి స్పందిస్తూ, రమేష్ కుటుంబానికి పోలీసు శాఖ తరుపున రావాల్సిన అన్ని ప్రయోజనాలనూ 15 రోజుల్లో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కుటుంబంలో అర్హత ఉన్న వారికి ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.



డిస్నీలో 7వేల మందికి ఎసరు


లాస్‌ఏంజెల్స్ : అమెరికన్ కంపెనీలు ఖర్చులు తగ్గించుకుని, ఆదాయాలను పెంచుకునేందుకు ఉద్యోగుల పొట్టకొడుతున్నాయి. తాజాగా వాల్ట్ డిస్నీ ఏడు వేల ఉద్యోగులను తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇది ఆ కంపెనీలోని 3.6 శాతం ఉద్యోగులకు సమానం. ఇప్పటికే అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్ వంటి సాఫ్ట్‌వేర్ దిగ్గజాలతోపాటు బోయింగ్ వంటి విమానయాన సంస్థలు ఉద్యోగాల్లో కోత పెడుతున్నాయి. స్ట్రీమింగ్ వ్యాపారాన్ని లాభదాయకంగా మార్చడానికి ఏడు వేల ఉద్యోగులను తగ్గించుకోవాలని నిర్ణయించామని వాల్ట్ డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్ పేర్కొన్నారు. కంపెనీలో మొత్తం రెండు లక్షల 20 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గత మూడు నెలల్లో డిస్నీకి ఖాతాదారులు ఒక్క శాతం తగ్గి 16.81 కోట్లకు పరిమితమయ్యారు. కంపెనీ ఆదాయం 23.512 బిలియన్ డాలర్లు, 1.279 బిలియన్ డాలర్ల లాభాలు నమోదైనట్లు ఆ కంపెనీ తెలిపింది.

అమరావతే రాజధాని

- కేంద్రం చెప్పిందదే
- టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రరాజధాని అమరావతే అని కేంద్రహోం శాఖ తన అఫిడవిట్‌లో స్పష్టం చేసిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర హోంశాఖ సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో విభజన చట్టం, కేంద్రం నియమించిన కమిటీ నివేదిక ప్రకారమే రాజధాని అమరావతిని నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకు భిన్నంగా మూడు రాజధానులంటూ జగన్ మూడు ముక్కలాటకుతెరతీశారని విమర్శించారు. అమరావతి నిర్మాణంలో టిడిపి ప్రభుత్వం రూ.11,395కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పనులను పరుగులు తీయించామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ వీటిని నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టా రని విమర్శించారు. విశాఖను కబ్జాల నగరం, గంజా యి కేంద్రాలుగా మార్చారని ఆరోపించారు. కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో అమరావతే న్యాయరాజధానిగా ఉంటుందని చెప్పారన్నారు.



జివో 1 రద్దు చేస్తాం

తాము అధికారంలోకి వస్తే రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన జివో 1ను రద్దు చేస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు సమాధానం చెప్పారు. ఈ జివోను ప్రభుత్వం ఎందుకు తీసుకొచ్చిందని నిలదీశారు. కాకినాడ ఫ్యాక్టరీలో 7 మంది చనిపోయారని అలాంటప్పుడు ఫ్యాక్టరీలు మూసేస్తారా అని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్ర ప్రశాంతంగా జరుగుతున్నా అడ్డుకొని పైశాచిక ఆనందం పొందాలని భావిస్తున్నారని తెలిపారు. గతంలో జగన్ తండ్రి, చెల్లి పాదయాత్రలు చేశారని చెప్పారు. అందరి ఫోన్ ట్యాప్‌లు అవుతున్నాయని అధికార పార్టీ ఎమ్మెల్యే ఆరోపణలు చేశారని తెలిపారు. తనతో సహా అందరి ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని పేర్కొన్నారు.

పాత పెన్షన్ అమలుపై
ప్రధాని అక్కసు

- ఆర్థిక క్రమశిక్షణ అవసరమంటూ హెచ్చరికలు
- ప్రతిపక్షాలపై మరోమారు మోడీ మాటల దాడి
- ప్రజా సమస్యలపై మళ్లీ దాటవేత

లోపలి పేజీలో..

భూకంప ధాటికి ఆరు మీటర్లు జరిగిన టర్కీ


- 19 వేలకు చేరిన మృతుల సంఖ్య

అస్పష్ట ప్రకటనతో రాజకీయమా?

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర రాజధాని అంశంపై కేంద్రం చేసిన అస్పష్టమైన ప్రకటనను అడ్డం పెట్టుకుని చంద్రబాబు రాజకీయాలు చేయడం తగదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో తన రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని పెంచుకునేందుకే కేంద్రం అమరావతికి అనుకూలంగా ప్రకటన చేసిందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.. కేంద్రం వేసిన శివరామకృష్ణ కమిటి నివేదిక ఇస్తే తన మంత్రి నారాయణతో మరో కమిటివేసి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయకుండా నెలలోపే అమరావతి రాజధాని అని చంద్రబాబు ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. చంద్రబాబు బినామీల పేరుతో ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేశారని తమ ప్రభుత్వం వచ్చాక వారి దోపిడికి అడ్డుకట్ట వేశామన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే మూడు రాజధానుల అజెండాతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఐదేళ్లలో చంద్రబాబు అమరావతిపై కేవలం రూ 5వేల కోట్లు ఖర్చు పెట్టి అన్నీ తాత్కాలిక భవనాలను కట్టారు తప్ప శాశ్వత ప్రాతిపాదికన ఏమి చేయలేదన్నారు. ఇప్పుడు అమరావతి భూముల ధరలు పెంచుకుని ప్రయోజనం పొందేందుకు కేంద్రం చేసిన అస్పష్ట ప్రకటనను ఆధారం చేసుకుంటున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను సైతం వక్రీకరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వసతులతో కూడిన రాజధానిని నిర్మించాలంటే 30వేల ఎకరాల ప్రభుత్వ భూమి వున్న చోట రాజధానిని కట్టాలని అన్నారు తప్ప అమరావతే రాజధాని అని జగన్ ఎక్కడా అనలేదన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అంశంతో చంద్రబాబునాయుడు లబ్ధిపొందాలని చూస్తున్నారని వాస్తవంగా తెలుగుదేశంకే ఫోన్‌ట్యాపింగ్ చేసే సంస్కృతి వుందన్నారు. తన ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేయించారని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజలను నమ్ముకుంటుంది తప్ప వారిమాదిరి ఫోన్ ట్యాపింగ్‌లతో కాదని అన్నారు. తెలుగుదేశం హయాంలో ఎబి వెంకటేశ్వరరావుకు ఫోన్‌ట్యాపింగ్ పనితప్ప మరోపని వుండేది కాదని విమర్శించారు.



టైంస్కేలుకు సమానంగా జీతాలు

- ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపధ్యాయులకు ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం జిఓలు 24, 40, 5 ప్రకారం మినిమం టైంస్కేలు అమలు చేయడం లేదని, 23 శాతం వేతనాలు పెంచడం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వర్కర్ల జెఎసి తెలిపింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, సెక్రటరీ జనరల్ బాలకాశి గురువారం ప్రకటన విడుదల చేశారు. వేతనాలు పెంచుతారని ఎదురుచూస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం మడమతిప్పడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కెజిబివి ఉద్యోగుల వేతనాలపై జారీచేసిన జిఓ ప్రకారం మినిమం టైంస్కేలు అమలు చేయాలని కోరారు. కెజిబివి, సమగ్ర శిక్షలోని అన్ని క్యాడర్లకు వేతనం పెంపుదలను వెంటనే అమలు చేయాలని కోరారు. దీనికోసం ఉద్యోగులు నిర్వహించే అన్ని రకాల పోరాటాలకు జెఎసి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. 23 శాతం వేతనం పెంపుపట్ల సిఆర్‌టిలు బాధ, వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 2018లో గత ప్రభుత్వం ఎంటిఎస్ జిఓనెంబరు 24ను విడుదల చేసిందని పేర్కొన్నారు.

సమగ్ర శిక్షలోని ఏడు క్యాడర్లకు ఎటువంటి వేతన పెంపూ జరగలేదని వివరించారు. టీచర్ల ఆందోళన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకోకుండా ప్రభుత్వం ఇచ్చిన జిఓ ప్రకారం జీతాలు పెంచకుండా తీవ్ర అన్యాయం చేశారని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కెజిబివి బోధనా సిబ్బంది జీతాల పెంపుదల నిర్ణయాన్ని పునరాలోచించి మినిమం టైంస్కేలు అమలు చేయాలని, సమగ్రశిక్షలోని అన్ని క్యాడర్లకు వేతనాలు పెంపు చేయాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వెట్టిచాకిరీ నేరం

- 15 వరకు సిఐడి ఆధ్వర్యాన వారోత్సవాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏ వ్యక్తి అయినా తన వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోయి మరొకరి వద్ద వెట్టిచాకిరి చేయడం నేరం అని రాష్ట్ర సిఐడి చీఫ్ ఎన్ సంజయ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వెట్టిచాకిరి అనే ఆనవాళ్ల లేకుండా చర్యలు తీసుకునేందుకు శుక్రవారం నుంచి ఈ నెల 15 వరకు వెట్టిచాకిరి నిర్మూలన కోసం సిఐడి ఆధ్వర్యాన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళగిరిలోని సిఐడి ప్రధాన కార్యాలయంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం 'ఆపరేషన్ స్వేచ్ఛ' అనే కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరిని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 23 కింద నిషేధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 9ని వెట్టిచాకిరి నిర్మూలన దినోత్సవంగా జరుపుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఇందుకు కార్మికశాఖ, మాతా, శిశు సంక్షేమశాఖలు, మానవ హక్కులు, బాలల హక్కులపై పనిచేసే స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, హక్కులు అందరికీ లభించేలా కృషి చేస్తామని సిఐడి అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిఐడి ఎస్‌పిలు అమిత్‌బర్దర్, రత్న, శ్రీకాంత్, సరిత, స్నేహిత తదితరులు పాల్గొన్నారు.

సిఐడి మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై చర్యలు తీసుకుని నివేదించండి

- రాష్ట్ర సిఎస్‌కు కేంద్ర హోంమంత్రిత్వశాఖ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఐడి మాజీ చీఫ్ పివి సునీల్ కుమార్‌పై నర్సాపురం ఎంపి కె రఘురామ కృష్ణరాజు చేసిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని కేంద్రానికి నివేదించాలని రాష్ట్ర సిఎస్‌కు కేంద్ర హోంమంత్రిత్వశాఖ కార్యదర్శి సంజీవ్ కుమార్ గురువారం లేఖ రాశారు. సునీల్ కుమార్‌పై వచ్చిన ఫిర్యాదులపై డిఓపిటి ప్రకారం చర్యలు తీసుకుని ఆ అంశాన్ని కేంద్రానికి నివేదించాలని ఆదేశించారు.

దేశానికే అప్రతిష్ట

- అదానీకి దేశాన్ని రాసిచ్చిన మోడీ
- రాష్ట్రం మొత్తం ఆయన చేతుల్లోనే
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అదానీ కుంభకోణంతో దేశానికి ప్రపంచంలో చెడ్డపేరు వచ్చిందని, వెంటనే దీనిపై విచారణ జరిపించాలని పలువురు వక్తలు కోరారు. 'అదానీ ఆర్థిక కుంభకోణాలు' అనే అంశంపై గురువారం పిసిసి ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆంధ్రరత్న భవన్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌తోపాటు సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి, పలు ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అదానీ చేసిన కుంభకోణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్ట దెబ్బతిందని పేర్కొన్నారు. దీనిపై ప్రధాని మోడీ నోరెత్తడం లేదని అన్నారు. పైగా సమాధానం చెప్పాలని కోరితే ఇడి వ్యతిరేక శక్తులన్నీ ఒకటయ్యాయని ప్రకటన చేసి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అతి తక్కువకాలంలో ప్రపంచంలోనే మూడో ఆస్తిపరుడుగా ఎదిగిన అదానీ అతితక్కువ పన్ను కడుతున్నారని, ఇదెలా సాధ్యమని ప్రశ్నించారు. దీనిపై ఇడి ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. మోడీ దేశం మొత్తాన్ని అదానీకి రాసిచ్చారని, రాష్ట్రంలోనూ అదే పరిస్థితి ఉందని విమర్శించారు ప్రైవేటు షేర్లు అమ్ముకుంటే అభ్యంతరం లేదని ప్రభుత్వ రంగమైన గంగవరం పోర్టును కూడా కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 75 వేల ఎకరాలను అదానీ ఎనర్జీకి రాసిచ్చారని, ఒకవైపు ఆర్థిక కుంభకోణాలు జరుగుతుంటే మరోవైపు రాష్ట్రం ప్రోత్సహించేలా వ్యవహరించడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలైన ఎస్‌బిఐ, ఎల్ఐసి లాంటి సంస్థల మెడపై కత్తిపెట్టి అదానీకి లోన్లు ఇప్పించారని విమర్శించారు. దీనికితోడు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ అదానీ చేతిలో పెడుతున్నారని తెలిపారు. అదానీ, మోడీ కలిసి దోచుకుంటూ దేశాన్ని గుల్లచేస్తున్నారని, దీనిపై జెపిసి వేసి విచారించాలని కోరారు. ఏడాదిలో వంద రోజులు విదేశీ పర్యటనలు, విదేశీయులతో చర్చలు జరుపుతున్న ప్రధాని అవన్నీ కూడా అదానీ కోసమే చేశారని ఇటీవల వచ్చిన నివేదికలు బయటపెడుతున్నాయని తెలిపారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సభకు అధ్యక్షత వహించిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణంపై పార్లమెంటులో ప్రధానిని 86 ప్రశ్నలు అడిగితే ఒక్క ప్రశ్నకూ సమాధానం చెప్పకుండా విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగం చేసి మోడీ దేశ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ అవినీతి అక్రమాలపై ప్రధాని సమాధానం చెప్పాలన్నారు.

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ఒక పథకం ప్రకారం షేర్ల విలువ పెంచి దాన్ని బ్యాంకుల్లో పెట్టుకుని వేలకోట్లు దోచుకున్నారన్నారు. అవినీతి జరిగిన తీరునూ హిండెన్‌బర్గ్ నివేదిక బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని నోరెత్తడం లేదని విమర్శించారు. దేశభక్తులమని చెప్పుకుంటున్న బిజెపి నాయకులుగానీ, రాష్ట్రంలో వైసిపి, టిడిపిగానీ దీనిపై మాట్లాడటం లేదని అన్నారు. మొత్తం వ్యవస్థలను అదానీ కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ మాట్లాడుతూ.. అదానీ విషయంలో మోడీ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ.. దేశాన్ని దోచుకోవడమే ధ్యేయంతో మోడీ పాలన సాగుతోందని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య జాతీయ నాయకులు దుర్గాభవాని మాట్లాడుతూ.. గతంలో అనేక కుంభకోణాలు జరిగాయని, అప్పట్లో పాలకులు దానికి సమాధానం చెప్పారని, బాధ్యులపై చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాంతియాకుమారి మాట్లాడుతూ.. అదానీ అక్రమాలపై పెద్దఎత్తున పోరాటం నిర్వహించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఛార్టర్డ్ ఎకౌంటెంట్ నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ.. ఇక్కడ డబ్బులను మారిషస్ తీసుకెళ్లి అక్కడ నుండి పెట్టుబడుల రూపంలో దేశానికి తీసుకొచ్చి అదానీ షేర్ల విలువను అమాంతం పెంచేశారని అన్నారు. అలా పెట్టుబడులు పెట్టిన కంపెనీలు ఎక్కడున్నాయో కూడా తెలియదని, దీనిపై సిబిఐగానీ, ఇడిగానీ విచారణ జరపవని విమర్శించారు. షేర్ మార్కెట్‌ను తన గుప్పెట్లో పెట్టుకున్నారని అన్నారు. పిసిసి నాయకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. అక్రమాలు, అవినీతి మోడీ నినాదాలుగా మారాయని విమర్శించారు. రైతు నాయకులు ఎర్నేని నాగేంద్రనాథ్, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ నాయకులు గోళ్ల నారాయణరావు, సీనియర్ నాయకులు కొలనుకొండ శివాజీ, ఉప్పులేటి దేవీప్రసాద్, నరహరిశెట్టి నరసింహారావు, రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి నింపిన మహిళా ఫెస్ట్

- తరుణీ తరంగాలు ముగింపు సభలో ఎస్‌బిఐ డిజిఎం రంగరాజన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

మహిళల్లో స్ఫూర్తి నింపేందుకు మహిళా ఫెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని ఎస్‌బిఐ డిజిఎం కె.రంగరాజన్ అన్నారు. 'తరుణీ తరంగాలు' ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న మహిళా ఫెస్ట్-2023 ముగింపు కార్యక్రమం గురువారం సాయంత్రం విజయవాడ మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రంగరాజన్ మాట్లాడుతూ.. సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు సమస్యలను మహిళలు ఎలా ఎదుర్కోవాలో ఇటువంటి కార్యక్రమాల ద్వారా తెలియచేప్పడం గొప్ప విషయమన్నారు. వెనుకబాటుతనాన్ని మహిళలు అధిగమించాలని సూచించారు. యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎం.రజనీకాంతారావు మాట్లాడుతూ.. ఎంతో ఉన్నత స్థానంలో నేడు మహిళలు ఉన్నారన్నారు. వారు తలచుకుంటే ఏదైనా సాధించగలరని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.


మహిళా ఫెస్ట్‌లో ఆకట్టుకున్న ప్రదర్శన

సభకు అధ్యక్షత వహించిన తరుణీ తరంగాలు ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విద్యాకన్నా మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మహిళా ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంకు ఏరియా మేనేజర్ విశ్వనాథ రాజు, తరుణీ తరంగాలు అధ్యక్షులు డాక్టర్ రావి శారద, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి రశ్మి, తరుణీ తరంగాలు సెక్రటరీ డి.రమాదేవి, డి.జ్యోత్స్న పాల్గొన్నారు.

విద్యార్థులకు 2 నుంచి రాగిజావ

- సత్యసాయి ట్రస్టుతో ప్రభుత్వం ఒప్పందం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మార్చి 2 నుంచి రాగిజావను ప్రభుత్వం అందించనుంది. జగనన్న గోరుముద్దలో భాగంగా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు భాగస్వామ్యంతో ప్రభుత్వం దీనిని అందించనుంది. విద్యార్థులకు చిక్కీ ఇవ్వని రోజుల్లో రాగిజావను ఇవ్వనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గురువారం ఇందుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. పాఠశాల విద్యాశాఖ అధికారులు, ట్రస్టు ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాగిజావను అదనంగా చేర్చడం ద్వారా మరింత పౌష్టికాహారం పిల్లలకు అందుతుందన్నారు. విద్యారంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టామని, తల్లులు తమ పిల్లలను బడికి పంపించేందుకు అవసరమైన ప్రోత్సాహకం కోసం పాఠశాలల వ్యవస్థను మార్పు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనరు ఎస్ సురేష్ కుమార్, ఎపిఇడబ్ల్యూఐడిసి ఎమ్‌డి సిఎన్ దివాన్ రెడ్డి, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరు నిధి మీనా, సత్యసాయి జిల్లా కలెక్టరు పి బసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ కంపెనీలో ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందారని తోటి కార్మికులు తెలిపారు. ట్యాంకు కింది భాగాన్ని కట్ చేసి మృతదేహాలను బయటకు తీశారు. మృతుల్లో పాడేరుకు చెందిన వెచ్చంగి కృష్ణ (35), వెచ్చంగి నరసింహ (38), వెచ్చంగి సాగర్ (20), కురతాడు బంజుబాబు (26), కుర్ర రామారావు (43), కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన కట్టమూరి జగదీష్ (25), యల్లమిల్లి దుర్గాప్రసాద్ (27) ఉన్నారు. వీరిలో కృష్ణ, నరసింహ, సాగర్ ఒకే కుటుంబానికి చెందిన వారు. ప్రమాద విషయం తెలియగానే పొలిమేరు గ్రామం నుంచి మృతులు బంధువులు ఫ్యాక్టరీకి చేరుకున్నారు. వారి రోదనలతో అక్కడ తీవ్ర విషాదం నెలకొంది. ఘటనా స్థలాన్ని కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తదితరులు సందర్శించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు పోలీసులు తరలించారు.

రక్షణ చర్యలు గాలికి

కార్మికుల మృతికి యాజమాన్యం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఆయిల్ ట్యాంకులోకి కార్మికులు దించేటప్పుడు వారికి అవసరమైన ఆక్సిజన్ అందించాలి. ట్యాంకర్‌లో వచ్చే ఘాటైన వాయువులను తట్టుకునేందుకు మాస్కులతోపాటు రక్షణ కవచాలు ఇవ్వాలి. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇవేమీ ఇవ్వకుండానే కార్మికులను ట్యాంకులోకి దింపింది. ఆయిల్ ట్యాంకులోకి వెళ్లిన కార్మికులు సమయం గడుస్తున్నా ఎందుకు బయటకు రాలేదనే విషయాన్ని కూడా యాజమాన్యం పట్టించుకోలేదు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఏడుగురు కార్మికులు చనిపోయారని తోటి కార్మికులు చెబుతున్నారు. మృతులంత ఫ్యాక్టరీ ప్యాకింగ్ కార్మికులు. ఎలాంటి అనుభవమూ లేని వీరిని ట్యాంకును శుభ్రం పని అప్పగించింది. మృతులకు సంబంధించి ఒక్కో కుటుంబానికీ కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మృతుల కుటుంబసభ్యులు, గ్రామస్తులు, తోటి కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ ఆవరణలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఆయిల్ ఫ్యాక్టరీకి అనుమతులు లేవన్నారు. వెంటనే పరిశ్రమ కార్యకలాపాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు యాజమాన్య నిర్లక్ష్యమే కారణమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మృతులకు సంబంధించి ఒక్కొక్క కుటుంబానికీ ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున, ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.25 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించాయి. మొత్తంగా ఒక్కొక్క కుటుంబానికీ రూ.50 లక్షలు నష్టపరిహారం అందనుందని కలెక్టర్ తెలిపారు.

కాకినాడ ఘటన కలచివేసింది
టిడిపి అధినేత చంద్రబాబు

కాకినాడ జిల్లాలోని అంబటి ఆయిల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాద ఘటనపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఏడుగురు కార్మికులు మృతిచెందడం తనను కలచివేసిందని గురువారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం ప్రభుత్వ వైఫల్యమేనని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. ఎల్జీపాలిమర్స్ వంటి ఘటనలు రాష్ట్రమంతటా జరుగుతున్నా.. ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఏడుగురు ఉసురు తీసిన నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌పై భయమెందుకు?

- విచారణ జరిపించండి : ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

తన ఫోన్ ట్యాపింగ్ అయిందని తాను స్వయంగా ఆధారాలతో సహా నిరూపిస్తే విచారణ జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి భయమెందుకని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. తనకు మద్దతునిస్తున్న 11 మంది కార్పొరేటర్లతో కలిసి గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. తన ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు బుధవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశానన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేస్తేనే అసలు నిజాలు వెలుగుచూస్తాయని తెలిపారు. ఓ పథకం ప్రకారం అది ట్యాపింగ్ కాదని రికార్డింగ్ అని తన స్నేహితుడు రామశివారెడ్డితో చెప్పించారన్నారు. ఆ రికార్డింగ్ వినిపించమని విలేకరులు అడిగితే డిలీట్ అయిందని చెప్పడంతోనే ట్యాపింగ్ అనేది స్పష్టంగా తెలిసిపోయిందని చెప్పారు. మరో ఆరు నెలల తర్వాత రాజకీయ చిత్రాలు, ఎన్నో విచిత్రాలు చూస్తారని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : ఎంపి ఆదాల

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగర పాలక సంస్థ అధికారులను ఎంపి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. నెల్లూరు నగర పాలక కమిషనర్‌తో కలిసి రూరల్ పరిధి కార్పొరేటర్లు, కార్పొరేషన్ అన్ని విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా కార్పొరేటర్లు స్థానిక సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా డ్రెయినేజీ, కాలువలు, రోడ్ల నిర్మాణం, దోమలు, కుక్కలు, పందుల తరలింపు వంటి సమస్యలను సమీక్షలో చర్చించారు. స్థానికంగా జరిగే అభివృద్ధి పనుల్లో కార్పొరేటర్లను భాగస్వామ్యం చేసుకుని పనుల పురోగతిని పర్యవేక్షించాలని అధికారులకు ఎంపి సూచించారు.

అప్పర్ భద్రను నిలువరించాలి

- 13 నుంచి ప్రాజెక్టుల బాట : రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాయలసీమ జిల్లాల్లో సాగు, తాగునీటికి కీలకమైన తుంగభద్ర డ్యామ్ కింద ఆయకట్టును ఎండగట్టేలా ఎగువన కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టును నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ నెల 13 నుంచి 24వ తేదీ వరకూ సిపిఐ ఆధ్వర్యాన రాష్ట్రంలో ప్రాజెక్టుల బాటను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సిఎం జగన్ అసమర్థత వల్లే అప్పర్ భద్రకు జాతీయ హోదాను ఇవ్వడంతోపాటు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ జిల్లాలోని హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, కెసి కెనాల్ కింద ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులన్నీ స్తంభించిపోయాయన్నారు. 13న కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ నుంచి తమ యాత్ర మొదలవుతుందని తెలిపారు. అదే రోజు పిఎబిఆర్, జీడిపల్లి, హంద్రీనీవా కాలువను పరిశీలిస్తామని చెప్పారు. 14న వేదవతి, గుండ్రేవుల, ముచ్చుమర్రి, సిదేశ్వరం, పోతిరెడ్డిపాడు, బనకచర్లక్రాస్ రెగ్యులేటర్, 15న రాజోలి, బ్రహ్మంసాగర్, గండికోట, వెలిగల్లు, 16న చిత్తూరు జిల్లాలోని హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టు, సోమశిల ప్రాజెక్టు, 17న వెలిగొండ ప్రాజెక్టు, 20న చింతలపూడి ఎత్తిపోతల పథకం, పోలవరం, 23న పలాస, హిరమండలం, తోటపల్లి, 24న తారకరామ ప్రాజెక్టు, బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పరిశీ లించిన అనంతరం అనకాపల్లిలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

జెఇఇలో ఎస్‌సి గురుకుల విద్యార్థుల ప్రతిభ : మేరుగ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జెఇఇ తొలివిడత పరీక్షల ఫలితాల్లో ఎస్‌సి గురుకులాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. 189 మంది పరీక్షలు రాయగా, 151 మంది అర్హత సాధించారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 93 మంది విద్యార్థులు ఐఐటిలలో సీట్లు పొందే అవకాశాన్ని దక్కించుకున్నారని పేర్కొన్నారు. ఎస్‌సి గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యాన రాష్ట్రంలోని కర్నూలు (చిన్నటేకూరు), గుంటూరు (అడవి తక్కెళ్లపాడు), కృష్ణా జిల్లా (ఈడ్పుగల్లు)లో జెఇఇ, నీట్ శిక్షణ కేంద్రాల్లో 189 మంది పరీక్షలు రాశారని తెలిపారు.


దీక్షల్లో కూర్చున్న పోరాట కమిటీ కో-కన్వీనర్ అయోధ్యరామ్ తదితరులు

విశాఖ ఉక్కు జోలికొస్తే సహించం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తోన్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించడానికి ముందుకు అడుగులు వేస్తే సహించేదిలేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 728వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ కన్‌స్ట్రక్షన్, ట్రాఫిక్, ఆర్ఎండి విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్, నాయకులు వరసాల శ్రీనివాసరావు, డి.శ్రీనివాస్, సిహెచ్.సన్యాసిరావు, అప్పలరాజు, గుమ్మడి నరేంద్ర మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను సమర్థించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగానే ప్లాంట్‌లో ఉత్పత్తిని తగ్గించి కొన్ని విభాగాలను మూసివేసి నష్టాల వైపు నడుపుతున్నారని విమర్శించారు. కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తూ ఉద్యోగోన్నతులు కల్పించకుండా, అనేక అవరోధాలు సృష్టించి పారిశ్రామిక అనిశ్చితికి పురుగొల్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు, ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రయివేటీకరణను నిలుపుదల చేయాలని, ఇప్పటికైనా పూర్తిస్థాయి ఉత్పత్తి దిశగా ప్లాంట్‌ను నడిపించాలని, సొంత గనులు కేటాయించాలని, విస్తరణ కోసం చేసిన అప్పులు మాఫీ చేయాలని, రెండు సంవత్సరాలుగా నిలిపివేసిన ఉద్యోగ నియామకాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో డి.హరనాథ్, ఈశ్వరరావు, పి.అప్పారావు, ఆర్.శ్రీనివాసరావు, అశోక్ పాల్గొన్నారు.

3 'వర్సిటీ'లకు విసిల నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం మూడు యూనివర్సిటీలకు విసిలను నియమించింది. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీస్ యూనివర్సిటీ (జెఎన్‌టియు) (విజయనగరం) వైస్ ఛాన్సలర్ (విసి)గా ఆంధ్ర యూనివర్సిటీలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలోని సీనియర్ ప్రొఫెసర్ కె వెంకట సుబ్బయ్యను నియమించింది. కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విసిగా జెఎన్‌టియు (హైదరాబాద్)లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ బానోతు ఆంజనేయప్రసాద్‌ను నియమించింది. ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా జెఎన్‌టియు (హైదరాబాద్)లోని పర్యావరణ శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం విభాగం ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డిని నియమించింది. ఇందుకు సంబంధించిన జిఓ 7, 8, 9లను ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు గురువారం విడుదల చేశారు. మూడేళ్లపాటు ఈ పదవుల్లో వారు కొనసాగుతారు.

కృష్ణానదిలో ముగ్గురు యువకుల గల్లంతు

- ఒకరి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని విఐపి శివాలయం ఘాట్ వద్ద కృష్ణానదిలో గురువారం ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వారు కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో మూడ్రోజులపాటు పూజలు చేశారు. శుక్రవారం ఒడుగు కార్యక్రమంలో భాగంగా సాయంత్రం శివాలయం ఘాట్ వద్ద యువకులు స్నానానికి దిగారు. అదే సమయంలో పవర్‌హౌజ్ టర్బైన్లు వదిలి పెట్టడంతో ఒక్కసారిగా నది ప్రవాహం పెరిగి ముగ్గురూ గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో నాగార్జునసాగర్ పైలాన్ కాలనికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఉప్పల చంద్రకాంత్ (26), హరి కీర్తి నాగరాజు (39), వార్షత్‌పతి (26) ఉన్నారని పోలీసులు తెలిపారు. పోలీసులు, జెన్‌కో, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రికి చంద్రకాంత్ మృతదేహం లభ్యమైంది.



కర్నూలులో తపాలాశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధులపై కోతపెట్టడం దారుణమని అన్నారు. వ్యవసాయంలో కీలకమైన ఎరువులకు సబ్సిడీ తగ్గించడం వల్ల వ్యవసాయ రంగం కుదేలవుతుందని విమర్శించారు. రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు యెర్నేని నాగేంద్రనాథ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో 67 శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, అటువంటి రంగంలో నిధులు కోత పెట్టడం అన్యాయమని అన్నారు. పెట్టుబడి సాయం కింద నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ.. కేంద్రం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌ల గుత్తాధిపత్యంలోకి తీసుకెళ్లేందుకు కుట్రలు చేస్తోందని, రైతులు సంఘటితంగా ఈ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ఏడాదికి రెండు వందల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి హరనాథ్ మాట్లాడుతూ.. కేరళ తరహా రుణవిమోచన చట్టం తెచ్చి ఆత్మహత్యల నుంచి రైతులను కాపాడాలని కోరారు. అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి పంటల బీమా పథకానికి నిధులు పెంచాలని, తద్వారా విపత్తులు, చీడపీడలు వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జాగృతి రైతుసంఘం అధ్యక్షులు మరీదు ప్రసాద్ మాట్లాడుతూ.. వ్యవసాయ పరిశోధనలకు నిధులు పెంచాలన్నారు. ఎపి కౌలురైతు సంఘం నాయకులు హరిబాబు, రైతుసంఘం నాయకులు యల్లమందరావు మాట్లాడుతూ.. రాష్ట్ర జీవనాడైన పోలవరానికి నిధులు కేటాయించకుండా కర్ణాటకలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎగువ భద్రకు నిధులు కేటాయించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాలతో పాటు నందికొట్కూరులో పోస్టాఫీస్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని తపాలా శాఖ ప్రధాన కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని నెహ్రూ చౌక్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధుల కోతపై కడప బిఎస్‌ఎన్‌ఎల్, పోస్టాఫీసు వద్ద నిరసన, ధర్నా నిర్వహించారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఏలూరులోని బిఎస్‌ఎన్‌ఎల్ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన తెలిపి, బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు డేగా ప్రభాకర్ పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం, హెడ్ పోస్టాఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పేద ప్రజలకు అన్యాయం చేసే కేంద్ర బడ్జెట్‌ను పున్ణపరిశీలించి మార్పులు చేయాలని ఒంగోలులోని బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. గుంటూరులోని బ్రాడీపేట బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలోని తపాల కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ పాల్గొన్నారు. మద్దతు ధరల కోసం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి 33 శాతం నిధులు తగ్గించారని విమర్శించారు. ముప్పాళ్లలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు.



నేడు ఎస్ఎస్ఎల్‌వి- డి2 ప్రయోగం

- కౌంట్‌డౌన్ ప్రారంభం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

ఈ ఏడాదిలో మొదటి ప్రయోగానికి సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) సిద్ధమవుతోంది. శుక్రవారం ఉదయం 9.18 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి చిన్న ఉపగ్రహ వాహక నౌక ఎస్ఎస్ఎల్‌వి-డి2 నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం వేకువ జామున 2.48 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఇది నిరంతరాయంగా 6.30 గంటల పాటు కొనసాగిన అనంతరం 9.18 గంటలకు రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఇస్రోకు చెందిన 156.3 కిలోల బరువుగల ఇఒఎస్ 07 ఉపగ్రహంతోపాటు యూఎస్ఎలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువుగల జానుస్-1, చెన్నై స్పేస్ కిడ్జ్ ఇండియా రూపొందించిన 8.7 అజాదీ శాట్-2ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ప్రయోగ వేదిక నుంచి రాకెట్ బయలుదేరిన 15 నిమిషాల వ్యవధిలో మూడు ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ఇస్రోకు చెందిన వివిధ కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలతో శ్రీహరికోటలో సందడి నెలకొంది. ప్రయోగ వేదికలోని వాహక నౌకను ఇస్రో అధిపతి డాక్టర్ సోమనాథ్ గురువారం పరిశీలించి శాస్త్రవేత్తలకు పలు సూచనలు చేశారు.

ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్తున్నా...

ఇంకా పడని జీతాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

తొమ్మిదో తేదీ వచ్చినా ఇంతవరకు చాలా మందికి వేతనాలు పడలేదని సమాచారం. నిధుల లేమి కారణంగానే ఈ పరిస్థితి అంటూ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరకు ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లినా.. ఫలితం కనిపించడం లేదని తెలుస్తోంది. ఈ నెలలో ఇప్పటికే ఎనిమిది రోజులపాటు వరుసగా ఓడిలో ఉన్నట్లు తేలింది. తొమ్మిది రోజుల్లో ఎనిమిది రోజులపాటు ఓడిలోనే ఉండడంతో ఆర్థికశాఖ కూడా ఆందోళనగానే ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా రూ.1,818 కోట్లు ఓవర్‌డ్రాఫ్ట్‌గా రికార్డయ్యింది. ఇప్పటికే జీతాల కోసం అనేక సంఘాలు అటు ఆర్థికశాఖకు, ఇటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా వినతిపత్రాలు అందించిన విషయం తెలిసిందే.

గాడిలో ఆదాయం

- జిఎస్‌టి వసూళ్లలో మనమే టాప్
- ఆదాయ వనరులశాఖపై సిఎం సమీక్ష
- ఉద్యోగుల జీతాలు, ఓడిపైనా చర్చ!


ఆదాయ వనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కరోనా సమస్యల నుంచి బయటపడిన అనంతరం రాష్ట్ర ఆదాయం గాడిలో పడుతున్నట్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అధికారులు వివరించారు. లక్ష్యాల దిశగా సాగుతున్నట్లు చెప్పడంపై ముఖ్యమంత్రి కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదాయ వనరుల శాఖలతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే శాఖల నుంచి ఎంత ఆదాయం వచ్చిందన్న దానిపై ఆరా తీశారు. సమీక్షలో భాగంగా రుణాలు, ఉద్యోగుల జీతాలు, ఓవర్‌డ్రాఫ్ట్ వంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. జిఎస్‌టి వసూళ్లలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది వసూళ్లు 6.91 శాతం వరకు పెరిగినట్లు అధికారులు వివరించారు. ఇప్పటి వరకు రూ.28,182 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. జిఎస్‌టికి పెట్రోల్, వృత్తిపన్ను, ఎక్సైజ్ ఆదాయాన్ని కూడా కలిపితే రూ.46,231 కోట్లు వచ్చినట్లు తెలిపారు. మొత్తం ఆదాయ లక్ష్యంలో 94 శాతం సమకూరినట్లు వివరించారు. జిఎస్‌టి వసూళ్లు జనవరి నాటికి దేశ సగటు 24.8 శాతంగా ఉండగా, రాష్ట్రంలో 26.2 శాతంగా ఉన్నట్లు తేలిందని అధికారులు వివరించారు. తెలంగాణలో 17.3 శాతం, తమిళనాడులో 24.9 శాతం, గుజరాత్‌లో 20.2 శాతంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

పన్నుల వసూళ్లలో తీసుకొచ్చిన మార్పుల కారణంగానే ఆదాయం పెరిగిందని సిఎంకు అధికారులు వివరించారు. ఎప్పటికప్పుడు డేటా అనలిటిక్స్ వల్ల కూడా ఫలితాలు వస్తున్నాయన్నారు. పన్నుల వసూళ్లను మరింత మెరుగుపరిచేందుకు ఇతర రాష్ట్రాల్లో ఉన్న మంచి విధానాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రిజిస్ట్రేషన్, ఖనిజ, అటవీ వంటి శాఖల్లో పరిస్థితిని కూడా సమీక్షించారు. గనుల శాఖలో నిర్దేశించిన ఐదు వేల కోట్ల లక్ష్యాన్ని సాధిస్తామని, ఇప్పటికే రూ.3,649 కోట్లు వచ్చిందని ఆ శాఖ అధికారులు వివరించారు. పనిచేయని గనులను పనిచేసేలా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రవాణా శాఖలో ఆదాయ లక్ష్యం రూ.3,853 కోట్లు కాగా, ఇప్పటికే రూ.3658 కోట్లు సాధించినట్లు ఆ శాఖ అధికారులు వివరించారు.

ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాల చెల్లింపుల్లో జాప్యం, ఓవర్‌డ్రాఫ్ట్‌లపై ఆర్థికశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిసింది. సంక్షేమ పథకాల అమలు కారణంగా జాప్యం జరుగుతున్నట్లు వివరించినట్లు సమాచారం. ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


కోర్టు వెలుపల సిపిఎం, రైతు సంఘం, వైసిపి నాయకులు

ల్యాండ్‌పూలింగ్ వ్యతిరేక ఆందోళనకారులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు)

రాజధాని పేరుతో రైతుల భూములను ల్యాండ్ పూలింగ్ కింద బలవంతంగా తీసుకోవద్దని ఆందోళనకు దిగిన సిపిఎం, వైసిపి నాయకులపై 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వం పెట్టిన కేసును గుంటూరు జిల్లా మంగళగిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గురువారం కొట్టివేశారు. ఈ కేసులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్, రాజధాని డివిజన్ అధ్యక్షులు కొర్రపోలు జగదీశ్వర్‌రెడ్డి, సిపిఎం నాయకులు డి.విజయభాస్కర్‌రెడ్డి, జె.నవీన్‌ప్రకాష్, జుంజు ప్రవీణ్, వైసిపి మంగళగిరి మండల అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు కళ్లం సాంబిరెడ్డి, మర్రెడ్డి శివరామిరెడ్డి, భీమవరపు కష్ణారెడ్డిపై ఐపిసి 341, 143 సెక్షన్ల కింద తాడేపల్లి పోలీసులు 2015లో కేసు నమోదు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి సరైన ఆధారాలు లేవని కేసును కొట్టివేశారు.

'యువగళానికి' అడ్డంకులు

- స్టూల్‌పై నిల్చుని లోకేష్ నిరసన
- 14వ రోజుకు పాదయాత్ర


సమిసిరెడ్డిపల్లిలో స్టూల్‌పై నిల్చుని నిరసన తెలుపుతున్న లోకేష్

ప్రజాశక్తి - జీడీ నెల్లూరు (చిత్తూరు జిల్లా)

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు ప్రభుత్వం అడుగడుగునా అవాంతరాలు కల్పిస్తోంది. బహిరంగ సభలకు అనుమతి లేదంటూ వాహనాలను అడ్డుకుంటూ, మైకులు లాక్కుంటూ పోలీసులు అడ్డంకులు సృష్టిస్తూనే ఉన్నారు. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరు మండలం ఆత్మకూరు నుంచి 14వ రోజు గురువారం ఉదయం లోకేష్ పాదయాత్రను ప్రారంభించారు. ఆత్మకూరు నుంచి ప్రారంభమైన పాదయాత్ర మూర్తినాయకనపల్లి, కడపగుంట, మహదేవ మంగళం, సంసిరెడ్డిపల్లి, అవలకొండ, రంగాపురం మీదుగా రేణుగాపురం వరకు సాగింది. మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి పులివర్తి నాని, నాయకులు పాచిగుంట మనోహర్ నాయుడు, భీమినేని చిట్టిబాబు నాయుడు, గురుసాల కిషన్‌చంద్, స్వామిదాస్, స్థానిక నాయకులు లోకేష్ వెంట నడిచారు. కడపగుంట గ్రామానికి చెందిన ఎన్ త్యాగరాజు పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆవలకొండ వద్ద రూ.ఐదు కోట్ల వ్యయంతో నిర్మించిన దర్గాను నారా లోకేష్ ప్రారంభించారు.

సమిసిరెడ్డిపల్లిలో ప్రజలనుద్దేశించి లోకేష్ మాట్లాడుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆయన నిలుచున్న స్టూల్‌ను లాక్కునే ప్రయత్నం చేశారు. అక్కడికి మైక్ తీసుకొస్తున్న సహాయకుడిని అడ్డుకుని దాన్నీ లాక్కున్నారు. దీంతో కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చాలా సేపు స్టూల్‌పై నిల్చుని లోకేష్ నిరసన తెలిపారు. మీలాంటి కొందరి మూలంగా పోలీసుశాఖకే చెడ్డపేరు వస్తుందని విమర్శించారు. ఇలా అడ్డుకోమని ఏ రాజ్యాంగంలో ఉందో చెప్పాలని పోలీసులను ప్రశ్నించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు. వాదోపవాదాల తరువాత పోలీసులు సభ ప్రాంగణానికి దారి వదిలారు. అనంతరం పాదయాత్ర రేణుకాపురం వరకు సాగింది. రాత్రికి రేణుకాపురంలో లోకేష్ బస చేశారు.


మీడియాతో మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు తదితరులు

రాజధానిపై కేంద్రం స్పష్టతివ్వాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే రాజధాని అని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడంలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు విమర్శించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సిపిఎం కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో స్పష్టత లేదన్నారు. పార్లమెంట్‌లో మంత్రి చెప్పిన సమాధానం కూడా స్పష్టతలేదని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని అమరావతిపై వంద నాలుకల ధోరణిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అఫిడవిట్‌లో అమరావతి రాజధాని ఎలా ఏర్పడిందని చెప్పిందేగానీ, స్పష్టమైన ప్రకటన చేయలేదన్నారు. అమరావతి రాజధాని విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.42 వేల కోట్ల అవసరమని అప్పటి టిడిపి ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపిందని, కానీ ఇప్పటి వరకు రూ.1500 కోట్లు మాత్రమే విడుదల చేశారని తెలిపారు. రూ.2500 కోట్లు ఇచ్చినట్లు పార్లమెంటును తప్పుదారి పట్టించారని విమర్శించారు. రాజధానిగా అమరావతిని కేంద్రం గుర్తించినప్పుడు బడ్జెట్‌లో రాజధాని నిర్మాణానికి నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. అమరావతి రైలు ప్రాజెక్టుకు రూ.1800 కోట్లు అవసరం కాగా, రూ.పది లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం మోసం కాదా అని ప్రశ్నించారు. అమరావతిలో 42 కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు నిర్మాణాలకు స్థలాలు కేటాయించినప్పటికీ నిధులు కేటాయించడంలేదని విమర్శించారు. విజయవాడ అమరావతి మెట్రో ప్రాజెక్టును విస్మరించారో, ఎంఎంటిఎస్ రైల్వే ప్రాజెక్టు విభజన చట్టంలో ఉన్నా ఎందుకు పట్టించుకోలేదో బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరానికి నిధులు, వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు అభివృద్ధి నిధులు, కడప ఉక్కు, రైల్వేజోన్ తదితర అన్ని అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వం చట్టాలను, హామీలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు. ప్రజలు ఈ వాస్తవాలను గమనించాలన్నారు. టిడిపి, జనసేన పార్టీలు కూడా కేంద్రం, బిజెపి కపట నాటకంపై నోరు విప్పి మాట్లాడాలని బాబూరావు హితవు పలికారు.

ప్రయివేటు భాగస్వామ్యంతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి రోజా


సూర్యలంక బీచ్ పర్యాటక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి ఆర్.కె.రోజా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్యాటక ప్రాంతాలలో మరిన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయడానికి ప్రయివేట్ సంస్థలను భాగస్వాములను చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్‌లో గురువారం ఆమె పర్యటించారు. పర్యాటక శాఖ ఆధీనంలో నడుస్తున్న హరిత బీచ్ రిసార్ట్స్‌లో కొంతసేపు గడిపారు. పర్యాటకులకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిసార్టులోని అతిథి గృహాలు, సమావేశ మందిరం, అందుబాటులో ఉన్న వనరులను పరిశీలించారు. అనంతరం మంత్రి రోజా మీడియాతో మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించడానికి అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. అభివృద్ధి పనులకు త్వరలోనే భూమిపూజ చేస్తామని తెలిపారు. త్వరలో విశాఖపట్నంలో టూరిజం సమ్మిట్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పర్యాటకశాఖ ఎడి మల్లిరెడ్డి, ఆర్‌డి శ్రీనివాసరెడ్డి, జిల్లా పర్యాటక శాఖ ఇన్‌ఛార్జి అధికారి పి.సురేష్, బాపట్ల ఆర్‌డిఒ జి.రవీందర్ పాల్గొన్నారు.

వైభవంగా గుణదల మేరీమాత ఉత్సవం


జ్యోతి ప్రజ్వలన చేసి గుణదల మేరీమాత ఉత్సవాలను ప్రారంభిస్తున్న విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుణదల మేరీమాత ఉత్సవాలు విజయవాడలో గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గుణదలలోని బిషప్ గ్రాసి హైస్కూల్‌లో విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ ఎం.గాబ్రియేలు, మేరిమాత క్షేత్రం రెక్టార్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ రాజారావు మాట్లాడుతూ.. మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగనున్నాయని, ప్రస్తుతం 99వ ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది 100వ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గుణదల ఉత్సవాలకు ఎంతో చరిత్ర ఉందని, రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణ భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తారని చెప్పారు. ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడారు. అనంతరం ఫాదర్ బాలస్వామి, ఫాదర్ పసత తోమస్, ఫాదర్ పోలిశెట్టి జయరాజు, ఫాదర్ తెనాలి తోమస్‌లను బిషప్ రాజారావు సత్కరించారు. ఈకార్యక్రమంలో పలువురు ఫాదర్లు, గురువులు పాల్గొన్నారు.

ఒలెక్ట్రా విద్యుత్తు టిప్పర్ ప్రదర్శన



హైదరాబాద్ : దేశంలోనే తొలిసారిగా ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ రూపొందించిన విద్యుత్తుతో నడిచే టిప్పర్‌ను బెంగళూరులో జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్‌లో ప్రదర్శించింది. ఒలెక్ట్రా మాతృసంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) తమ ఇతర ఇంధన అనుబంధ సంస్థలైన డ్రిల్‌మెక్ స్పా, పెట్రీవెన్ స్పా, మేఘా సిటీగ్యాస్, ఐకామ్ టెలీ ఉత్పత్తులనూ ఇక్కడ సందర్శనకు ఉంచింది. నిర్మాణరంగం, గనుల కార్యకలాపాలకు ఒలెక్ట్రా టిప్పర్ ఎంతో అనువైనదని ఆ సంస్థ తెలిపింది. ఒకసారి ఛార్జింగ్‌తో 150 కిలోమీటర్ల వరకు ఇది ప్రయాణిస్తుందని పేర్కొంది. ఈ నెల 6-8 తేదిల్లో జరిగిన ప్రదర్శనలో హాజరైన ప్రతినిధులను ఆకర్షించిందని పేర్కొంది. ఇప్పటికే పలు రాష్ట్రాల రోడ్లపై ప్రయాణిస్తున్న ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల వివరాల గురించి కూడా హాజరైన వారు అడిగి తెలుసుకున్నారని తెలిపింది.

మూడవ త్రైమాసికంలో పెరిగిన ఎల్ఐసి లాభాలు

- క్యూ3లో రూ.8,334 కోట్ల లాభాలు
- రూ.1.11 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం

ముంబయి : ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3) ఏకంగా రూ.8,334 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.235 కోట్ల లాభాలతో పోల్చితే బహుళ రెట్ల వృద్ధి చోటు చేసుకుంది. కాగా.. గడిచిన జులై - సెప్టెంబర్ త్రైమాసికంలోనూ రూ.15,952 కోట్లు, ఏప్రిల్-జూన్ కాలంలో రూ.682.9 కోట్ల లాభాలు నమోదు చేసింది.గడిచిన క్యూ3లో ఎల్ఐసి నికర ప్రీమియం ఆదాయం 14.5 శాతం పెరిగి రూ.1.11 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.97,620 కోట్ల నికర ప్రీమియం నమోదయ్యింది. క్రితం డిసెంబర్ త్రైమాసికంలో సంస్థ నూతన ప్రీమియం వ్యాపారం రూ.9,724.71 కోట్లకు పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,748.55 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. క్రితం క్యూ3లో పెట్టుబడులపై ఎల్ఐసి నికర ఆదాయం 11 శాతం పెరిగి రూ.84,889 కోట్లకు చేరింది. గురువారం బిఎస్ఇలో ఎల్ఐసి షేర్ విలువ 0.53 శాతం పెరిగి రూ.613.35 వద్ద ముగిసింది. వరుసగా ఐదు సెషన్లలో లాభాల్లో సాగింది.



సంపాదకీయం


బిజెపి ద్రోహం

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పదేపదే ద్రోహం చేస్తున్న తీరు దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఇప్పటికే ప్రత్యేకహోదా, విభజన హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన నరేంద్రమోడీ సర్కారు తాజాగా రాజధాని విషయంలోనూ అదే బాట నడుస్తోంది. బుధవారం నాడు రాజ్యసభలో ఇచ్చిన సమాధానం, అదేరోజు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు బిజెపి నయవంచనకు పరాకాష్ట. వైసిపి పార్లమెంటు సభ్యుడు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో రాజధాని అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, దానిపై ఏం మాట్లాడినా కోర్టు ధిక్కరణ (సబ్‌జ్యూడిస్) అవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ సమాధానం చదివిన వారెవ్వరైనా కేంద్ర ప్రభుత్వం న్యాయస్థానం ముందు తన అభిప్రాయాన్ని చెబుతుందని అనుకుంటారు. కానీ, అదే రోజు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో మోడీ ప్రభుత్వం ఇప్పటికే జరిగిన పరిణామాలను ఏకరువు పెట్టడం తప్ప కొత్తగా ఒక్కటంటే ఒక్క మాట కూడా చెప్పకపోవడాన్ని ఏమనాలి? ఇది రాష్ట్ర ప్రజలను వంచించడం కాదా?

రాజధాని అంశంపై ఎటువంటి సమాధానం గానీ, స్పందన గానీ ప్రస్తుతానికి తెలియచేయలేం అని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం నివేదించింది. పైగా, 'భవిష్యత్తులో అవసరమైన సరైన సమయంలో జవాబిస్తాం. ఆ హక్కును రిజర్వు చేసుకుంటున్నాం' అని పేర్కొనడం హాస్యాస్పదం. ఏలిన వారి దృష్టిలో 'అవసరమైన సరైన సమయం' అంటే ఏమిటో? ఇక సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు, వాటి సమస్యల పరిష్కారం పట్ల కేంద్రానికి బాధ్యతలు ఉంటాయి తప్ప హక్కులు ఉండవన్న విషయం మోడీ సర్కారుకు తెలియదని అనుకోలేం. 'ఎస్‌ఎల్‌పిలో లేవనెత్తిన వివిధ అంశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మాత్రమే జవాబు ఇవ్వగల సమర్థత ఉంది' అని కూడా కేంద్రం తన అఫిడవిట్‌లో పేర్కొంది. సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసులకు సూటిగా సమాధానం ఇవ్వకుండా ఈ డొంక తిరుగుడు, దాటవేత ఏమిటి? అంటే, ఇప్పటి వరకు ఈ అంశంపై మోడీ సర్కారుకు ఎటువంటి వైఖరి లేదని అర్థం చేసుకోవాలా? అదే నిజమైతే రాష్ట్రంలో బిజెపి నాయకులు ప్రజల చెవులు ఊదరగొట్టేలా చేస్తున్న ప్రకటనల మాటేమిటి? అధినాయకత్వం ఆమోదం లేకుండానే మాట్లాడుతున్నారని భావించాలా? ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి, దాని నుండి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం బిజెపికి కొత్త కాదు. అటువంటి విచ్ఛిన్న రాజకీయాల వల్లనే రాష్ట్రం ఒకసారి తీవ్రంగా నష్టపోయింది.

రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా అమరావతిని రాజధానిగా పేర్కొంటూ తీర్మానం చేసింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న వైసిపి కూడా ఆ తీర్మానాన్నే బలపరిచింది. అధికారంలోకి వచ్చిన తరువాత దానికి కట్టుబడి ఉండటమే సరైన పద్ధతి. పాలనా, శాసన వ్యవస్థలు ఒక దగ్గర ఉండటమే వాంఛనీయం. హైకోర్టును కావాలనుకుంటే కర్నూలులో ఏర్పాటు చేయవచ్చు. శాసన, పాలనాపరమైన రాజధాని ఒకే దగ్గర ఉండాలి. దీనికి భిన్నంగా తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజలను చీల్చి లబ్ధి పొందాలని చూసే శక్తులకు ఊతమిస్తుంది. అటువంటి సమయం కోసమే మతోన్మాద, విభజన శక్తులు కాచుకుని ఉన్నాయి. ఒకదాని తరువాత ఒకటిగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఈ ద్రోహాలను ఎండగట్టి రాష్ట్ర ప్రజల తరపున పోరాడాల్సిన అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు దానికి భిన్నంగా పరస్పర ఆరోపణల్లో మునిగి తేలుతూ అసలు దోషిని వదిలేస్తున్నాయి. రాజధాని విషయంలో కేంద్రం చేసిన తాజా ప్రకటనల తరువాత కూడా వైసిపి, టిడిపిలు ఇదే విధంగా స్పందిస్తుండటం బాధాకరం. అధికారమే పరమావధిగా ఆ రెండు పార్టీలు అనుసరిస్తున్న ఈ ధోరణి అంతిమంగా రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు నష్టం కలుగచేస్తుంది. ఈ విషయాన్ని ఆ పార్టీలు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. రెండు పార్టీల అధినేతలు గుర్తించాలి. రాష్ట్ర ప్రజల ఐక్యత, ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి రెండు పార్టీలు సిద్ధపడాలి. ప్రజానీకం కూడా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

మహనీయుల మాట



కార్మిక వర్గ పోరాటం
వారి విముక్తి కోసమే కాదు.
అణచివేత నుంచి, దోపిడీ నుంచి
మొత్తంగా మానవాళి విముక్తి కోసం
అది పోరాడుతుంది.

- హోచిమిన్,
వియత్నాం విప్లవ సారథి.



కుల రక్కసి కరాళ నృత్యం అంతం చేద్దాం!

కామన్ స్పేస్


నేను విప్లవకారుణ్ణి. అన్ని దేశాలూ నావే. నిజమైన విప్లవ కారుడు ఓ అద్భుతమైన ప్రేమికుడై ఉంటాడని నేను చెప్తే మీకు కాస్త ఆశ్చర్యంగానే ఉండొచ్చు. కానీ, ప్రేమించే గుణాన్ని కోల్పోయిన వాడు ఎన్నటికీ గొప్ప విప్లవకారుడు కాలేడు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా మనం గాఢంగా ప్రతిస్పందించడం చాలా అవసరం. ప్రతి వారికీ ఉండి తీరాల్సిన అద్భుతమైన లక్షణం అదే! – చే గువేరా



డా॥ దేవరాజు మహారాజు

కర్నూలు జిల్లాలో కులరక్కసి కరాళ నృత్యం చేస్తోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో ఒళ్ళు గగుర్పొడిచే నిజాలు బయటపడ్డాయి. సుమారు ఎనభై తొమ్మిది గ్రామాల్లో పదిహేను రకాల కులవివక్షలు కనిపించాయి. అరవై నాలుగు గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశంలేదు. ముప్పయి గ్రామాల్లో దళితులు రచ్చబండపై కూర్చోవడానికి వీల్లేదు. ఇప్పటికీ అక్కడ ఏడు గ్రామాల్లో టీ కొట్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతూ ఉంది. ఆరు గ్రామాల్లో దళితుల్ని హోటళ్ళ లోకి అసలే అనుమతించరు. ఇరవైఏడు గ్రామాల్లో చాకలివారు దళితుల బట్టలు ఉతకరు. తొమ్మిది గ్రామాల్లో క్షురకులు దళితులకు క్షవరం చేయరు. ఈ పనుల కోసం వారు సమీపంలోని పట్టణాలకు వెళుతున్నారు.

"జుట్టు కత్తిరించడం మంగలి యొక్క పవిత్రమైన ధర్మం కాదు. ఇది ఒక వ్యాపారం. చెప్పులు కుట్టడం మాదిగవాడి పవిత్ర ధర్మం కాదు. అది కూడా వ్యాపారమే! ప్రదర్శించే పూజలు, హోమాలు, ఉత్సవాలలో కూడా అది జరుగుతోంది. ఇది బ్రాహ్మణుడి పవిత్రమైన ధర్మమేమీ కాదు. అలా అనుకోవడం మన అజ్ఞానం. మన అజ్ఞానం మీదే బ్రాహ్మణుడికి తిని కూర్చునే పెద్ద వ్యాపారం జరుగుతూ ఉంది!" అన్నారు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆధునికులుగా మనకు తోచకపోతే పోయింది. కనీసం కొందరు మహానుభావులు చెప్పిన దాంట్లోంచి సారాంశమైనా గ్రహించాలి కదా? ఇదే విషయం మీద డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఏం చెప్పారో గమనించండి..."బ్రాహ్మణులు, కోమట్లు, షేక్‌లు, సయ్యద్‌లు పెద్ద కులాలకు చెందినవారు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, సాలె, మాల, మాదిగలు చిన్న కులాల వారు. వీరి సంఖ్య 90 శాతం దాకా ఉంది. కుల భేదాల వల్ల వీరి మేధస్సు బందీ అయిపోయింది. వీరిని పైకి తెస్తే తప్ప, దేశ పునర్నిర్మాణం జరగదు. కాళ్ళూ, చేతులూ కదిలించకపోతే శరీరానికి పక్షవాతం వచ్చినట్లు... దేశానికీ పక్షవాతం వచ్చింది. దేశంలోని ఈ 90 శాతం ప్రజలకు రెండు వేల సంవత్సరాలుగా పక్షవాతం వచ్చింది. సమాజంలో వీరిని ఎక్కడికక్కడ పాతరేసి స్థిరపరిచారు. కదలిక లేకుండా చేశారు. బానిసత్వానికి మూల కారణం ఇదే. ఇప్పటికైనా మారకపోతే మరోసారి బానిసలయ్యే ప్రమాదముంది." ఇలాంటి హెచ్చరికల్ని మనం ఇప్పటికైనా పట్టించుకోవాలా? వద్దా? ఇరవై ఒకటవ శతాబ్దపు అత్యాధునికులమని గొప్పలు పోవడం కాదు, అందుకు తగిన విధంగా ఆలోచనా సరళిని మార్చుకోవాల్సి ఉంది.



కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలంటీర్లు దళితుల ఇళ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఊళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పు? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లో ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తల వంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పకునే ప్రభుత్వోద్యోగులు, పాలకులు సిగ్గుపడాలి!

మంత్రాలయ మఠంలో– చదువుకున్న దళితులైనా సరే, కేవలం ఊడ్చడానికే అర్హులు! ఆ పని తప్ప మరో పని చేయనివ్వరు. బిల్లులు రాయడానికి గానీ, రిసెప్షనిస్టులుగా పని చేయడానికి గానీ వారికి అవకాశమివ్వరు. అక్కడవారు చదువుకున్న చదువు వృథా కావల్సిందే! కొన్ని ఊళ్ళలో దళితులు మోటారు వాహనాలపై తిరగకూడదు. పెళ్ళి ఊరేగింపులు సైతం వాహనాలపై చేసుకోగూడదు. కాలి నడకన వెళ్ళాల్సిందే. మంచి నీటి బావుల్లోకి సైతం దిగనివ్వరు. బావిలోంచి నీరే తోడుకోనివ్వనప్పుడు, ఇక నీళ్ళలోకి దిగి పనులు చేయనిస్తారా? దళితులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమన్నది ఊహకు అందని విషయం. మంత్రాలయ మండలంలోని బసాపురంలో పెత్తందార్ల కార్లు వెళుతూ ఉంటే ఎంతటి విద్యావంతులైన దళితులైనా సరే... టక్కున లేచి నిలబడి వంగి నమస్కారం పెట్టాల్సిందే. కర్నూలు మండలం దేవమడ గ్రామంలోనూ ఇంకా కొన్ని చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ వాలంటీర్లు దళితుల ఇళ్లకు వెళ్ళరు. వాళ్ళనే తమ ఇళ్ళకు పిలిపించుకుంటారు. ఊళ్ళోని ప్రతి ఇల్లూ తిరగడమన్నది గ్రామ వాలంటీర్ల ఉద్యోగ ధర్మం. దాన్ని పక్కన పెట్టి వ్యవహరించడం ఎంత తప్పు? అయితే వారిని అడిగేవారు లేరు. మన తెలుగు రాష్ట్రాల్లో ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇంతటి వివక్ష కొనసాగుతూ ఉందంటే... మనుషులుగా మనమంతా తల వంచుకోవాలి. అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వోద్యోగులు, పాలకులు సిగ్గుపడాలి!

కర్ణాటక లోని కొప్పల్ జిల్లా మయాపూర్ గ్రామంలో అగ్రవర్ణం వారు దళిత కుటుంబానికి ఇరవై అయిదు వేల రూపాయల జరిమానా విధించారు. ఎందుకంటే ఒక దళితుడు గుడి బయట నిలబడి, కళ్ళు మూసుకుని దేవుడికి దండం పెట్టుకుంటున్నాడు. ఆ సమయంలో వెంట ఉన్న అతని రెండేళ్ల కొడుకు గబుక్కున గుళ్ళోకి వెళ్ళిపోయాడు. తను దళితుడినని, తను గుళ్ళోకి వెళ్ళకూడదని ఆ పసివాడికి తెలియదు. ఆ రోజు ఆ పసివాడి పుట్టిన రోజు. అందుకే వాణ్ణి తీసుకుని తండ్రి గుడికి వెళ్ళాడు. వాణ్ణి చల్లగా చూడమని కోరుకుంటూ ఆ దళితుడు దండం పెట్టుకుంటూ ఉండగా...ఆ "ఘోర ప్రమాదం" జరిగిపోయింది. ఒక దళితుడు గుళ్ళోకి జొరబడ్డాడని, గుడి మైల పడిందనీ, దాన్ని ప్రక్షాళన చేయాలని...అందుకు రూ.25 వేలు ఖర్చు అవుతుందనీ పూజారులు బెదిరించారు. తనకు అంత శక్తి లేదని, తను ఒక నిరుపేదనని దళితుడు ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది. అగ్రవర్ణ అహంకారం తగ్గలేదు. పెద్ద గలాటా జరిగింది. ప్రభుత్వాధికారుల చొరవతో విషయం సద్దుమణిగింది. ఇంగిత జ్ఞానం లేక, మానవత్వం లేక మనుషులు ప్రవర్తిస్తున్నప్పుడు–గోరుతో పోయేది గొడ్డళ్ళ దాకా వస్తుంది. ఇది 2021 సెప్టెంబర్ సంఘటన. ఇలాంటి సంఘటనే తమిళనాడులో జరిగింది. ఒక గుళ్ళోకి దళిత మహిళను రానియ్యలేదు. ఆ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్‌కు తెలిసింది. వెంటనే ఆ గుడికి సంబంధించిన ఇరవైమంది పూజారుల మీద ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టించి వారిని జైలుకు పంపారు. ఇతర రాష్ట్రాలలో కూడా అలా చేయగలిగే అవకాశం ఆయా మంత్రులకు, ముఖ్యమంత్రులకు ఉంటుంది. రాజ్యాంగం గురించి అందరూ గొప్పగా మాట్లాడుతారు కానీ, ఎవరైనా అలా చేస్తున్నారా?

మహిళల అభ్యున్నతికై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్త్రీలకు బస్సు ప్రయాణం ఉచితం చేశారు. ఒకరోజు కన్యాకుమారి జిల్లా వాణీయం కుడి గ్రామానికి చెందిన సెల్వం అనే డెబ్బయ్యేళ్ల మహిళ తన చేపల బుట్టతో బస్సు ఎక్కింది. చేపలు వాసన వస్తున్నాయంటూ కండక్టర్ బలవంతంగా ఆమెను బస్సు నుండి దింపేశాడు. అవి నిలువ చేపలు కావని, ఆ రోజు పట్టినవేనని, చేపలన్నాక కొంచెం వాసనొస్తాయనీ, అయినా తను ఎక్కువ దూరమేమీ రావడం లేదని ఆ వృద్ధురాలు ఎంత మొత్తుకున్నా కండక్టర్ వినలేదు. 'పాపం పోనీయండి'–అని తోటి ప్రయాణీకులు చెప్పినా, అతను వినిపించుకోలేదు. బలవంతంగా దింపేశాడు. ఆమె కుళచ్చళ్ బస్టాండ్‌లో అందరికీ తనకు జరిగిన అన్యాయం చెప్పుకుంది. ఆనోటా ఆనోటా అది సోషల్ మీడియాకెక్కింది. రవాణాశాఖ అధికారులకు, తర్వాత ముఖ్యమంత్రికీ తెలిసింది. ఆ వృద్ధురాలి హక్కును కాదన్నందుకు ఆ బస్సు కండక్టర్, డ్రైవర్‌లను సస్పెండ్ చేశారు స్టాలిన్. అణగారిన వర్గాలకు ఎక్కడికక్కడ న్యాయం జరగాలంటే చిత్తశుద్ధి ఉన్న నాయకులు కావాలి. ఉట్టి 'భాషణ్'లిచ్చే నాయకులు వృథా కదా మిత్రోం?

మనుస్మృతి ప్రకారం మహిళలందరూ శూద్రులే. మహిళలకు పుట్టిన వారంతా శూద్రులే అవుతారు కానీ, మళ్ళీ అందులో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు ఎలా పుట్టగలరు? పుట్టిన వాళ్ళందరూ శూద్రులే అయినప్పుడు అగ్ర–నిమ్న వర్గాలెందుకూ? ఇదంతా బుద్ధి తక్కువ వ్యవహారంగా అనిపించడం లేదూ? ఇదంతా కాదు. మహిళలు శూద్రులైనప్పుడు, ఉన్న జనాభా అంతా శూద్రులే – అందరూ సమానులే. విజ్ఞాన శాస్త్రం అదే చెప్పింది–మానవజాతి అంతా ఒక్కటే కాబట్టి, అందరూ సమానులే – అంది. మనుధర్మ శాస్త్ర ప్రకారం కూడా మనుషులంతా సమానులే–అని మనం అర్థం చేసుకోవాలి. మనమంతా బాల్యంలో బాలకులం. యవ్వనంలో యువకులం. వృద్ధాప్యంలో పండుటాకులం...అంతే! మనువును తిరస్కరిస్తేనే ఎవరికైనా కాస్త బుద్ధి, జ్ఞానం పెరుగుతుంది.

రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఒక పెద్దాయన పక్కనున్న యువకుణ్ణి ఊహించని ప్రశ్న అడిగాడు. మీ కేస్ట్ ఏమిటీ అని! యువకుడు అందగాడే కాదు తెలివైనవాడు కూడా. విషయం గ్రహించి వెంటనే 'సాఫ్ట్‌వేర్' అండీ అన్నాడు.

"భలే జోకులేస్తావు బాబూ...నేను అడిగింది వేరు. నువ్వు చెప్పేది వేరు. పోనీ, మీ నాన్నగారి కులమేమిటీ" అని మళ్ళీ అడిగాడు పెద్దాయన.

"ఆయనా? ఆయన ఎలక్ట్రికల్ అండీ" అన్నాడు యువకుడు.

"పోనీలే – నీకు చెప్పాలని లేనట్లుంది! ఈ మధ్య ఏమిటో కుర్రవాళ్ళు చిత్రమైన జవాబులు చెపుతున్నారు. కులం చెప్పుకుంటే నామోషీయేమో"–అని ముఖం మాడ్చుకుని, తల తిప్పుకున్నాడు.

"మీరు పెద్దవారు. మీకు తిక్కతిక్కగా సమాధానాలు చెప్పాలని నాకు లేదు. విషయేమిటంటేనండీ...భగవద్గీత లోని నాలుగో అధ్యాయంలో పదమూడవ శ్లోకం ఒకసారి నెమరు వేసుకోండి. మీకే అర్థమవుతుంది!" అన్నాడు.

"అవునూ ఏముంది అందులో?" ఈ కుర్రాడికి గీతలోని విషయాలు కూడా తెలుసా? అని ఆశ్చర్యపోతూ అడిగాడు.

"గుర్తులేకపోతే ఫరవాలేదు. ఇంటికెళ్ళాక చూసుకోండి!" నవ్వుతూ బదులిచ్చాడు యువకుడు.

"సరే బాబూ చెబుదూ అందులో ఏముందో" అన్నాడు పెద్దాయన.

"ఏముందంటే... కులమనేది పుట్టుకతో కాదు, చేసే వృత్తితో వస్తుంది–అని ఉంది. దాని ప్రకారమే చెప్పానండీ అంతే–మిమ్మల్ని ఆటపట్టించాలని కాదు–మీకేమో కోపం వచ్చేసింది" అని నవ్వు కొనసాగించాడు. పెద్దాయనకు ఎక్కడో కలుక్కుమంది. 'జ్ఞానం' వయసు పెరిగితే రాదు–బుద్ధి పెరిగితేనే వస్తుందని అప్పుడే తెలుసుకున్నాడు. పాత తరహాలో ఇక మాట్లాడగూడదని కూడా అనుకున్నాడు.

మనుస్మృతి ప్రకారం–(త్రిన్న:9/93) పురుషులు 24–30 ఏళ్ళ వయసులో 8–12 ఏళ్ళ వయసులో ఉన్న బాలికల్ని పెళ్లి చేసుకోవాలి. ఇదే కాదు 3–4 ఏళ్ళ బాలికలకు 7–8 ఏళ్ళ బాలురకు కూడా పెళ్ళిళ్ళు చేసిన ఆచారం ఈ దేశంలో కొనసాగింది. మరి సమకాలీనంలో దాన్ని కొనసాగించడం లేదు కదా? అందుకే సంప్రదాయం ముసుగులో పనికిరాని ఆచారాల్ని వదిలేయాలి. అన్నీ ఆలోచించే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశాడన్న విషయం గుర్తుంచుకోవాలి!

/ వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త/

పాలక, కార్మిక వర్గానికి సవాలుగా ఫ్రెంచి పెన్షన్ సంస్కరణ

అంతర్జాతీయం

పెన్షన్ సంస్కరణల పేరుతో తమ మీద తలపెట్టిన దాడిని ఫ్రెంచి కార్మికవర్గం తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. ఉద్యోగ విరమణ వయస్సును 62 నుంచి 64కు పెంచాలని అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేసిన ప్రతిపాదనకు నిరసనగా మరోసారి మంగళవారం నాడు సమ్మె, నిరసన ప్రదర్శనలు జరిగాయి. శనివారం నాడు ఆందోళన పునరావృతం కానుంది. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా అవసరమైతే నిరవధిక సమ్మెకు దిగాలన్న అభిప్రాయం రోజు రోజుకూ బలపడుతోంది. వెనక్కు లాగాలని చూస్తున్న కొందరు కార్మిక నేతలను ఏమిటీ మెతక వైఖరి అంటూ నిలదీస్తున్నారు. పెన్షన్ సంస్కరణలకే పరిమితం కాకుండా మొత్తం ప్రభుత్వ విధానాల గురించి చర్చ సాగుతోంది. 1995 నిరసనల తరువాత కార్మిక వర్గం మరోసారి పెద్ద ఎత్తున వీధుల్లోకి వస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. ఎలాగైనా సరే నిరసనను అణచివేసేందుకు ప్రభుత్వం దారులు వెతుకుతోంది. గతేడాది జరిగిన ఎన్నికల్లో మక్రాన్ అధ్యక్షుడిగా నెగ్గినప్పటికీ పార్లమెంటులో మెజారిటీని సాధించటంలో అధికారపక్షం విఫలమైంది. దీంతో ప్రతిపక్ష మితవాద పార్టీలను కలుపుకొని పెన్షన్ సంస్కరణల బిల్లును నెగ్గించుకోవటమా లేకుంటే ఓటింగ్‌తో నిమిత్తం లేకుండా అధ్యక్షుడికి ఉన్న అధికారాలతో ఉత్తర్వులు జారీ చేయటమా అన్న గుంజాటనలో అధికారపక్షం ఉంది.

ఐరోపా లోని అనేక దేశాల్లో ఉద్యోగ విరమణ వయస్సుతో పోల్చితే ఫ్రాన్స్‌లో తక్కువగా ఉందని ప్రభుత్వం వాదిస్తోంది. ఇప్పుడు గనుక పెంచకపోతే తరువాత మొదటికే మోసం అంటూ బెదిరిస్తోంది. పెన్షన్ చెల్లింపు సంవత్సరాలను తగ్గించుకొనేందుకు, కార్మికుల నుంచి వసూలు చేసే మొత్తాలను పెంచేందుకు అనేక దేశాల్లో పాలకవర్గం చూస్తోంది. వివరాలను చూసినపుడు పూర్తి మొత్తం పెన్షన్ పొందాలంటే కార్మికులు నిర్ణీత ఉద్యోగ విరమణ వయస్సుకంటే ఎక్కువ సంవత్సరాలు పని చేయాల్సి వస్తోంది. ఫ్రాన్సులో 62 ఏళ్లే వున్నప్పటికీ 64.5 సంవత్సరాలు చేస్తే తప్ప పూర్తి పెన్షన్‌కు అర్హత రావటం లేదు. నిర్మాణం వంటి కొన్ని రంగాలలో యజమానులు వృద్ధులుగా ఉన్న వారిని పనిలోకి తీసుకొనేందుకు నిరాకరిస్తుండటంతో పాక్షిక పెన్షన్ మాత్రమే లభిస్తోంది. అదే విధంగా మహిళలు ప్రసూతి ఇతర కారణాలతో తీసుకొనే సెలవుల వలన వారు కూడా ఎక్కువ సంవత్సరాలు పని చేయాల్సి వస్తోంది. అందువలన మాక్రాన్ ప్రభుత్వం మరో రెండు సంవత్సరాలు అధికారికంగా పెంచితే ఆ మేరకు అదనంగా పనిచేయాలి. పూర్తి పెన్షన్ పొందాలంటే 43 సంవత్సరాల పాటు సర్వీసులో ఉండాలి.



శక్తి ఉన్నంత వరకు కార్మికులతో పని చేయించుకొని తగ్గగానే సంరక్షణ బాధ్యతను తప్పించుకొనేందుకు పెట్టుబడిదారీ వ్యవస్థ నిరంతరం చూస్తున్నది. సగటు జీవిత కాలం పెరగటాన్ని దానికి సాకుగా చూపుతోంది.... అందువల్లనే పెన్షన్ వయస్సు పెంచితే తమ లాభాల మీద ఒత్తిడి ఉండదని కార్పొరేట్ శక్తులు పాలకుల మీద ఒత్తిడి తెస్తాయి. ఫ్రాన్స్‌లో జరుగుతోంది అదే. 2019 లోనే పెన్షన్ వయస్సును పెంచాలని మాక్రాన్ చేసిన ప్రయత్నాన్ని కార్మికవర్గం తిప్పికొట్టింది. తరువాత కరోనాతో మౌనంగా ఉండి ఇప్పుడు మరోసారి ఏమైనా సరే అమలు జరపాల్సిందేనంటూ పూనుకున్నాడు.

శక్తి ఉన్నంత వరకు కార్మికులతో పని చేయించుకొని తగ్గగానే సంరక్షణ బాధ్యతను తప్పించుకొనేందుకు పెట్టుబడిదారీ వ్యవస్థ నిరంతరం చూస్తున్నది. సగటు జీవిత కాలం పెరగటాన్ని దానికి సాకుగా చూపుతోంది. 1970లో ఓయిసిడి దేశాలలో ఉద్యోగ విరమణ తరువాత పెన్షన్ చెల్లింపు సగటున 12 సంవత్సరాలు ఉండగా అది 2020కి 19.5 సంవత్సరాలకు పెరిగింది. అదే మహిళలకు 16–23.8 సంవత్సరాలుగా ఉంది. అందువల్లనే పెన్షన్ వయస్సు పెంచితే తమ లాభాల మీద ఒత్తిడి ఉండదని కార్పొరేట్ శక్తులు పాలకుల మీద ఒత్తిడి తెస్తాయి. ఫ్రాన్స్‌లో జరుగుతోంది అదే. 2019 లోనే పెన్షన్ వయస్సును పెంచాలని మాక్రాన్ చేసిన ప్రయత్నాన్ని కార్మికవర్గం తిప్పికొట్టింది. తరువాత కరోనాతో మౌనంగా ఉండి ఇప్పుడు మరోసారి ఏమైనా సరే అమలు జరపాల్సిందేనంటూ పూనుకున్నాడు.

మంగళవారం నాడు నిరసన ప్రదర్శనల్లో ఉన్నవారు ఏడున్నర లక్షల మంది అని అధికారులు చెప్పినప్పటికీ కార్మిక సంఘాల సమాచారం ప్రకారం 20 లక్షల మంది కార్మికులు పాల్గొన్నట్లు అంచనా. ఒక్క పారిస్ నగరంలోనే నాలుగు లక్షల మంది ఉన్నారు. రైలు, విమాన, బస్సు సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గింది, పెట్రోలు బంకులు పని చేయలేదు. నిరసన ప్రదర్శనలు, దిగ్బంధనం, సమ్మెలో అనేక చోట్ల టీచర్లు, విద్యార్థులు, పర్యావరణ ఉద్యమ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించే వారు పెరుగుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలంటూ ప్రతిపక్ష మితవాద పార్టీలను అధికారపక్షం కోరుతోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో పెన్షన్ సంస్కరణలపై వామపక్ష ఎంపీలు కార్మికవర్గం తరపున గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. సోమవారం నాడు సమావేశం వాడిగా వేడిగా జరిగింది. అడుగడుగునా అడ్డు తగలటంతో వచ్చే పదిహేను రోజులూ ఇలాగే సభను సాగనివ్వరా అంటూ మాక్రాన్ మండిపడ్డాడు. అవును అంటూ ప్రతిపక్షం అంతే గట్టిగా చెప్పింది.

పార్లమెంటులో మెజారిటీ లేనందున ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యలకు పూనుకొనేందుకు సిద్ధమౌతోంది. రాజ్యాంగంలోని 49.3 నిబంధన ప్రకారం చర్చతో నిమిత్తం లేకుండా ఉత్తర్వుల జారీకి అవకాశం ఉంది. అయితే ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టి పాలకపార్టీని ఓడిస్తే కొత్తగా ఎన్నికలు జరపటం తప్ప మరొక అవకాశం లేదు. ప్రతిపక్ష పార్టీలు అందుకు సుముఖంగా లేనందున మాక్రాన్ ముందుకు పోవచ్చు. మరొక నిబంధన ప్రకారం 50 రోజుల పార్లమెంటు చర్చల తరువాత కూడా ఆర్థిక అంశాలకు ఆమోదం పొందకపోతే అధ్యక్షుడి ప్రత్యేక అధికారాలను వినియోగించి అమలు జరపవచ్చు. ఇంతవరకు ఈ అస్త్రాన్ని ఏ ప్రభుత్వమూ ఉపయోగించనందున అది మరింత పెద్ద రాజ్యాంగ చర్చకు దారితీస్తుంది. వామపక్షాలు మినహా మిగిలిన మితవాద ప్రతిపక్షాలన్నీ అధికారం కోసం తగాదా పడటం తప్ప కార్మిక వ్యతిరేక సంస్కరణల మీద పెద్దగా పట్టుబట్టే అవకాశం లేదు. పశ్చిమ దేశాల్లో మాంద్యం ముంచుకు వస్తున్నందున పాలకవర్గం ఎంతకైనా తెగించే అవకాశం ఉంది. అందువలన పాలకవర్గంతో పాటు ఫ్రెంచి కార్మిక వర్గానికి కూడా ఇది ఒక సవాలు వంటిదే.

/ ఫీచర్స్ అండ్ పాలిటిక్స్ /

జనవాక్యం

రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ కార్యాలయాలు

ప్రకాశం జిల్లా ఒంగోలు లోని ప్రకాశం భవనంలో కలెక్టరేట్ ఉంది. ప్రకాశం భవనం అంటే ప్రజల భవనం. అందరిదీ. కలెక్టరేట్ అనేది రాజ్యాంగ బద్ధంగా ఉండాలి. ప్రభుత్వ కార్యాలయాలలో మతపరమైన చిహ్నాలు ఏవీ ఉండరాదు. అందులో ఎవరు పెట్టారోగాని శివ లింగం విగ్రహం పెట్టారు. జనం విస్తుపోతున్నారు. ఆ భవనంలో చీమ చిటుక్కుమన్నా కలెక్టరుకి తెలుస్తుంది. అలాంటిది ప్రతి సోమవారం స్పందన జరిగే బిల్డింగు పక్కనే ఇది జరగడం ఖచ్చితంగా బరితెగింపే. ప్రజలు ప్రశ్నిస్తున్నారు...జిల్లా కార్యాలయం ఎవరబ్బ సొత్తని శివలింగం ఏర్పాటు చేశారని? ఒక్క ఇక్కడే కాదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దేవుళ్ల పటాలు, వారంవారం పూజలు, ప్రసాదాలు పెట్టుకోవటం వంటివి జరుగుతుంటాయి. ఎవరిదైనా పెట్టకపోతే వాళ్ల కోప్పడతారని అందరి దేవుళ్లను పెట్టుకుంటారు. ఇదొక పెద్ద న్యూసెన్స్ అయింది. కనుక ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి ప్రకాశం భవనంలో వెలసిన శివలింగాన్ని తొలగించి, ప్రభుత్వ కార్యాలయాల లో ఎక్కడా కూడా దేవుళ్ల బొమ్మలు లేకుండా చర్యలు తీసుకోవాలి. మరీ ముఖ్యంగా కారకులను కనుక్కొని, వారిపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ప్రతి ప్రభుత్వ ఉద్యోగీ రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. మతపరమైన వాటిని ఏర్పాటు చెయ్యరాదు. కనుక తక్షణమే ప్రకాశం జిల్లా కలెక్టర్...కలెక్టరేట్ లోని మతపరమైన విగ్రహాన్ని తొలగించి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలి. మిగిలినవారికి ఆదర్శంగా ఉండాలి.

– నార్నె వెంకట సుబ్బయ్య,
హేతువాద సంఘం అధ్యక్షుడు.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRE FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
(Department of Chemicals & Petrochemicals)
Ministry of Chemicals & Fertilizers, Govt. of India
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal, Vijayawada Krishna Dist. - 521 212
E- Mail: Vijayawada@cipet.gov.in website: www.cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/VEH./2022-23/04

E-TENDER for Hiring of VEHICLE for official use at CIPET: CSTS, Vijayawada

Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET) a premier National Institute invites E-Tender for hiring of SWIFT DZIRE/INDIGO ECS/ETIOS/ZEST (DIESEL) for official purpose at CIPET: CSTS, Vijayawada on a yearly Contract basis.

Bidders are requested to visit the website **www.tenderwizard.com/CIPET** or **www.cipet.gov.in** and submit their respective bids in E-Tender. The last date for online submission of the bid is 24.02.2023, 05:00 P.M.

Any corrigendum/addendum shall be displayed only in the website of CIPET. All the bidders are informed to regularly visit the website for any updations.

Joint Director & Head reserves right to accept or reject any/ all tenders without assigning any reasons thereof.

Sd/- Joint Director & Head

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 1131 of 2022

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules

BETWEEN:
Union Bank of India, Main Branch, Door No. 8-132A, Ground Floor, Katuru Road, Vuyyuru, Krishna District, AP - 521165 represented by its Branch Manager ... **Applicant Bank**
AND :
Sri Vakalapudi Srinivas, S/o. Sri Narayana Rao, Door No. 54-9-22/3, Flat No. 502, CMR Residency, Film Colony, Vijayawada, AP - 520005 & others ... **Defendants**

NOTICE TO
Defendant No. 1 : Sri Vakalapudi Srinivas, S/o. Sri Narayana Rao, Door No. 54-9-22/3, Flat No. 502, CMR Residency, Film Colony, Vijayawada, AP - 520005
Also@Sri Vakalapudi Srinivas, PAN No. AGSPV1611N, S/o. Sri Narayana Rao, Door No. 8-132, Seethapuram Colony, Poranki, RS Vijayawada, AP-521137
Also@Sri Vakalapudi Srinivas, PAN No. AGSPV1611N, S/o. Sri Narayana Rao, Flat No. 401, 3rd Floor, Anitha Elite, Poranki, RS Vijayawada, AP - 521137

SUMMONS FOR PUBLICATION IN NEWSPAPER

Whereas, OA No. 1131/2022 was listed before the Honorable Presiding Officer / Registrar on 14-03-2023. Whereas this Honorable Tribunal is pleased to issue summons / notice on the said application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 49,03,126-54 ps** (application along with copies of documents etc annexed) In accordance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under :-

i) To show-cause within 30 days on the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under senior no 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under senior no 3 A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before presiding **Officer / Registrar 14th March, 2023 at 10.30 am** tailing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this tribunal on this the 06 of February, 2023

Signature of the Officer Authorised to issue summons

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యస్ఎమ్ఇ సెంటర్-21596, డోర్ నెం.6-17-24, రామ్స్ ప్రైమీ, 18/1, అరండల్‌పేట, గుంటూరు-522002

(రూల్ 8(1)) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ సాయి చరిత కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కాటూరి శ్రీనివాసరావు,** తండ్రి : చంద్రరావు, కేరాఫ్ : పిఎస్ఎమ్ మిల్స్, డోర్ నెం. 28-9-18, పెట్రోల్ బంక్ దగ్గర, ఏటుకూరు రోడ్, గుంటూరు - 522003. **2) శ్రీ కాటూరి చంద్రరావు,** తండ్రి : వెంకయ్య, డోర్ నెం. 6-60, ఎలిమెంటరీ స్కూల్ వెనుక, రంగా వీధి, లాలుపురం, గుంటూరు రూరల్, గుంటూరు జిల్లా - 522017 మరియు **3) శ్రీ కాటూరి శ్రీనివాసరావు,** తండ్రి : చంద్రరావు, డోర్ నెం. 6-60, ఎలిమెంటరీ స్కూల్ వెనుక, రంగా వీధి, లాలుపురం, గుంటూరు రూరల్, గుంటూరు జిల్లా - 522017 వారు **తేది.17-08-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,43,252/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.17-08-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు/న్యాయ వారసులు/హామీదారులు మరియు హామీదారు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 & 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్థిని **తేది.04-02-2023న స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు/న్యాయ వారసులు/హామీదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.17-08-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.29,43,252/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీచేసిన తేది తరువాత ఏమైన చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్సు మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/న్యాయ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

శ్రీ కాటూరి చంద్రరావు, తండ్రి : వెంకయ్య గారికి చెందిన ఆస్తి :
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, లాలుపురం గ్రామం, సర్వే నెం. 332/సి, 375/బి, డోర్ నెం. 6-60లోని 953 చ॥గ॥లు లేదా 796.80 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో గల నివాస భవనం. **హద్దులు : తూర్పు :** వేలివెల్లి శివ బ్రహ్మం & ఇతరులకు చెందిన ఆస్తి - 93'.00", **దక్షిణం :** 9 అ॥ వెడల్పు గల ఉమ్మడి దారి - 98'.00", **పడమర :** 11 అ॥ల వెడల్పు గల ఉమ్మడి దారి - 82'.06", **ఉత్తరం :** తోట కోటయ్య గారికి చెందిన ఆస్తి - 98'.00".
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3337/1983, తేది. 25.04.1983, ఎస్ఆర్ఓ గుంటూరు ప్రకారం).

తేది : 04-02-2023
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201. ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటిసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద

వీరికి,

1) **శ్రీమతి జయవరపు పార్వతి (కో-అప్లికెంట్),** భర్త: లేట్ జె.లక్ష్మయ్య, నివాసం డి.నెం.3-110, అరవపల్లి, రేపల్లె మండలం, గుంటూరు జిల్లా, ఏ.పి-522265.

శ్రీ జయవరపు లక్ష్మయ్య (లేట్) అయిన మీరు మా శాఖ నుండి **హౌసింగ్ లోన్**ను, దిగువ ఆస్తుల తనఖా ఉంచి పొందినారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీరు **రూ.12,10,628/-** లు బకాయి అయినారు మరియు **తేది. 30-01-2023** నుండి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.

స్థిరాస్థి వివరములు

ఆస్థి నెం.1: గుంటూరు జిల్లా, రేపల్లె, రేపల్లె మున్సిపల్ లిమిట్స్, సుభాష్ చంద్రబోస్ రోడ్డు, డివిజన్ నెం. 54/2, దగ్గరి డోర్.నెం.5-29-10 లో 193.3 చ॥గ॥ల ఖాళీ భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 27 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **దక్షిణం:** బి.వెంకటేశ్వరరావు గారి ఆస్థి, **పడమర:** యం.చింపయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** కె.సముద్రవేణి మరియు ఇతరుల ఆస్థి.

ఆస్థి నెం.2: గుంటూరు జిల్లా, రేపల్లె, రేపల్లె మున్సిపల్ లిమిట్స్, సుభాష్ చంద్రబోస్ రోడ్డు, డివిజన్ నెం. 54/2, వార్డు నెం.23, దగ్గరి డోర్.నెం.5-29-10 లో 193.3 చ॥గ॥ల ఖాళీ భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** యం.చింపయ్య గారి ఆస్తి, **దక్షిణం:** బి.రామకృష్ణ గారి ఆస్థి, **పడమర:** 20 అడుగుల వెడల్పు ఉమ్మడి రోడ్డు, **ఉత్తరం:** కె.సముద్రవేణి మరియు ఇతరుల ఆస్థి.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13 (2) ప్రకారం రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు మీకు పంపబడింది, కానీ అది ధృవీకరించబడకుండా తిరిగి వచ్చినది. కావున దిగువ సంతకందారు పేర్కొన్న చట్టం ప్రకారం ఋణగ్రహీత/ల యొక్క చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించారు. అందుకే ఈ పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగినది. మీరు మంజూరు నిబంధనలను పాటించడంలో విఫలమైనందున, ఖాతా ది. 29-01-2023న NHB మార్గదర్శకా ప్రకారం అకౌంట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ది.30-01-2023 నుండి కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.

తేది : 09-02-2023
స్థలము : తెనాలి
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

జీతాలు, బకాయిలు మంజూరు చేయాలి

సిఎస్‌కు ఎపిటిఎఫ్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు జనవరి జీతాలు, పెన్షన్లు, పెండింగ్ బకాయిలు, డిఎలు మంజూరు చేయాలని ఎపిటిఎఫ్ కోరింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి గురువారం లేఖ రాశారు. 9వ తేదీ నాటికి కూడా జనవరి జీతాలు, పెన్షన్లు రాలేదని తెలిపారు. కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులకు, బ్యాంకు రుణాల చెల్లింపునకు అవసరమైన సొమ్ము చేతిలో లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.

చెల్లించకపోవడానికి కారణమేమిటి? : టిఎన్‌యుఎస్

ఉద్యోగులకు వేతనాలు చెల్లించేందుకు ఎందుకు ఆలస్యమవుతోందని టిఎన్‌యుఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామోజ్జి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. స్పష్టమైన కారణాలు ఉద్యోగులకు తెలియజేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్ డబ్బులు ప్రభుత్వం వాడుకోవడం, ఏళ్లతరబడి చెల్లించకపోవడంపై వివరాలు తెలపాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని తెలిపారు. దీంతో అనేక మంది మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

సిఎస్‌పై తప్పుడు ప్రచారం

ఐఎఎస్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిపై తప్పుడు వార్తలను ప్రచురిస్తున్నారని ఐఎఎస్ అసోసియేషన్ పేర్కొంది. విజయవాడలోని బేరంపార్క్‌లో గురువారం అసోసియేషన్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఎ బాబు, శశిభూషణ్, నివాస్ మాట్లాడుతూ.. ఈ నెల 4న కడప నుంచి సిఎస్ జవహర్‌రెడ్డి, సిఎం ఒఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, మరో వ్యక్తి నవీన్ కలిసి ప్రయాణించారనే వార్తలో వాస్తవం లేదన్నారు. కడప జిల్లాలో ముందస్తు షెడ్యూల్ కార్యక్రమాలకు సిఎస్ హాజరయ్యారని తెలిపారు. సిఎస్, కృష్ణమోహన్ రెడ్డి ఒకే కారులో విజయవాడకు ప్రయాణం చేశారన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు.

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRE FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
(Department of Chemicals & Petrochemicals)
Ministry of Chemicals & Fertilizers, Govt. of India
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal, Vijayawada Krishna Dist. - 521 212
E- Mail: Vijayawada@cipet.gov.in website: www.cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/SOS/2022-23/05

E-TENDER for SALE OF SCRAP at CIPET: CSTS, VIJAYAWADA

Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET), Centre for Skilling and Technical Support (CSTS), Vijayawada - a premier National Institution invites E-Tender for Sale of Scrap i.e. **MS Scrap, Brass Wire, Woven Sack bags, HDPE Pipes, PVC Pipes & Fittings, Other Plastic Scrap and Paper Scrap.**

Bidders are requested to visit the website **www.tenderwizard.com/CIPET** or **www.cipet.gov.in** and submit their respective bids in E-Tender. The last date for online submission of the bid is 24.02.2023, 05:00 P.M.

Any corrigendum/addendum shall be displayed only in the website of CIPET. All the bidders are informed to regularly visit the website for any updations.

Joint Director & Head reserves right to accept or reject any/ all tenders without assigning any reasons thereof.

Sd/- Joint Director & Head

గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు ఆహ్వానం

రూ.1,87,000 కోట్ల పెట్టుబడులకు ప్రయత్నం : మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విశాఖపట్నంలో మార్చి 3, 4 తేదీల్లో జరగనున్న 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్'కు కేంద్ర మంత్రులకు ఆహ్వానం పలికారు. గురువారం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, మన్సుఖ్ మాండవియా, రాజ్‌నాథ్ సింగ్, కిషన్‌రెడ్డి, సర్బానంద సోనోవాల్‌కు రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, గుడివాడ అమర్‌నాథ్ ఆహ్వానాలు అందజేశారు. అనంతరం ఎపి భవన్‌లోని గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ [illegible] నిర్వహించాలని నిర్ణయించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'గ్లోబల్ అలయన్స్ మీట్'లో 46 దేశాలకు చెందిన రాయబారులు, ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రగతి రథ చక్రాలుగా ఫార్మా, డిఫెన్స్ తదితర 13 రంగాలను ఎంపిక చేశామని పేర్కొన్నారు. దేశ వ్యాపార దిగ్గజాలైన ప్రముఖులైన ముఖేష్ అంబానీ (రిలయన్స్), ఆనంద్ మహీంద్రా (మహీంద్రా), చంద్రశేఖర్ (టాటా)ను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్'కి ఆహ్వానించామని తెలిపారు. దేశ ఫార్మా ప్రగతి రథ బోదకక్షిగా ఎపి ఎదుగుతోందని, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు గురించి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆమోదమే ఇందుకు నిదర్శనమని అన్నారు. దేశంలోని 13 పారిశ్రామిక వాడల్లో (ఇండస్ట్రియల్ కారిడార్) మూడు రాష్ట్రంలోనే ఉన్నాయన్నారు. ఈ మూడింటిలో 49,000 ఎకరాల పారిశ్రామిక భూములు ప్రభుత్వానికి ఉన్నాయని తెలిపారు. కనిష్ఠంగా రూ.1,87,000 కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాజధాని విషయంలో ప్రభుత్వానికి, ప్రజలకు స్పష్టత, ఏకాభిప్రాయం ఉందని అన్నారు. మూడు రాజధానులతో వికేంద్రీకృత అభివృద్ధి జగన్ ప్రభుత్వ విధానమని, అమరావతి కూడా అందులో ఒకటని అన్నారు. గిరులు, సిరులు, సముద్రము, వైవిధ్య సంస్కృతి, మౌలిక సదుపాయాలు గల విశాఖ రాష్ట్ర రాజధాని అని పేర్కొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్‌హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరించడమేమనగా ఆస్థితో ఏలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం(రూ)	శాఖ పేరు
1.	మహమ్మద్ ఫాతిమా ఖాతూన్/ పఠాన్ ఖాసీం ఖాన్ బాబు/ LBVJW00005175196 LBVJW00005397799	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, తాడేపల్లి మండలం, మెల్లంపుడి గ్రామం, ఇప్పటం గ్రామం యొక్క డో.నం.219/3సి, మూల్యాంకనం నం.117, డో.నం.3-14/1 సైట్‌తో షెడ్ మరియు ఒక భవనం విస్తీర్ణం 171 చ.గజాలు. (142.97 చ.మీటర్లు.) ఉన్న హద్దులు: తూర్పు: అల్ల లక్ష్మీబాయమ్మ మొదలైన వారి ఆస్తి, దక్షిణం: అల్ల ముక్కంటి రెడ్డి యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: పంచాయతీ బజార్/ లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 04.02.2023	10.10.2022 Rs. 40,29,812.00/-	విజయవాడ.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 10 ఫిబ్రవరి, 2023
ప్రదేశం : విజయవాడ, గుంటూరు
అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

హైకోర్టులో సాక్షి X ఈనాడు

14కు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

గ్రామ, వార్డు వాలంటీర్లకు దినపత్రికల కొనుగోలు కోసం నెలకు 200 రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఈనాడు ప్రచురణ సంస్థ ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఉషోదయ డైరెక్టరు ఐ వెంకట్ వేసిన ఈ రిట్‌ను చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఎన్ జయసూర్యలతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. వాదనలు పూర్తి కావడంతో 14వ తేదిన మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని పేర్కొంది. సాక్షి పత్రిక అమ్మకాలు పెంచుకునేందుకే ఈ ఉత్తర్వులు జారీ చేశారని, అలా పెరిగే అమ్మకాలను పరిగణలోకి తీసుకోకూడదని ఏబీసీని ఆదేశించాలని పిటిషనర్ ఈ రిట్‌ను కోరారు. వ్యక్తిగత హోదాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతిలను పేర్కొన్నారు. రోస్టర్ ప్రకారం సింగిల్ జడ్జి డి.రమేష్ విచారణ చేయాలని పిటిషనర్ తరపు సీనియర్ లాయర్లు విక్రమ్ సింగ్, దేవదత్ కామత్ కోరారు. ఈ వినతిని ఏజీ ఎస్.శ్రీరామ్ వ్యతిరేకించారు. ఇదే తరహా పిటిషన్లను గతంలోనే టిడిపి కూడా దాఖలు చేసిందన్నారు. పిటిషనర్ వినతిని తోసిపుచ్చిన బెంచ్ టిడిపి పిల్‌తో కలిపి విచారణ చేస్తామని హైకోర్టు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోరారు. ఈనాడు కంటే సాక్షి అమ్మకాలు ఎక్కువగా ఉండేలా చేయడమే ఈ ఉత్తర్వుల ఉద్దేశ్యమన్నారు. అయితే, ఈ వాదనను ఏజి తోసి పుచ్చారు. సాక్షి పత్రికనే కొనాలనేమీ లేదన్నారు. మౌఖిక ఆదేశాలు కూడా ఇవ్వలేదన్నారు. వాలంటీర్లు పేపర్ కొంటే సింహం ఏం సంబంధమని ప్రశ్నించారు. టిడిపి వేసిన పిల్ విచారణార్హతపైనే అభ్యంతరం ఉందని, మెయిన్ పిటిషన్లతో పాటే దీనిపై కూడా వాదనలు వినిపిస్తామని సీనియర్ లాయర్ దమ్మాలపాటి శ్రీనివాస్ చెప్పారు. రెండు కేసుల్లోని ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన హైకోర్టు విచారణను ఈ నెల 14కి వాయిదా వేసింది.

ఫోనిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ — **స్వాధీనత నోటీసు**
Phoenix ARC
నమోదిత కార్యాలయం: 5వ అంతస్తు, దని కార్పోరేట్ పార్క్, 158, సి.ఎస్.టి రోడ్, కలిన, శాంతక్రూజ్ (ఇ), ముంబాయి-400098.

ఏదైతే, మెస్సర్స్ ఫోనిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువసంతకందారుదు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ సదరు నోటీసు స్వీకరించి తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులను కోరుతూ దిగువ ఇవ్వబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు తిరిగిచెల్లించుటలో విఫలంచెందిన కారణంగా, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆధీకృత అధికారి సదరు నియమాలు నియమం 8తో చదువుతూ చట్టం సెక్షన్ 13(4) క్రింద అతని అధికారాలను అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థిని స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజనీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్థితో లావాదేవీలు జరుపరాదని ఏవైనా లావాదేవీలు జరుపదలిచిన వారు మెస్సర్స్ ఫోనిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ (దిగువ పట్టికలో వివరించిన సంబంధిత ట్రస్ట్‌లకు ధర్మకర్తగా వ్యవహరిస్తారు) చార్జ్‌కు లోబడి ఉండవలెను. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారుల వివరాలు, తనఖా ఆస్తులు, ట్రస్ట్ పేరు, మిగిలిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపబడిన డిమాండ్ నోటీసు మరియు దిగువ ఇచ్చిన విధంగా మొత్తం దావాలు దిగువన ఇవ్వబడినాయి

క్ర. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు చిరునామా, లోను ఖాతా నం., లోను మొత్తం	సెక్యూరిటీల వివరాలు	1. ట్రస్ట్ పేరు 2. డిమాండ్ నోటీసు తేది 3. భౌతిక స్వాధీనత తేది 4. మొత్తం బకాయిలు రూ.
1.	1. మెసెర్స్. హవెల్ల ఎక్స్‌పోర్ట్స్ మరియు శ్రీ. షేక్ నాగుల్ మీరావలి మరియు శ్రీమతి. షేక్ మస్తాన్ బీ, అందరి నివాసం: 25-22-66/1, మూల్యాంకనం నం.61640, డివన్ 1వ లైన్, 2వ క్రాస్ రోడ్డు, కెవిపి కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004 మరియు ఇక్కడ కూడా: 25-22-65, కెవిపి కాలనీ, 1/3 లైన్ గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522004 మరియు ఇక్కడ కూడా: డో.నం.658/ఎ మరియు డో.నం.658/ఎ-1, శ్రీ మీటపాలెం నారాయణ స్వామి కోల్డ్ స్టోరేజ్ వద్ద, అంకిరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ, గుంటూరు-522005. లోన్ ఖాతా నంబర్: Pr00602978 **మంజూరు చేయబడిన లోన్ మొత్తం: రూ.70,00,000/- (డెబ్బై లక్షల రూపాయలు మాత్రమే)**	గుంటూరు జిల్లా 522004, గుంటూరు మున్సిపల్ పరిధిలోని నల్లపాడు ఎస్ఆర్ఓ, అంకిరెడ్డి పాలెం గ్రామం యొక్క డో.నం./ఆర్.ఎస్.నం.658/ఎ-1 లో ఉన్న కుదించబడిన స్థలం మొత్తం విస్తీర్ణం 603.16 చ.గజాలు. లేదా 504.30 చ.మీటర్లు. ఆర్‌సిసి భవన నిర్మాణంతో పాటు మొత్తం పరిధిలో క్రింది విధంగా ఉన్న హద్దులు: తూర్పు: ఏరువ దేవేంద్రరెడ్డి యొక్క ఆస్తి, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: వజ్రాల వెంటేశ్వరరెడ్డి యొక్క సైట్, ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. సైట్ షెడ్యూల్ యొక్క బయట నుండి మొత్తం విస్తీర్ణం 603.16 చ.గజాలు. లేదా 504-30 చ.మీటర్లు. తో పాటు ఆర్‌సిసి భవనం మరియు ఎసిసి షీట్ ఇంటితో అన్నీ సౌలభ్య మరియు సౌకర్యాలు.	1) ఫోనిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై 20-6 పథకం సి 2) 19.01.2021 3) 07.02.2023 4) పూర్తి చెల్లింపు ఖర్చులు మరియు చార్జీలతో సహా 19.01.2021 నుండి తదుపరిగా వర్తించే వడ్డీతో 18.01.2021 నాటికి చెల్లించాల్సిన మరియు బకాయిలతో పాటు రూ.86,68,784/- (ఎనభై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)

ప్రదేశం: గుంటూరు,
తేది: 10.02.2023.
ఆధీకృత అధికారి, ఫోనిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ తరపున,
(పై పట్టికలో వివరించిన సంబంధిత ట్రస్ట్‌ల యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తుంది)

ఏదైనా సమాచారం కొరకు దయచేసి **శ్రీ విజయ్ కుమార్ మీనన్** (+91 9940572248) & **శ్రీ ప్రసాద్ బోడా** (+91 9966671982)ని సంప్రదించండి

నాట్కో ఫార్మాకు రూ.62 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ నాట్కో ఫార్మా 2022-23 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.62.5 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.80.4 కోట్లతో పోల్చితే 22.5 శాతం తగ్గుదలను చవి చూసింది. గడిచిన క్యూ3లో కంపెనీ రెవెన్యూ 12.1 శాతం తగ్గి రూ.492.5 కోట్లుగా నమోదయ్యింది. మధ్యంతర డివిడెండ్ కింద ప్రతీ షేర్‌పై రూ.1.25 ఇవ్వాలని కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించారు.

డాక్టర్ రెడ్డీస్‌కు అంతర్జాతీయ గుర్తింపు

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్‌కు అంతర్జాతీయ బ్లూమ్‌బర్గ్ జెండర్ ఈక్వాలిటీ ఇండెక్స్(జిఇఐ) 2023లో చోటు దక్కించుకున్నట్లు తెలిపింది. వరుసగా ఆరోసారి తమ సంస్థకు ఈ గుర్తింపు దక్కిందని తెలిపింది. ఫార్మాస్యూటికల్ విభాగంలో ఈ ఘనత పొందిన ఏకైక భారతీయ కంపెనీగా నిలిచిందని పేర్కొంది. 2023 సూచికలో మొత్తం 45 దేశాల్లోని 11 రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 484 కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. మార్కెట్ క్యాపిటలైజేషన్ 16 బిలియన్ డాలర్లు పైనా ఉన్న కంపెనీలను ఇందులో పరిగణలోకి తీసుకున్నారు.

ANDHRA CEMENTS LIMITED
JAYPEE GROUP
Regd. Office : Sri Durga Cement Works, Sri Durgapuram - 522 414, Guntur Dist., (A.P.)
Website: andhracements.com, E-mail Id: investorcell@andhracements.com,
CIN No. L26942AP1936PLC002379

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2022

(Rs. In Lakhs except EPS)

Sr No	Particulars	Quarter ended 31.12.2022 (Unaudited)	Nine Months Ended 31.12.2022 (Unaudited)	Quarter ended 31.12.2021 (Unaudited)	Year ended 31.03.2022 (Audited)
1	Total Income	(5)	37	14	61
2	Net Profit/(Loss) for the period before Tax and Exceptional items	(5,743)	(17,239)	(5,452)	(23,496)
3	Net Profit/(Loss) for the period before Tax but after Exceptional items	(5,743)	(17,239)	(5,452)	(23,630)
4	Net Profit/(Loss) for the period after Tax and Exceptional items	(5,743)	(17,239)	(5,452)	(23,630)
5	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive income (after tax)]	(5,743)	(17,239)	(5,452)	(23,630)
6	Paid-up Equity Share Capital (Face value Rs.10/- per share)	29,352	29,352	29,352	29,352
7	Reserve (excluding Revaluation Reserves as shown in the Audited Balance Sheet of previous year)	(121,013) (As on 31.03.2022)	(121,013) (As on 31.03.2022)	(97,383) (As on 31.03.2021)	(121,013) (As on 31.03.2022)
8	Earning Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)				
	a) Basic	(1.96)	(5.87)	(1.86)	(8.05)
	b) Diluted	(1.96)	(5.87)	(1.86)	(8.05)
		Not Annualised	Not Annualised	Not Annualised	Annualised

Note :
1. The above results were reviewed and recommended by the Audit Committee and approved subsequently by the Board of Directors at their respective meetings held on February 9, 2023. The Statutory Auditors have conducted limited review of these results in terms of regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (SEBI-LODR).
2. The above is an extract of the detailed format of Quarterly and Yearly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulation, 2015. The full format of the Quarterly and Yearly Financial Results are available on Websites of NSE (www.nseindia.com) and BSE (www.bseindia.com) and the Company's web site(www.andhracements.com).

For Andhra Cements Limited
Mumbai
February 9, 2023
Naveen Kumar Singh Director and CEO
Nirav Kirit Pujara Resolution Professional

సమిష్టిగా రాణిస్తే.. కప్ మనదే..

మహిళల టి20 ప్రపంచకప్ నేటినుంచే..



జొహాన్స్‌బర్గ్: ఐసిసి వన్డే ప్రపంచ కప్‌లో రెండుసార్లు.. టి20 ప్రపంచ కప్‌లో ఒకసారి రన్నరప్‌గా నిలిచిన భారత మహిళలజట్టు ఈసారి టైటిల్ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఇటీవల దక్షిణాఫ్రికా వేదికగా ముగిసిన అండర్-19 మహిళల ప్రపంచకప్‌ను గెలిచిన ఉత్సాహంలో ఉన్న భారతజట్టు అన్ని రంగాల్లో పటిష్టంగా కనిపిస్తోంది. బ్యాటర్స్ క్రీజ్‌లో నిలదొక్కుకుంటే సుదీర్ఘ నిరీక్షణకు తెరదించడం ఖాయం. టి20 ప్రపంచకప్‌ను గెలిచే చక్కని అవకాశం భారత్‌కు ఇప్పుడు వచ్చింది. బలాలను, బలహీనతలను బేరీజు వేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో సాగితే కప్పు కల సాకరమైనట్లే! ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ ఆతిథ్య దక్షిణాఫ్రికా-శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుండగా.. భారతజట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను ఆదివారం పాకిస్తాన్‌తో తలపడనుంది.

ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లో భారతజట్టు ఇలా..

7 ఇప్పటివరకు జరిగిన ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లు

2016 భారత్ ఆతిథ్యం

2020 రన్నరప్



ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్-2023 షెడ్యూల్

తేదీ	ఎవరెవరితో..	సమయం	వేదిక
10(శుక్ర)	దక్షిణాఫ్రికా × శ్రీలంక	రా.10.30గం.లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
11(శని)	వెస్టిండీస్ × ఇంగ్లండ్	సా.6.30గం.లకు	బోలండ్ పార్క్, పార్ల్
	ఆస్ట్రేలియా × న్యూజిలాండ్	రా.10.30గం.లకు	బోలండ్ పార్క్, పార్ల్
12(ఆది)	**ఇండియా × పాకిస్తాన్**	**సా.5.30గం.లకు**	**న్యూలాండ్స్, కేప్‌టౌన్**
	బంగ్లాదేశ్ × శ్రీలంక	రా.10.30గం.లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
13(సోమ)	ఐర్లాండ్ × ఇంగ్లండ్	సా.6.30గం.లకు	బోలండ్ పార్క్, పార్ల్
	దక్షిణాఫ్రికా × న్యూజిలాండ్	రా.10.30గం.లకు	బోలండ్ పార్క్, పార్ల్
14(మంగళ)	ఆస్ట్రేలియా × బంగ్లాదేశ్	రా.10.30గం.లకు	సెయింట్ జార్జెస్, ఓవల్
15(బుధ)	**ఇండియా × వెస్టిండీస్**	**సా.6.30గం.లకు**	**న్యూలాండ్స్, కేప్‌టౌన్**
	పాకిస్తాన్ × ఐర్లాండ్	రా.10.30గం.లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
16(గురు)	శ్రీలంక × ఆస్ట్రేలియా	సా.6.30గం.లకు	సెయింట్ జార్జెస్, ఓవల్
17(శుక్ర)	న్యూజిలాండ్ × బంగ్లాదేశ్	సా.6.30గం.లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
	వెస్టిండీస్ × ఐర్లాండ్	రా.10.30గం.లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
18(శని)	**ఇండియా × ఇంగ్లండ్**	**సా.6.30గం॥లకు**	**సెయింట్ జార్జెస్, ఓవల్**
	దక్షిణాఫ్రికా × ఆస్ట్రేలియా	రా.10.30గం॥లకు	సెయింట్ జార్జెస్, ఓవల్
19(ఆది)	పాకిస్తాన్ × వెస్టిండీస్	సా.6.30గం॥లకు	బోలండ్ పార్క్, పార్ల్
	న్యూజిలాండ్ × శ్రీలంక	రా.10.30గం॥లకు	బోలండ్ పార్క్, పార్ల్
20(సోమ)	**ఇండియా × ఐర్లాండ్**	**సా.6.30గం॥లకు**	**సెయింట్ జార్జెస్, ఓవల్**
21(మంగళ)	ఇంగ్లండ్ × పాకిస్తాన్	సా.6.30గం॥లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
	దక్షిణాఫ్రికా × బంగ్లాదేశ్	రా.10.30గం॥లకు	న్యూలాండ్స్, కేప్‌టౌన్
22(గురు)	**సెమీఫైనల్-1**	**సా.6.30గం॥లకు**	
24(శుక్ర)	**సెమీఫైనల్-2**	**సా.6.30గం॥లకు**	
26(ఆది)	**ఫైనల్**	**సా.6.30గం॥లకు**	

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ కార్యాలయం: నం.2, దేర్ హౌస్, 1వ అంతస్తు, ఎన్ ఎస్ సీ బోస్ రోడ్, చెన్నై-600001

ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ అమ్మకం ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.
ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణంగా ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడినట్లు, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా వివరించిన విధంగా భౌతిక స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు (సిఐఎన్:**L65993TN1978PLC007576**) "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే " పద్ధతి లో ఇ-వేలం ద్వారా 27.02.2023 మ.2.00గం. నుండి సా.4.00గం. వరకు (ఒకొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ డాక్యుమెంట్ యొక్క నిబంధనలు) విక్రయించబడతాయి. సెక్యూర్ క్రెడిటార్‌కు అసాధారణ మొత్తం ప్రిన్సిపల్, బకాయిలు (పెరిగిన ఆలస్య ఛార్జీలతో సహా) మరియు వాస్తవ చెల్లింపు తేదీ వరకు వడ్డీతో పాటు రుణ ఒప్పందం ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీ, బకాయి రికవరీ కోసం.

క్ర. సం	[A] లోన్ ఎకౌంట్ నం. రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు) యొక్క పేర్లు	[B] ఓ/ఎస్ కారణంగా రికవర్‌అయిన బకాయిలు(సెక్యూర్డ్ డెట్స్)	[C] స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ	[D] స్వాధీనత రకం	[E]&[F] రిజర్వు ధర (లో) ధరావత్తు మొత్తం (లో)	[G] వేలం యొక్క తేది మరియు సమయం
1.	లోన్ అగ్రిమెంట్ నం.: HL04RAS000007911 శ్రీనివాసరావు పురంశెట్టి, డో.నం.1-613/2, కారంపుడి, ఆంధ్రప్రదేశ్ 522614, 2. అనురాధ పురంశెట్టి, డో.నం.1-613/2, కారంపుడి, ఆంధ్రప్రదేశ్ 522614.	30.06.2021 నాటికి బకాయి రూ. 33,19,257/- (ముప్పై మూడు లక్షల పంతొమ్మిది వేల రెండు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల ఉపజిల్లా, కారంపుడి మండలం, కారంపుడి గ్రామ పంచాయతీ, కారంపుడి గ్రామం, డో.నం.301/3ఎ, బ్లాక్ నం.3, లింక్ డాక్యుమెంట్ ప్రకారం డో.నం.3-76 వద్ద, ప్రస్తుత డో.నం.3-31 వద్ద, సైట్ యొక్క 100-83 చ.గజాలు. 10 సం॥ల పాత ఆర్.సి.సి. భవనంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా యొక్క 808-25 చ.అడుగులు. మరియు 1వ అంతస్తు బేరింగ్ మూల్యాంకనం నం.3057, తో పాటు విద్యుత్ ఎస్‌సి నం.3629 తో దానిపై అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు హద్దులు: తూర్పు: పంచాయతీ బజార్-23'.00", దక్షిణం: ముచ్చర్ల ఆంజనేయులు మరియు కొండూరి సోమసుందరం యొక్క ఇల్లు-43'05", పడమర: కొండూరి సోమసుందరం యొక్క సైట్-21.00", మరియు ఉత్తరం: పురంశెట్టి శ్రీనివాసరావు యొక్క సైట్-39'.00".	భౌతిక స్వాధీనం	రూ. 31,00,000/- (ముప్పై ఒక లక్షల రూపాయలు మాత్రమే), రూ. 3,10,000/- (మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	27.02.2023, మ.02.00గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (ప్రతి ఒక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ పత్రం యొక్క నిబంధనలు)

1. *** ఆస్తి యొక్క తనిఖీ తేదీ: 24.02.2023
2. ** కనిష్ట బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: 10,000/-
3. * బిడ్/ఇఎమ్‌డి/పాల్గొనడానికి అభ్యర్థన లేఖ యొక్క సమర్పణ తేదీ: 25.02.2023 సా.5గం.లకు ముందు

విక్రయం యొక్క నియమాలు మరియు షరతుల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన లింక్‌ని అనగా **https://www.cholamandalam.com & https://sarfaesi.auctiontiger.net** సూచించండి.
ఉద్దేశించబడిన బిడ్డర్లు శ్రీ. బీరం గంగాధరం, అతని మొబైల్ నం.8885630656, ఇ మెయిల్ ఐడి: gangadharamsr@chola.murugappa.comని సంప్రదించండి.

ప్రదేశం: నరసరావుపేట,
తేదీ: 09.02.2023
అధీకృత అధికారి,
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

ఉత్తరాఖండ్‌లో

'పేపర్ లీక్' నిరసన హింసాత్మకం

- ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై సిబిఐ దర్యాప్తునకు నిరుద్యోగ యువత డిమాండ్
- అవకతవకలపై ఆందోళనకారుల్లో పెల్లుబికిన ఆగ్రహం
- పోలీసుల లాఠీచార్జ్.. పలువురికి గాయాలు



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో నిరుద్యోగ యువత ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకులకు వ్యతిరేకంగా వారు చేసిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఆందోళనల్లో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. నిరుద్యోగ యువత ఆందోళన చేస్తున్న డెహ్రాడూన్‌లోని గాంధీ పార్క్ వద్దకు పోలీసులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు వారిపై లాఠీచార్జ్ జరిపారు. పోలీసు చర్యతో పలువురు యువకులు గాయపడ్డారు. ఉత్తరాఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన వివిధ నియామక పరీక్షలలో చోటు చేసుకున్న అవకతవకలపై సీబీఐ ద్వారా దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ యువత డెహ్రాడూన్‌లో బుధవారమే ధర్నాకు దిగింది. నియామక పరీక్షల్లో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా వారు నినాదాలు వినిపించారు. అయితే, వారి ధర్నాను బలవంతగా ఎత్తివేయడానికి పోలీసులు ప్రయత్నించారు. పోలీసుల చర్య నిరసనకారుల్లో ఆగ్రహాన్ని తెప్పించింది. తమ డిమాండ్లను వినిపించడానికే డెహ్రాడూన్ రోడ్డును దిగ్బంధించినట్టు రాష్ట్ర నిరుద్యోగ సంఘం అధ్యక్షుడు బాబీ పన్వార్ తెలిపారు. " యువత చాలా ఆగ్రహంగా ఉన్నది. పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. కొందరిని నిర్బంధించి విడిచిపెట్టారు. రాష్ట్రంలో రిక్రూట్‌మెంట్ స్కామ్‌లలో, నియామక సంస్థలపై సీబీఐ దర్యాప్తునకు మేము డిమాండ్ చేస్తున్నాము" అని పన్వార్ అన్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. పోలీసు చర్యను ఖండించింది. యువత గళాన్ని బలవంతంగా అణచివేసేలా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించింది. యువతపై దాడులను నిరసిస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో తమ పార్టీ ప్రదర్శలను చేపడుతుందని కాంగ్రెస్ తెలిపింది. యువత తప్పుదోవ పట్టొద్దనీ, నియామక పరీక్షలు పారదర్శకంగా జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అంతకముందు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ నిరసనకారులను కోరారు.

ఫేస్‌బుక్‌లో అమ్మకానికి ఆయుధాలు

- అతివాద హిందూ సంస్థల సభ్యులకు ఆఫర్
- ఇలాంటివి పలు పోస్టుల గుర్తింపు
- తొలుత నిరాకరించి.. తర్వాత తొలగించిన ఫేస్‌బుక్
- 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' కథనం



న్యూఢిల్లీ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో మైనారిటీలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఒకపక్క సిఎఎ వంటి చట్టాలు.. మరోపక్క హిందూ మతతత్వశక్తులు, సంస్థల దాడులు వారిని ఇప్పటికే ఆందోళనలకు గురి చేశాయి. వీటిని ఉక్కుపాదంతో అణచివేసి రాజ్యాంగం ప్రకారం మైనారిటీలకు రక్షణ కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. దీంతో అతివాద హిందూత్వ సంస్థలు ఇంకా రెచ్చిపోతున్నాయి. మరో అడుగు ముందుకేసి సామాజిక మాద్యమం ఫేస్‌బుక్ వేదికగా ఆయుధాల కొనుగోలుకు తెరలేపుతున్నాయి. ప్రముఖ వార్త సంస్థ 'ది వాల్ స్ట్రీట్ జర్నల్‌'లో దీనిపై కథనం వెలువడటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ కథనం ప్రకారం.. భారత్‌లో హింసాత్మక చరిత్ర కలిగిన అతివాద హిందూ సంస్థకు అంకితమైన ఫోరమ్‌లోని సభ్యులకు.. ఫేస్‌బుక్ వినియోగదారులు ప్లాట్‌ఫారమ్ హ్యాండ్‌గన్‌లు, రైఫిల్స్, షాట్‌గన్‌లు, బుల్లెట్‌లు విక్రయించడానికి ఆఫర్ చేశారు. భారత్‌లో మతపరంగా మైనారిటీలైన వారిపై దాడులను పర్యవేక్షించే ఒక గ్రూపును ఏర్పాటు చేసిన రఖీబ్ హమీద్ నాయక్ దృష్టికి ఈ విషయం వచ్చింది. ఇలాంటివి 8 పోస్టులను ఆయన గుర్తించారు. దీనిపై ఫేస్‌బుక్ మాతృ సంస్థ అయిన మెటాకు ఆయన ఫిర్యాదు చేయటం మొదలుపెట్టారు. సంస్థ నిబంధనల ప్రకారం.. ఫేస్‌బుక్ వేదికగా ఆయుధాల అమ్మకం, కొనుగోలు నిషేధం. అయితే, ఇలాంటి పోస్టులను తొలగించడానికి ఫేస్‌బుక్ తొలుత నిరాకరించింది. ఆ పోస్టులేవీ కంపెనీ నిబంధనలను ఉల్లంఘించలేదని తెలిపింది. అయితే, ఈ పోస్టులపై 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' దర్యాప్తునకు దిగింది. దీంతో అప్రమత్తమైన ఫేస్‌బుక్.. ఆయుధాల అమ్మకాలకు సంబంధించిన పోస్టులను తొలగించటం గమనార్హం. బజరంగ్‌దళ్, ఆరెస్సెస్‌కు అనుబంధ సంఘం అయిన విహెచ్‌పి వంటి హిందూత్వ సంస్థలకు అనుకూలంగా ఉండే ఫేస్‌బుక్ గ్రూపులలో ఈ ఆయుధాల అమ్మకాలకు సంబంధించిన ఆఫర్‌లు రావటం ఇప్పుడు ఆందోళనను కలిగిస్తున్నది.

12న త్రిపుర సంఘీభావ సభ

ప్రజాశక్తి - విజయవాడ : 'త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరపాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' నినాదంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో త్రిపుర సంఘీభావ సభ జరుగుతుంది. ఈ సభలో వక్తలుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు పాల్గొంటారు.

30 గొర్రెలు మృత్యువాత

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్
కర్నూలు జిల్లా ఓర్వకల్లు రోడ్డు దాటుతుండగా వాహనం ఢీ కొనడంతో 30 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మేత కోసం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన కురువ రామమద్దయ్య, కురువ ఎల్లాస్వామికి చెందిన గొర్రెల మందను తోలుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఓర్వకల్లు టూరిజం హోటల్ దగ్గర రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఐషర్ వాహనం మూగజీవాలపైకి దూసుకెళ్లింది. 30 గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి.

అమృత కాలం కాదు.. విష కాలం

- మతం ఆయుధంగా రాజ్యాంగంపై బిజెపి దాడి
- ఆహార సబ్సిడీకి బడ్జెట్‌లో రూ.90 వేల కోట్ల కోత
- సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్



ఉదయపూర్ సభలో అభివాదం చేస్తున్న సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తదితరులు

న్యూఢిల్లీ : అమృత కాలం అంటూ బిజెపి చేస్తున్న నినాదంపై సిపిఐ(ఎం) స్పందించింది. దీనిని విష కాలంగా అభివర్ణించాలని తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని ఆయుధంగా వాడుకుంటూ దేశ రాజ్యాంగంపై దాడిని బిజెపి ప్రారంభించిందని విమర్శించింది. "తమ ప్రభుత్వం పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నదని ప్రధాని మోడీ చెప్తున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఆహార సబ్సిడీకి రూ.90 వేల కోట్ల కోత విధించారు. ఇది అమృత కాలం కాదు.. విష కాలం" అని సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ అన్నారు. త్రిపురలోని అమర్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. వారు (బిజెపి) రాజకీయాలతో మతాన్ని కలుపుతున్నారని అన్నారు. వారి హిందూత్వ భావజాలానికి హిందూ మతానికి సంబంధం లేదని తెలిపారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం మన ప్రజల మధ్య విభజన తీసుకురావడానికి ఇది ఒక రాజకీయ ఆయుధం అని అన్నారు. రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తూ అధికార బిజెపి బుల్డోజర్ రాజకీయాలను నడిపిందని విమర్శించారు. భారతదేశ ప్రజాస్వామ్య పునాదిని కాషాయ పార్టీ నాశనం చేస్తున్నదన్నారు. అనామక ఎలక్టోరల్ బాండ్లను జారీ చేస్తూ బిజెపి కోట్ల రూపాయలను పోగు చేసుకుంటున్నదని చెప్పారు. త్రిపురలో ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. బిజెపి ఎలాగైనా మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి మత, 'విద్వేష' రాజకీయాలకు ఇప్పటికే తెర లేపింది. అయితే, బిజెపి వైఫల్యాలను ప్రజలకు తెలియపరుస్తూ సిపిఐ (ఎం) ప్రచారంలో ముందుకెళ్తున్నది. ఉదయపూర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల సభలో సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వ అరాచకాలను తిప్పికొట్టాలని, లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

తీర్థయాత్రలకు 'భారత్ గౌరవ్' రైలు

- ఐఆర్‌సిటిసి సౌత్ సెంట్రల్ మేనేజర్ చంద్రమోహన్

ప్రజాశక్తి - ఆమదాలవలస (శ్రీకాకుళం)
తీర్థయాత్రలకు వెళ్లాలనుకునే యాత్రికుల కోసం భారత్ గౌరవ్ టూరిస్టు రైలును నడపనున్నట్లు ఐఆర్‌సిటిసి సౌత్ సెంట్రల్ జోన్ ఏరియా మేనేజర్ బి.చంద్రమోహన్ తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) రైల్వేస్టేషన్‌లోని విఐపి లాంజ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం, విజయనగరం మీదుగా ప్రయాగ్ రాజ్ వరకు నడపనున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా యాత్రికులు విశాఖపట్నం గానీ విజయనగరం రైల్వేస్టేషన్‌లో గానీ ఎక్కాల్సి ఉంటుందని చెప్పారు. మార్చి 18న మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి రాత్రి ఒంటి గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని చెప్పారు. పూరి, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను సందర్శించి 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని వివరించారు. ఏడు రాత్రులు, ఎనిమిది రోజుల టూర్ ప్యాకేజీకి సంబంధించి ఒక్కొక్కరికి స్లీపర్ క్లాస్ రూ.15,300, ఐదు నుంచి 11 ఏళ్ల లోపు పిల్లలకు రూ.13,060, థర్డ్ ఎసి ఒక్కొక్కరికి రూ.24,085, పిల్లలకు 21,460, సెకండ్ ఎసి ఒక్కొక్కరికి రూ.31,510, పిల్లలకు రూ.28,360 చొప్పున నిర్ణయించినట్లు తెలిపారు. స్లీపర్ క్లాస్ యాత్రికులకు నాన్ ఎసి గదులు, థర్డ్, సెకండ్ ఎసి యాత్రికులకు ఎసి గదుల్లో బస ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాత్రికులకు ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి శాఖాహార భోజనం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తొలిసారిగా ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో అత్యాధునిక సౌకర్యాలతో ఈ రైలును నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం 636 మంది యాత్రికులు ప్రయాణించే ఈ రైలు ప్రతి బోగీకి సెక్యూరిటీ గార్డు, ఐఆర్‌సిటిసి సూపర్‌వైజర్ పర్యవేక్షణలో పూర్తి భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. టూర్ ప్యాకేజీకి సంబంధించిన వివరాలను ష్ట్రజూం ://షషష.ఱతీష్‌షీశీబతీఱంఎ.షీఎ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు. 8287932318, 08912500695 నంబర్లకు ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. సమావేశంలో స్టేషన్ మాస్టర్ మొదలవలస రవి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జి.వి ప్రసాదరావు పాల్గొన్నారు.

ఇలా అయితే ఎలా..?

- టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో జాప్యంపై స్పీకర్ అసహనం
- కాంట్రాక్టర్లపై చర్యలకు వెనుకాడవద్దు

ప్రజాశక్తి - ఆమదాలవలస (శ్రీకాకుళం)
ఏళ్లు గడుస్తున్నా టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, అంతర్గత అభివృద్ధి పనుల్లో పురోగతి ఉండడం లేదని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపాల్టీ పరిధిలోని జగ్గుశాస్త్రులపేట వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను, మంచినీటి సంపును, నీటి శుద్ధి కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. నిర్మాణాలు మందకొడిగా సాగడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుంటే, అధికారులు ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు చేపట్టి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు అలసత్వం వీడాలన్నారు. నిర్మాణ పనుల నిరంతర, ప్రత్యక్ష పర్యవేక్షణకు ఇక్కడే టిడ్కో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి, ప్రతిరోజూ తనకు పురోగతి నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన ప్రభుత్వ స్థలం హద్దులు గుర్తించి తగు రక్షణ చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో దురాక్రమణలను ఉపేక్షించవద్దన్నారు. హడావుడి మాటున నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపం తలెత్తితే కాంట్రాక్టర్లపై ప్రభుత్వపరంగా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏప్రిల్ నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని, లేకుంటే నోటీసులు ఇచ్చి బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అప్పలనాయుడు, తహశీల్దార్ ఎస్.గణ పతిరావు, టిడ్కో ఎస్ఇ డి.నర్సింహమూర్తి, డిఇ కె.సీతారాం, ఎఇలు ఐ.రమేష్, ఎస్.అనిల్, ఎలక్ట్రికల్ ఎఇ జి.రామారావు, వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఎ.ఉమామహేశ్వరరావు, బోర చిన్నంనాయుడు, దుంపల శ్యామలరావు, మామిడి ప్రభాకర్, ఎన్.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

- మంత్రి అప్పలరాజును కోరిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు (శ్రీకాకుళం)
రైతు దగ్గర ఉన్న ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీదిరి అప్పలరాజును సిపిఎం నాయకులు గురువారం కోరారు. గురువారం నగరంపల్లిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రిని సిపిఎం ప్రతినిధి బృందం కలిసింది. వారు మాట్లాడుతూ రైతు వద్ద ప్రతి గింజా కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరించడం వల్ల పొలాల్లో, కళ్లాల్లో ధాన్యం నిల్వలు నెలలు తరబడి ఉండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వంశధార నీరు శివారు భూములకు ఇవ్వకుండా నీటి తీరు వసూలు చేయడం సమంజసం కాదని దీన్ని నిలుపుదల చేయాలని కోరారు. వసూలు చేసిన నీటి తీరువాను తిరిగి రైతులకు ఇచ్చేయాలని కోరారు. గత రెండు సంవత్సరాలకు పంటలు పండలేదని, రైతులకు పంటల భీమా వర్తింపచేయలని కోరారు. కార్యక్రమంలో బమ్మిడి శ్రీరాములు, నెయ్యిల మోహన్‌రావు భాస్కర్‌రావు, దుబ్బ భాస్కరరావు, భానుమతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఆర్‌డిఒ, డిఎస్‌పి కార్యాలయాల పనులు

- దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి-తాడేపల్లిగూడెం (పశ్చిమగోదావరి)
తాడేపల్లిగూడెం కేంద్రంగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయాల పనులు అతి త్వరలోనే ప్రారంభమవుతాయని దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. ఇక్కడి ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి నియోజక వర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆర్‌డిఒ, డిఎస్‌పి కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు తాత్కాలిక భవనాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. కొత్తగా మంజూరైన తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడే పల్లిగూడెం పట్టణం, పెంటపాడు మండలం, తణుకు నియోజకవర్గంలోని తణుకు టౌన్, రూరల్, అత్తిలి, ఇరగవరం మండలాలు వస్తాయని తెలిపారు. పోలీసు సబ్ డివిజన్‌కు సంబంధించి వీటితోపాటు అదనంగా గణపవరం మండలం కూడా కలుస్తుందని తెలిపారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి - ఆదోని
కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో రాత్రి వేళల్లో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ డ్రైవర్లకు నిద్ర లేకుండా చేస్తున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి వినోద్ కుమార్ తెలిపారు. నలుగురు నిందితులు, అపహరించిన 14 బైకులు, 60 సెల్‌ఫోన్లు, మారణాయుధాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ... గతనెల 24న ఆదోని, ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో ఆంజనేయ స్వామి గుడి వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీలో నిద్రపోతున్న నంద్యాలకు చెందిన డ్రైవర్ పురుషోత్తం నుంచి సెల్ ఫోన్, రూ.5 వేల నగదును దొంగల ముఠా అపహరించుకుని పోతుండగా వారిలో ఒకరిని లారీ డ్రైవర్ పట్టుకున్నాడు. దొంగల ముఠాలోని రెండో వ్యక్తి తన దగ్గర ఉన్న కత్తితో డ్రైవర్‌ను విచక్షణ రహితంగా పొడిచి అక్కడ నుంచి నలుగురు పారిపోయి ఓ ఎస్టేట్‌లోని ఇంటి వద్ద ఉన్న రెండు మోటార్ సైకిళ్లను దొంగలించారని చెప్పారు. గతంలో కూడా వీరు ఎన్నో దొంగతనాలు, నేర కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు.

దూసుకొచ్చిన మృత్యువు

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం (ఏలూరు)
వారిద్దరూ కాబోయే భావిభారత ఇంజినీర్లు.. మరో ఏడాదిలో చదువు పూర్తిచేసుకుని జీవితంలో స్థిరపడబోతున్నారు. ఈ తరుణంలో దూసుకొచ్చిన మృత్యువు వారిని కబళించింది. రెండు కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన కొట్టేటి సాయికుమార్ (22), గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన మోకా జానకీ రామ్(21) మండలంలోని వేగవరం నోవా ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్నారు. వీరిద్దరూ జంగారెడ్డిగూడెంలో ఓ గదిని అద్దెకు తీసుకుని ఉంటూ రోజూ కళాశాలకు వెళ్లి వస్తుంటారు. ఎప్పటిలాగేనే గురువారం ఉదయం తమ బుల్లెట్ వాహనంపై కళాశాలకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా బైపాస్ రోడ్డులోని సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీని వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతివేగంగా లారీ కిందకు దూసుకుపోవడంతో చక్రాల కింద పడి వారి శరీరాలు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ ఘటన స్థానికులను కలిచివేసింది. సబ్‌స్టేషన్ సమీపంలో వేగ నియంత్రణకు బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. అయితే వాటిని అతివేగంగా తప్పించే క్రమంలో వాహనం అదుపుతప్పి లారీకిందకు దూసుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుల వివరాలు సేకరించి బంధువులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పాత పెన్షన్ అమలుపై ప్రధాని అక్కసు

- ఆర్థిక క్రమశిక్షణ అవసరమంటూ పరోక్ష బెదిరింపులు
- ప్రతిపక్షాలపై మరోమారు మోడీ మాటల దాడి
- ప్రజా సమస్యలపై మళ్లీ దాటవేత



రాజ్యసభలో మాట్లాడుతున్న మోడీ



పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న ప్రతిపక్షాల ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని (ఒపిఎస్) పునరుద్ధరించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన అక్కసు వెళ్లగక్కారు. భావితరాల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలంటూ రాష్ట్రాలకు పరోక్షంగా బెదించారు. దేశంలో ప్రజల వాస్తవ సమస్యలను, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఎప్పటిలానే దాటవేత వైఖరిని కొనసాగించారు. బుధవారం లోక్‌సభలో ప్రతిపక్షాలపై దాడి చేసిన ప్రధాని మోడీ, గురువారం రాజ్యసభలో మరోసారి దాడి చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని సమాధానం ఇచ్చారు. రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలన్నారు. రాజకీయ పార్టీలు దేశ భావి తరాల బాలల భవితతో ఆటలాడుకోకూడదని అన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాత పింఛను పథకం (ఒపిఎస్)ను అమలు చేయడానికి ప్రయత్నిస్తుండటాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. పొరుగు దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

ప్రధాని మోడీ మాట్లాడుతుండగా ప్రతిపక్ష సభ్యులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అదానీ అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ సంఘంతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.

ప్రతిపక్షాల నినాదాల హోరులోనే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రతిపక్షాలు ఎంత ఎక్కువ బురద జల్లితే, కమలం అంత గొప్పగా వికసిస్తుందని చెప్పారు. కొందరి భాష, ప్రవర్తన దేశానికి నిరాశ కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. ఖర్గే చెప్పినట్లుగా పునాదుల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రయత్నించి ఉండవచ్చునని, అయితే కాంగ్రెస్ పాలనా కాలంలో కేవలం గోతులను మాత్రమే తవ్వారని పేర్కొన్నారు.

డిజిటల్ ఇండియా విస్తరించినందువల్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ నూతన రంగం వికసిస్తోందని చెప్పారు. మన దేశంలో 90 వేల రిజిస్టర్డ్ స్టార్టప్స్ ఉన్నాయని, ఇవి ఉపాధికి నూతన అవకాశాలను అందుబాటులోకి తీసుకొచ్చాయని తెలిపారు. 2020లో ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) పేరోల్‌లో కోటి మందికిపైగా నమోదయ్యారన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన వల్ల 60 వేల మందికిపైగా లబ్ధి పొందారన్నారు. వైద్యం కోసం అయ్యే ఖర్చులకు భయపడే మహిళలకు ఆయుష్మాన్ కార్డు ద్వారా బీమా ప్రయోజనాలను కల్పించినట్లు తెలిపారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న 110 జిల్లాలను గుర్తించి వాటి సత్వరం అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. 2014వ సంవత్సరానికి ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు గిరిజనుల కోసం సుమారు రూ.20,000 కోట్లు కేటాయించిందన్నారు. అయితే తన ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్లు కేటాయించిందని మోడీ గొప్పలు చెప్పారు. నాలుగు దశాబ్దాలకు పైగా ఏమీ చేయని కాంగ్రెస్‌ను దేశం తిరస్కరించిందని చెప్పారు.



మార్చి 20న మహా పంచాయత్

- సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మార్చి 20న పార్లమెంటు వద్ద మహా పంచాయత్‌ను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నిర్వహించనుంది. హర్యానాలోని కురుక్షేత్రంలోని జాట్ ధర్మశాలలో ఎస్‌కెఎం జాతీయ స్థాయి సమావేశం గురువారం జరిగింది. రైతు వ్యతిరేక బడ్జెట్‌తోపాటు ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ, అన్ని పంటల సేకరణ, రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కార్మికులకు పింఛన్, పాడైన పంటల బీమా క్లెయిమ్‌ల కోసం రైతు పాలసీ, విద్యుత్ సవరణ బిల్లు-2022 ఉపసంహరణ, లఖింపూర్ ఖేరీ రైతుల హత్యలో పాత్ర పోషించినందుకు కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ మిశ్రా టెనీని కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి తొలగించడం తదితర పెండింగ్ డిమాండ్ల సాధన కోసం మార్చి 20న పార్లమెంటు ఎదుట మహా పంచాయత్ నిర్వహించాలని ఎస్‌కెఎం నిర్ణయించింది.

రైతులు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, ఉపాధి హామీ, ఎరువుల సబ్సిడీ కోత, ఆహార భద్రత తదితరాలకు సంబంధించిన అన్ని కేటాయింపుల్లో తీవ్ర కోతలకు సంబంధించి కేంద్ర బడ్జెట్‌ను అత్యంత రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక బడ్జెట్‌గా ఎస్‌కెఎం నేతలు పేర్కొన్నారు. పాన్ ఇండియా రైతుల ఉద్యమం కోసం తదుపరి కార్యాచరణ నిర్ణయించడానికి ఎస్‌కెఎం మరో సమావేశంలో నిర్వహించనుంది.

ఎస్‌కెఎం తొమ్మిది పాయింట్ మార్గదర్శకాలను ఖరారు చేసింది. ఇందులో సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహణ కోసం 31 మంది సభ్యుల జాతీయ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఎస్‌కెఎం విస్తరణ కోసం అనుబంధ సంఘాలను, కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నారు. మహిళా కోచ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్యానా మంత్రి సందీప్‌సింగ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. మహిళా క్రీడాకారుల భద్రతకు సంబంధించిన అన్ని కేసుల్లో న్యాయం కోసం పోరాడుతున్న బాధితురాలికి, వివిధ సామాజిక వేదికలకు ఎస్‌కెఎం తన సంఘీభావాన్ని ప్రకటించింది.

న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు లేవు

- కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రస్తుతమున్న విధానం, నిబంధనల ప్రకారం న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించడం లేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. రాజ్యసభలో డిఎంకె ఎంపి తిరుచ్చి శివ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. అయినప్పటికీ, జడ్జిలుగా నియమించే సమయంలో ప్రాతినిధ్యం లేని వర్గాలను దృష్టిలో ఉంచుకుని వెనుకబడిన తరగతులు, మహిళలతోపాటు న్యాయ వ్యవస్థలో ప్రాతినిధ్యం లేని వర్గాల వారి పేర్లను పొందుపరచాలని జడ్జిలకు, ముఖ్యంగా కొలీజియం సభ్యులకు గుర్తు చేశామని అన్నారు.

రూ.10,085 కోట్లు తగ్గిన గ్యాస్ సబ్సిడీ

ఏడాదిలో గ్యాస్ సబ్సిడీ రూ.10,085 కోట్లు తగ్గించినట్లు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గ్యాస్ సబ్సిడీ 2018-19లో రూ.37,209 కోట్ల నుంచి 2019-20లో రూ.24,172 కోట్లకు తగ్గించారు. 2020-21లో రూ.11,896 కోట్లకు, 2021-22లో రూ.1,811 కోట్లకు తగ్గించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 29 శాతం తీర ప్రాంతం కోత

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు 29 శాతం తీరప్రాంతం కోతకు గురై క్షీణించిందని కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రత్యేకించి విశాఖ నగరం 15.42 కిలోమీటర్ల పొడవైన తీరం ఇప్పటి వరకు 3.5 కిలోమీటర్ల తీరాన్ని కోల్పోయిందని అన్నారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్‌సిసిఆర్) అధ్యయనం ఆధారంగా తీరప్రాంత కోత గురించి కొన్ని భయానక వాస్తవాలను జితేంద్ర సింగ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో 294.89 కిలోమీటర్లు అంటే 28.7 శాతం తీరప్రాంతం వివిధ స్థాయిల్లో కోతకు గురైందని వెల్లడిస్తూ అత్యధికంగా తూర్పుగోదావరిలోనూ (89.25 కిలోమీటర్లు), ఆ తరువాత కృష్ణా (57.55 కిలోమీటర్లు), నెల్లూరు (53.32 కిలోమీటర్లు), విశాఖపట్నం (25.81 కిలోమీటర్లు), శ్రీకాకుళం (25.12 కిలోమీటర్లు) జిల్లాల్లో తీరం కోతకు గురైందని కేంద్ర మంత్రి తెలిపారు. ఉష్ణ మండల తుపానులు, రుతుపవనాల వరదలు, సముద్ర మట్టం పెరుగుదల, విపరీత సంఘటనలు తదితర సహజ కారణాలతో పాటు ఓడరేవులు, నౌకాశ్రయాలు, నదులు దెబ్బతినడం వంటివి కూడా తీరప్రాంత కోతకు కారణమవుతాయని అన్నారు.

బడ్జెట్‌లో ఎపికి కేటాయింపుల్లేవ్

లోక్‌సభలో వైసిపి ఎంపి మార్గాని భరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటాయింపులు లేవని వైసిపి ఎంపి మార్గాని భరత్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 2014లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం బర్త్ డే కేక్ లాగా విభజించిన ఆంధ్రప్రదేశ్‌కు 2023 కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు లేవని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంతో సహా దశాబ్దాలుగా ఏర్పడిన ఆస్తుల కేటాయింపుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని అన్నారు. ఉమ్మడి ఎపికి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇప్పుడు తెలంగాణకు రాజధానిగా మారిందన్నారు. 2014లో ఎపి పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొందినప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్లమెంట్‌లో ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న వంటగ్యాస్ ధరలను అదుపు చేసే అవకాశాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కోల్పోయారని విమర్శించారు.

16 లక్షల మంది పౌరసత్వం కోల్పోయారు !

- రాజ్యసభలో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ : 2011 నుంచి ఇప్పటి వరకు 16 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వం కోల్పోయారని కేంద్ర ప్రభుత్వం గురువారం నాడు పేర్కొంది. గతేడాది 2,25,620 మంది తమ పౌరసత్వం వదులుకున్నారని పేర్కొంది. రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్ ఈ వివరాలు తెలిపారు. 2015లో 1,31,489 మంది 2016లో 1,41,603 మంది, 2017లో 1,33,049 మంది తమ పౌరసత్వాన్ని కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. అలాగే 2018లో 1,34,561 మంది 2019లో 1,44,017 మంది, 2020లో 85,256 మంది 2021లో 1,63, 370 మంది, 2022లో 2,25,620 మంది పౌరసత్వం కోల్పోయినట్లు వివరించారు. కాగా 2011లో 1,22,819 మంది, 2012లో 1,20,923 మంది, 2013లో 1,31,405 మంది, 2014లో 1,29,328 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులకున్నట్లుగా మంత్రి తెలిపారు.

చింతా రామకృష్ణకు బెయిల్

న్యూఢిల్లీ : నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి (ఎన్ఎస్ఇ) ఉద్యోగుల ఫోన్లను ట్యాపింగ్ చేసిన ఆరోపణల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు చేస్తున్న మనీలాండరింగ్ కేసులో నిందితులుగా ఉన్న చింతా రామకృష్ణకు ఢిల్లీ కోర్టు గురువారం నాడు బెయిల్ మంజూరు చేసింది. ఎన్ఎస్ఇ మాజీ డైరెక్టర్ అయిన చింతా రామకృష్ణను ఎన్ఎస్ఇ కోలోకేషన్ కుంభకోణంలో గతేడాది మార్చి 6న కేంద్ర దర్యాప్తు బృందం (సిబిఐ) అరెస్టు చేయగా అదే ఏడాది సెప్టెంబరులో బెయిల్ మంజూరైన సంగతి తెలిసిందే. ప్రస్తుత కేసులో గతేడాది జులై 14న మరోమారు చింతా రామకృష్ణను ఇడి అధికారులు అరెస్టు అయ్యారు. ఒక ప్రయివేటు కంపెనీకి లబ్ధి చేకూర్చేందుకు ఎన్ఎస్ఇ ఉద్యోగుల ఫోన్లు ట్యాపింగ్ చేసిన నేరంలో చింతా రామకృష్ణన్ కీలక సూత్రధారిగా వ్యవహరించినట్లు ఆమెపై ఆరోపణలున్నాయి.



'భిన్నత్వంలో ఏకత్వం' రాజ్యాంగ ప్రధాన లక్షణం

చెన్నయ్ : ఆదర్శనీయమైన 'భిన్నత్వంలో ఏకత్వమ'నేది రాజ్యాంగ ప్రధాన లక్షణమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పేర్కొన్నారు. అననుకూల కష్ట కాలాల్లో దేశాన్ని ఏకతాటిపై నడిపింది ఈ సూత్రమేనని ఆయన తెలిపారు. మదురైలో చర్చిలకు సంబంధించిన ఒక సదస్సును ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. భిన్న సమూహాల ప్రజలతో కలిసి భారత్ ఇప్పటికీ ఐక్యంగా కొనసాగడం చారిత్రాత్మక అంశమని ఆయన తెలిపారు. 'రాజ్యాంగ రూపకర్తలు దూరదృష్టి గణతంత్ర దేశానికి మార్గదర్శకం చేస్తోంది. ప్రపంచ యవనికపై ఒక పేద, నిరక్షరాస్య దేశం నంచి తనకాళ్లపై తాను నిలబడగలిగే శక్తిని భారత్ సాధించింది' అని ముఖ్యమంత్రి తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక పథకాలు అమల్జేస్తోందని ఆయన చెప్పారు.

సముద్రంలో డంప్ చేసిన 18 కిలోల బంగారం స్వాధీనం

చెన్నయ్ : సముద్రంలో డంప్ చేసిన 18 కిలోల బంగారాన్ని తమిళనాడుకు చెందిన దర్యాప్తు అధికారులు గురువారం నాడు స్వాధీనం చేసుకున్నారు. పడవల నుంచి బంగారం తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో బుధవారం రెవెన్యూ నిఘా కార్యాలయం (డిఆర్ఐ) అధికార బృందాలు 'మండపం' ఏరియాలో సోదాలు నిర్వహించారు. సోదాల్లో భాగంగా సముద్ర జలాల్లో అనుమానస్పదంగా వెళ్తున్న ఒక పడవను వెంబడించారు. దీనిని గుర్తించిన పడవలోని స్మగ్లర్లు కొన్ని వస్తువులను సముద్ర జలాల్లో పడేశారు. ఆ ముఠాను అదుపులోకి తీసుకున్న అధికారులు నీటిలో పడేసిన వస్తువుల కోసం గజ ఈతగాళ్ల సహాయంతో శోధించారు. బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు కొనసాగిన ఈ అన్వేషణలో 1.5 కిలోల చొప్పున బరువు ఉండే 12 బంగారు బార్స్‌ను వెలికితీశారు. మొత్తం 18 కిలోల బరువు ఉండే వీటి ధర రూ.కోట్లలో ఉంటుందని అధికారులు తెలిపారు.

రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక బడ్జెట్

- దేశవ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం
- 300 జిల్లాల్లోని 12 వేలకు పైగా గ్రామాల్లో బడ్జెట్ ప్రతులు దగ్ధం



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) ఇచ్చిన బ్లాక్ డే పిలుపు దేశవ్యాప్తంగా విజయవంతమైంది. దేశవ్యాప్తంగా వేలాది మంది రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఆందోళనలో గురువారం భాగమయ్యారు. 300 జిల్లాల్లోని 12 వేలకు పైగా గ్రామాల్లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కొన్ని గ్రామాల్లో ప్రధాని దిష్టి బొమ్మలను కూడా దహనం చేశారు. బహిరంగ సభల్లో రైతులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాడతామని కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా హెచ్చరించారు.

నిరసనలను ఉద్దేశించి ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు నాయకులు మాట్లాడుతూ.. వ్యవసాయ, సామాజిక రంగాలకు బడ్జెట్ కేటాయింపులను భారీగా తగ్గించడం రైతాంగం, గ్రామీణ శ్రామిక వర్గాల బాధలను తీవ్రతరం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయం కోసం బడ్జెట్ అంచనా 2022-23లో రూ.1,24,000 కోట్ల నుంచి ఈ ఏడాది రూ.1,15,531 కోట్లకు గణనీయంగా తగ్గిందని అన్నారు. ఉపాధి హామీ కోసం కేటాయింపులు 2022-23 సవరించిన అంచనాలో రూ.89,000 కోట్ల నుంచి ఈ బడ్జెట్‌లో రూ.60,000 కోట్లకు తగ్గించారని విమర్శించారు. సవరించిన అంచనా ప్రకారం 2022-23లో రూ.2,25,000 కోట్లుగా ఉన్న ఎరువుల సబ్సిడీలను ఈ ఏడాది రూ.1,75,000 కోట్లకు భారీగా తగ్గించారని, 2022-23 సవరించిన అంచనాలో మార్కెట్ జోక్యం, మద్దతు ధర పథకానికి రూ.1,500 కోట్లు కేటాయించారని, 2023-24 బడ్జెట్ అంచనాలో ఎలాంటి ప్రస్తావన లేదని విమర్శించారు. ఫిబ్రవరి 11న తమిళనాడు, ఫిబ్రవరి 13న కేరళలో బ్లాక్‌డేగా జరుపుతారని ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్, ఎఐఎడబ్ల్యుయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ విజయరాఘవన్, బి వెంకట్ తెలిపారు.



భార్య రి సోల్ జు, కుమార్తె కిమ్ జు యేతో కలిసి సైనిక వార్షిక వేడుకల్లో పాల్గొన్న కిమ్



ఘనంగా ఉత్తర కొరియా 75వ సైనిక వార్షికోత్సవం

- కుటుంబ సభ్యులతో హాజరైన కిమ్

సియోల్ : ఉత్తర కొరియా సైన్యం తన 75వ వ్యవస్థాపక వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా అణ్వాయుధ వాహనాలతో బుధవారం రాత్రి రాజధాని నగరం ప్యోంగ్యాంగ్‌లో కవాతు నిర్వహించారు. ఉత్తర కొరియా అధ్యక్షులు కిమ్ జోంగ్ ఉన్ కుటుంబ సమేతంగా వేడుకలకు హాజరై సైన్యంలో ఉత్సాహాన్ని నింపారు. సైనిక కవాతును వీక్షించడానికి కిమ్ ఎప్పటి లాగానే బాల్కనీ మధ్యలో తన స్థానంలో కూర్చొని వుండగా ఆయన పక్కనే కుమార్తె కిమ్ జు యే (10) కూర్చోవడం విశేషం. ప్రపంచంలోనే అత్యంత శత్రు దుర్భేధ్య శక్తిగా ఆయన సైన్యాన్ని కొనియాడారు.

అంటార్కిటికాలో తగ్గిపోతున్న మంచు

మాడ్రిడ్ : అంటార్కిటికాలో మంచు తగ్గిపోతోంది. జనవరి నెలలో మంచుతో కప్పివున్న ప్రాంతం అంటార్కిటికాలో గతంలో కంటే అత్యంత తక్కువగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూతాపమే దీనికి ప్రధానకారణమని పునరుద్ఘాటించారు. ఐరోపాలో ఈ ఏడాది జనవరి నెలలో నమోదైన ఉష్ణోగ్రతలు అత్యంత ఎక్కువని, మూడో గరిష్ట ఉష్ణతాప జనవరిగా రికార్డుకెక్కిందని శాస్త్రవేత్తలు విశ్లేషించారు. ప్రత్యేకించిన నూతన సంవత్సరం తొలి రోజైన జనవరి 1న ఐరోపా ఖండంలోని అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు యూరోపియన్ యూనియన్ కోపర్నికస్ వాతావరణ విశ్లేషణా సంస్థ (సి3ఎస్) పేర్కొంది. అయితే అంటార్కిటికాలో మంచు కరిగిపోవడం కారణంగా సముద్ర జలాల మట్టాల్లో ప్రభావం చూపదని, ఎందుకంటే అప్పటికే మంచు రూపంలో సముద్ర జలాల్లో భాగంగానే ఉన్నందన పరిమాణంలో తేడా వుండదని తెలిపింది. కానీ మంచు కరిగిపోవడం వల్ల దాని ప్రభావం కారణంగా ప్రపంచ ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోవచ్చునని ఆందోళన వ్యక్తం చేసింది. మంచు కరగకుండా ఉంటే శ్వేత వర్ణ సముద్ర ఉపరితలం 90 శాతం సౌరశక్తిని అంతరిక్షంలోకి తిరిగి పంపేస్తుందని, అయితే మంచు కరిగిపోతే జలాలు సౌరశక్తిని స్వీకరించడం వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయని సి3ఎస్ తెలిపింది.

భూకంప ధాటికి ఆరు మీటర్లు జరిగిన టర్కీ

- 19 వేలకు చేరిన మృతుల సంఖ్య

ఇస్తాంబుల్ : టర్కీ భౌగోళికంగా భూకంప ప్రభావిత ప్రాంతాల కూడలిలో ఉంటుంది. గత సోమవారం సంభవించిన అత్యంత శక్తిమంతమైన భూకంపం ధాటికి ఆ దేశం ఐదు నుంచి ఆరు మీటర్ల మేర పక్కకు కదిలినట్లు ఇటలీకి చెందిన సీస్మాలజిస్ట్ ప్రొఫెసర్ కార్లో డగ్లియాని వెల్లడించారు. టర్కీ ఉన్న టెక్టానిక్ ప్లేట్స్ (భూమి పైపొరలోని ఫలకాలు) మధ్య రాపిడి కారణంగా ఈ కదలిక జరిగినట్లు తెలిపారు. తమ అంచనా ప్రకారం.. ఈ భూకంప తీవ్రతతో సిరియాతో పోలిస్తే టర్కీ 5-6 మీటర్ల పక్కకు జరిగినట్లు వెల్లడించారు. టర్కీ భూభాగం కింద ఉన్న అనతోలియా, అరేబియా, యూరోషియా, ఆఫ్రికా భూఫలకాలు నిరంతరం ఒకదానితో ఒకటి ఢీకొనడంతో 7.8, 7.2 తీవ్రతతో వరుసగా రెండు సార్లు శక్తిమంతమైన భూకంపాలు సంభించినట్లు ఆయన తెలిపారు.

కాగా టర్కీ, సిరియాలో భూకంప శిథిలాల కింద చిక్కుకున్నవారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. హృదయవిదారక దృశ్యాలతో సహాయక సిబ్బంది కన్నీటి పర్యంతం అవుతూనే బాధితులకు రక్షణగా నిలుస్తున్నారు. శిథిలాల కిందే ప్రసవించిన ఒక చిన్నారిని బొడ్డు కోసి వేరు చేసి రక్షించారు. ఆ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి కన్నుమూశారు. ప్రాణాలతో లభించిన బిడ్డను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భూకంపం కారణంగా ఇప్పటి వరకు టర్కీలో 16,546 మంది చనిపోయినట్లు ఆ దేశ అధ్యక్షులు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ తెలిపారు. సిరియాలో 3162 మంది మరణించారు. మరోవైపు ఐక్యరాజ్యసమితి చెందిన సహాయక కాన్వాయ్ టర్కీ నుంచి గురువారం నాడు వాయువ్య సిరియాకు చేరుకున్నాయి. ఈ ప్రాంతంలో తిరుగుబాటు సంస్థల పట్టు కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

పుతిన్‌తో దోవల్ భేటీ



మాస్కో : రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌తో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఎ) అజిత్ దోవల్ గురువారం నాడు సమావేశమయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంతో సహా పలు అంశాలపై చర్చలు జరిపారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించి ఈ సమావేశంలో చర్చలు జరిగాయని మాస్కోలోని భారత దౌత్య కార్యాలయం పేర్కొంది. అయితే ఆ అంశాలు ఏమిటనేది పూర్తి వివరాలు వెల్లడించలేదు. 'ఎస్ఎస్ఎ అజిత్ దోవల్ రష్యా అధ్యక్షులు పుతిన్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. భారత్-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఇకముందు కూడా కొనసాగించాలని ఇరువురు అంగీకరించారు' అని రష్యాలోని భారత దౌత్య కార్యాలయం సామాజిక మాధ్యమాల్లోని అధికారిక ఖాతాల్లో పేర్కొంది. దోవల్ బుధ, గురువారాల్లో రెండు రోజులు పాటు రష్యాలో పర్యటించారు.



మైనింగ్ కార్మికులను చేరవేసేందుకు వినియోగిస్తున్న విమానాన్ని తగులబెడుతున్న బ్రెజిల్ పర్యావరణ ఏజెన్సీ అధికారులు

బ్రెజిల్‌లో అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం

- ఆదివాసీలకు రక్షణగా లూలా ప్రభుత్వం

బ్రసిలియా : అక్రమంగా తవ్వకాలు జరుపుతూ ఆదివాసీ ప్రజలను అనారోగ్యపాల్జేస్తున్న మైనింగ్ కంపెనీలపై బ్రెజిల్ ప్రభుత్వం కన్నెర్ర చేస్తోంది. అమెజాన్ అడవుల్లో మారుమూల ప్రాంతంలో యనోమామి మూలవాసులుండే ప్రాంతంలో బంగారు ఖనిజ తవ్వకాలు యథేశ్చగా చేసుకునేందుకు మాజీ అధ్యక్షుడు బోల్సోనారో నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్థికాభివృద్ధి పేరుతో అనుమతులచ్చింది. ఈ ఖనిజ తవ్వకాల కారణంగా అక్కడి ఆదివాసీ ప్రజలు పోషకాహారం కూడా దొరక అనేక రుగ్మతలకు గురయ్యారు. తాము అధికారంలోకి రాగానే మైనింగ్ కార్యకలాపాలను నిలిపేస్తామని అధ్యక్ష ఎన్నికల వేళ ఇచ్చిన హామీని ప్రస్తుత అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వా నిలబెట్టుకున్నారు. మైనింగ్ కార్యాకలాపాలు ఎక్కడివక్కడే ఆపేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేట్ మదంతో ఉత్తర్వులు పట్టించుకోకుండా అక్రమంగా మైనింగ్ చేస్తున్న సంస్థలపై లులా ప్రభుత్వం భారీ స్థాయిలో ఆపరేషన్ చేపట్టింది. ఖనిజ తవ్వకాలకు సిబ్బందిని చేరవేసే పడవలను, విమానాలను సైతం పర్యావరణ పరిరక్షణ సంస్థ అధికారులు బుధ, గురువారాల్లో తగులబెట్టారు. ఖనిజ క్షేత్రాల వద్ద ఉన్న కార్యాలయాలను ధ్వంసం చేశారు. భారీ సంఖ్యలో ఆయుధాలను, పెట్రోలు తదితర ఇంధనాన్ని స్వాధీనం చేసుకుంది. బ్రెజిల్ పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ ఇబామా, ఆదివాసీ వ్యవహారాల శాఖ పునామీ సంయుక్త ప్రత్యేక బలగాలతో కలిసి ఈ ఆపరేషన్‌ను ఉమ్మడిగా చేపట్టాయి. దట్టమైన ఈ అటవీ ప్రాంతం నుంచి సుమారు 20 వేల మంది చట్ట వ్యతిరేక ఖనిజ తవ్వకందార్లు పరారమైనట్లు అధికారులు తెలిపారు. అక్రమ ఖనిజ తవ్వకాల సిబ్బంది, స్థానిక ఆదివాసీ మనోమామీ మధ్య చిచ్చు రాజేసి కార్పొరేట్ కంపెనీలు గత ప్రభుత్వ అండదండలతో భారీ స్థాయిలో దోపిడికి పాల్పడ్డాయి. అక్కడి వనరులన్నిటినీ దోచుకునేందుకు ప్రయత్నించాయి. ఇప్పుడు లులా ప్రభుత్వం ఆ దోపిడికి ముకుతాడు వేసి అక్కడి ఆదివాసీ ప్రజల సంక్షేమానికి పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది.



మీకోసం


కాటన్ బట్టను సోడాలో ముంచి తుప్పు పట్టిన ఇనుప వస్తువులను తుడిస్తే, తుప్పు వదులుతుంది.

జీవన సౌరభం

నిద్రలో కనే కలలు ఎప్పుడూ నిజం కావు. ఏ కల కోసమైతే నిద్రను వదులుకుంటారో అదే నిజమవుతుంది.

చల్ చల్ గుర్రం .. చలాకీ గుర్రం ...

పిల్లలూ! అతి వేగంగా పరుగు తీసే జంతువుల్లో గుర్రం ఒకటి. మరి ఈ రోజు గుర్రం గురించి మరిన్ని విషయాలు తెలుసు కుందామా?




అంటార్కిటికాలో తప్ప దాదాపుగా అన్ని ఖండాల్లోనూ, అన్ని దేశాల్లోనూ గుర్రాలున్నాయి. వీటిలో 300 రకాలున్నాయి. 14 వేల ఏళ్ల క్రితం నుంచి మనిషి వీటిని మచ్చిక చేసుకుని పెంపుడు జంతువుగా చేసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా 60 మిలియన్ల గుర్రాలున్నాయని అంచనా.

ఆడ గుర్రాలు 11 నుంచి 12 నెలల పాటు పిల్లను మోసి ఆ తర్వాత కంటుంది. పుట్టిన పిల్ల కొద్ది గంటల్లోనే నడుస్తాయి. పరుగెడతాయి కూడా. ఏడాది వయసొచ్చే వరకూ తల్లి వెంటే ఉంటుంది. తర్వాత అది సొంతంగా మొక్కలు, గడ్డిని తింటూ ఒంటరిగా తిరుగుతుంది. వీటి శరీరంలో 205 ఎముకలుంటాయి. తిండి కన్నా నీటిని ఎక్కువగా తాగేందుకు ఇష్టపడతాయి. గుర్రాల చూపు చాలా ప్రత్యేకం. 350 డిగ్రీల కోణంలో చూడగలవు. అయితే రంగుల్ని గుర్తించలేవు. కింద పడుకునే కాదు, నిలబడి కూడా నిద్రపోగలవు. రకరకాల హావ భావాల్ని ముఖం ద్వారా వ్యక్తపరుస్తాయి గానీ నవ్వలేవు. తలలో మెదడు ఆక్రమించిన స్థలం కంటే నోట్లో పళ్లు ఉండే స్థలమే ఎక్కువ. పెద్దవిగా ఉంటాయి.

పరిగెత్తేప్పుడు ఒక సమయంలో మొత్తం నాలుగు కాళ్లూ గాల్లోనే ఉంటాయి. మామూలు గుర్రం గంటకు 27 మైళ్ల వేగంతో పరిగెడితే బాగా పరిగెట్టేది గంటకు 55 మైళ్ల వేగంతో పరిగెడుతుంది. అడవుల్లో మందలుగా తిరిగే ఇవి దాదాపు 30 ఏళ్లపాటు జీవిస్తాయి. మగ గుర్రాన్ని స్టాలియన్ అనీ, ఆడ గుర్రాన్ని మేర్ అనీ అంటారు. అలాగే పిల్లని ఫౌల్ అని పిలుస్తుంటారు.

చిన్నారుల్లో వివిధ మానసిక రుగ్మతలు నయం చేసేందుకు ఈక్వెస్ట్రియన్ రైడింగ్ గుర్రపు స్వారీ మంచిదని నిపుణులు అంటున్నారు. ఈ థెరపీ చాలా దేశాల్లో అందుబాటులో ఉంది. పోలియో, పక్షవాతం, మెదడు, వెన్నెముక సమస్యలు, వినికిడి, భావ వ్యక్తీకరణ, స్థిమితం కోల్పోవడం వంటి వాటికి చక్కటి చికిత్స గుర్రపు స్వారీ అని వైద్యులు చెబుతున్నారు. స్వారీలో మెదడు, శరీరానికి మధ్య చురుకైన సమన్వయం ఏర్పడటానికి దోహదం చేస్తుంది. దాంతో మానసిక ఉత్తేజం కలుగుతుంది.

లెక్క తేల్చండి



చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

జవాబు : 106

నేను గీసిన బొమ్మ



- రంగ సంజన,
7వ తరగతి,
అక్షర ఇంటర్నేషనల్ స్కూలు,
సైదాబాద్,
హైదరాబాద్.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆత్మస్థైర్యమే ఆమె బలం

భర్త మరణం శ్రీదేవిని ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టేలా చేసింది. సమాజంలో ఒంటరి మహిళ పట్ల వున్న చిన్నచూపు, వేధింపులలూ తనని స్వతంత్రంగా బతకాలి అనే నిర్ణయం తీసుకునేలా చేశాయి. కుటుంబసభ్యులు వద్దని వారించినా, బంధువులు సూటిపోటు మాటలన్నా ఆటో నడపటం నేర్చుకొంది. ఎనిమిదేళ్లుగా ఆటో నడుపుతూ, వచ్చిన ఆదాయంతో పిల్లల్ని పెంచి, పెద్ద చేసింది. ఆటో ప్రయాణంలోనూ ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. రోడ్డు ప్రమాదంలో ప్రాణం మీదకు వచ్చినా ఆటో నడపడం మాత్రం ఆపలేదు. స్వశక్తితో బతకాలన్న ఆమె సంకల్పం ఎందరికో స్ఫూర్తిదాయకం.



విజయవాడ, కృష్ణలంకకు చెందిన రేపాని శ్రీదేవి పేద కుటుంబానికి చెందిన మహిళ. ఈమె చిన్నప్పుడే ఓ ప్రమాదంలో తల్లిదండ్రులు చనిపోయారు. ఓ తమ్ముడు ఉన్నాడు. వీరి పరిస్థితి గమనించి పిన్ని (అమ్మ చెల్లి), బాబాయి చేరదీశారు. తమ ఇద్దరు బిడ్డలతో సమానంగా పెంచారు. శ్రీదేవి పదో తరగతి వరకు చదువుకుంది. పై చదువులు చెప్పించే స్తోమత లేక కృష్ణలంకకు చెందిన శ్రీనివాసరావుకు ఇచ్చి పెళ్లి చేశారు. ఆయన వంట మాస్టారు. కొన్నాళ్లకు ఇద్దరు మగపిల్లలు పుట్టారు. ప్రతినెలా భర్త తీసుకువచ్చే జీతంతో ఇల్లు గడుపుతూ పిల్లల్ని చూసుకుంటూ శ్రీదేవి ఇంట్లోనే ఉండేది.

పదేళ్ల క్రితం శ్రీనివాసరావు తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఆసుపత్రికి తీసుకెళ్లగా లివర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. ఆయన దీర్ఘకాలంగా ఓ హోటల్‌లో కట్టెల పొయ్యి దగ్గర ఉండి వంట చేశాడు. ఆ పొగ పీల్చడం వల్ల జబ్బుపడ్డాడని, పని మానుకోవాలని చెప్పారు. దాంతో శ్రీనివాసరావు తీవ్ర అనారోగ్యంతో ఇంట్లోనే ఉండసాగాడు. అప్పటి వరకూ ఇంట్లో ఉన్న శ్రీదేవి కుటుంబం కోసం ఉపాధి వెతకులాట ప్రారంభించింది. పగలంతా పిల్లల్ని, భర్తను చూసుకుంటూ అనుకూలంగా ఉన్న నైట్ సెక్యూరిటీ గార్డుగా చేరింది. వచ్చే రూ.6 వేలు సరిపోకపోవడంతో అప్పు చేసి మరీ శ్రీనివాసరావుకు వైద్యం అందించింది. కాని పరిస్థితి విషమించి ఎనిమిదేళ్ల క్రితం భర్త చనిపోయాడు. దాంతో ఆమె కుంగిపోయింది. కొన్ని రోజులు ఇంటి నుంచి బయటకు రాలేకపోయింది.

అవమానాలైనా ...

రెండు నెలల తర్వాత పిల్లల్ని బాగా చూసుకోవాలన్న ఆశతో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో ఆయాగా చేరింది. ఒంటరి మహిళ అని తెలిసి కొంతమంది చిన్నచూపుగా మాట్లాడం భరించలేకపోయింది. ఆ ఉద్యోగం మానేసింది. స్థానిక ప్రదేశంలో కొంతమంది వృద్ధులకు కేర్ టేకర్‌గా చేసింది. అక్కడా సమస్యలు ఎదుర్కొంది. సొంతంగా ఏదైనా చేయాలని నిర్ణయించుకుంది. ఆ సమయంలో 'ఆసక్తి ఉన్న డ్వాక్రా మహిళలకు ఫ్రీగా ఆటో డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి, ఆటో ఇప్పిస్తాం' అన్న



అధికారుల ప్రకటన కనిపించింది. శ్రీదేవి, మరి కొంత మహిళలు 'మేము ఆటో తోలడం నేర్చుకుంటాం' అని ధైర్యంగా ముందుకు వచ్చారు. నులకపేట సమీపంలో రామ్‌-కార్ కంపెనీ సంస్థ ఆధ్వర్యంలో ఆటో డ్రైవింగ్‌లో శిక్షణ తీసుకున్నారు. శ్రీదేవి అప్పటికే స్కూటీ నడిపిన అనుభవం ఉండటంతో త్వరగా నేర్చుకోగలిగింది. సిటీలో డిఆర్‌టిఎస్ రోడ్డు, కొండపల్లి, ఆగిరిపల్లి...అన్నీ రోడ్లు తిరుగుతూ సుమారు 70 కి.మీ. డ్రైవింగ్ చేయగల సామర్థ్యం సంపాదించింది. పిల్లలు, తమ్ముడు, బంధువులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆటో నేర్చుకోవడానికి వెళ్లొద్దు.. నడపద్దు అంటూ అడ్డంకి చెప్పారు. ఏ తోడులేని మహిళకు సమాజంలో ఎటువంటి వేధింపులుంటాయో తనకు మాత్రమే తెలుసునని, ఒకరి దగ్గర పనికి వెళ్లనని చెప్పి శ్రీదేవి పట్టుదలగా ఆటో నేర్చుకుంది.

ప్రమాదం జరిగినా..

మూడు నెలలు శిక్షణ పూర్తి అయిన తర్వాత ఓ బ్యాంకులో రూ.4.5 లక్షల లోను తీసుకుని ఆటో కొనుగోలు చేసింది. ఉచితంగా సిటీ మొత్తం తిప్పుకునేలా అధికారులు అనుమతి ఇచ్చారు. దాంతో చాలా తక్కువ సమయంలో శ్రీదేవి మంచి ఆటో డ్రైవర్‌గా గుర్తింపు సంపాదించింది. రోజూ స్థానిక ఏరియాలో పిల్లల్ని స్కూలుకు తీసుకెళ్లడం, తీసుకురావడం చేస్తూ ప్రతి నెలా రూ.10 వేలు, ఖాళీ సమయంలో బాడుగకు తిప్పుతూ రూ.500 సంపాదించింది. కొన్నాళ్లకు అప్పు తీర్చింది. పిల్లలను చదివించింది. ఓ రోజు రాత్రి ఆటో నడుపుతూ ఇంటికి వస్తున్న క్రమంలో జోరున వర్షం. రామవరప్పాడు దగ్గర రోడ్డు కోతకు గురై ఆటో పక్కకు ఒరిగి, శ్రీదేవి కింద పడింది. తనపై ఆటో పడి కాలికి గాయం అయ్యింది. దాంతో వర్షం నీళ్లు ఆటోలోకి వచ్చి పూర్తిగా మునిగిపోయింది. ఊపిరాడలేదు. ఆ సమయంలో ఆమె ప్రాణాలు పోయాయినుకుంది. పిల్లలు గుర్తొచ్చి బలమంతా కూడగట్టుకుని ఆటో ఇనుప రాడ్డు సాయంతో లేచింది. ఫోన్ నీళ్లల్లో కొట్టుకుపోయింది. అలాగే కాలు ఈడ్చుకుంటూ రోడ్డు మీదకు వచ్చి ఓ వ్యక్తి సాయం కోరింది. ఆయనే శ్రీదేవి పిల్లలకు సమాచారం ఇచ్చాడు. వాళ్లు వచ్చి ఆమెను ఆసుపత్రికి తరలించారు. అందరూ ఒక్కసారిగా కోపాన్ని ప్రదర్శించారు. 'ఆడవాళ్లు ఆటో నడపడం ఏంటి? అసలు ఈ చేతకాని పనులు నీకు ఎందుకు? ఇక నుంచి ఆటో నడపకు' అంటూ వాదించారు. అయినా శ్రీదేవి ఆగలేదు. చేతిలో విద్య ఉండగా ఒకరి దగ్గర పనిచేయడానికి మనస్కరించలేదు. గాయమయిన నెల రోజులకు ఆటో నడిపింది. పిల్లలు పెద్దవాళ్లు అయ్యాక పెళ్లిళ్లు చేసింది. తరువాత వారూ తల్లి మనసు అర్థం చేసుకున్నారు. పెద్దబ్బాయి మెడికల్ ఫీల్డ్‌లో స్థిరపడగా, చిన్నబ్బాయి తనతో పాటు ఆటో నడుపుతున్నాడు.

వివక్ష ఎదుర్కొంటూ ...

శ్రీదేవి ఆటో నడుపుతున్న క్రమంలో మగ ఆటో డ్రైవర్లు ఆమెను చాలా సందర్భాల్లో బెదిరించడం చేశారు. 'మీరు ఈ ఏరియాకు ఎందుకు వచ్చారు?, మా ఏరియా ప్రయాణికులను ఎక్కించుకోవొద్దు' అంటూ మాట్లాడేవారు. అయినా శ్రీదేవి భయపడకుండా ధైర్యంగా సమాధానం చెబుతుంది. ఎప్పుడైనా రాత్రివేళలో ఆటోలో వస్తున్నప్పుడు ఆకతాయిలు భయపెట్టడానికి చూస్తూ ఉంటారు. వారు పారిపోయేలా గంభీరమైన స్వరంతో సమాధానం చెబుతుంది. మహిళా ఆటో డ్రైవర్ అయితే సురక్షితం అని భావించిన పిల్లల తల్లిదండ్రులు ఆమెను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. దాంతో శ్రీదేవి కూడా వారికి నమ్మకంగా ఎనిమిదేళ్లగా పిల్లల్ని స్కూలుకు తీసుకెళుతూ తల్లో నాలుకలా కలిసిపోయింది. 'నా ఆటో ఎక్కి చాలామంది ఆడవాళ్లు..'ఆటోనే నడపాలన్న ఆలోచన ఎందుకు కలిగింది? మీ కుటుంబ పరిస్థితి ఏంటి? మాకు ఆటో నేర్పిస్తారా?' అంటూ ప్రశ్నిస్తారు. ఒంటరి మహిళగా బతకాలంటే చాలా సమస్యలు వస్తూ ఉంటాయి. వాటిని ఎదుర్కోవాలంటే ధైర్యం కావాలి. దాన్ని ఎప్పుడూ కోల్పోను. ఆత్మస్థైర్యమే నా బలం' అంటోంది శ్రీదేవి.

- పద్మావతి



పుస్తకంగా శ్రీదేవి జీవిత చరిత్ర

'శ్రీదేవి ఒక అద్భుతం. ఆమెకు నటన అంటే ఎంతో ఇష్టం. స్క్రీన్‌పై ఆమె కనిపించినప్పుడు అభిమానుల నుంచి వచ్చే స్పందన చూసి చాలా సంతోషించేది. తన వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచేది. ధీరజ్ ఆమె జీవిత చరిత్రను పుస్తకంగా రాయడం మాకు ఆనందంగా ఉంది. ఎందుకంటే ఆయన్ని మా కుటుంబసభ్యుల్లో ఒకరిగా భావిస్తాం' అని బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్ అన్నారు. శ్రీదేవి జీవిత చరిత్రను ప్రముఖ రచయిత ధీరజ్ కుమార్ 'ది లైఫ్ ఆఫ్ ఎ లెజెండ్' పేరుతో రచించనున్నారు. ఈ సందర్భంగా బోనీ కపూర్ పైవిధంగా స్పందించారు. బాలనటిగా సినీ జీవితం మొదలుపెట్టి అగ్రహీరోలందరి సరసన నటించిన శ్రీదేవి తన నటనతో అన్ని భాషల్లోనూ అభిమానులను సంపాదించుకున్నారు. ఆమెకు ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయి. శ్రీదేవి కెరీర్‌లో అత్యంత ప్రశంసలు పొందిన 'ఇంగ్లీష్ వింగ్లీష్' చిత్రాన్ని ఆమె ఐదో వర్ధంతి సందర్భంగా ఈ నెల 24న చైనాలో విడుదల చేయనున్నారు. 6 వేల థియేటర్లలో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. ఎన్నో అద్భుతమైన సినిమాలతో అలరించిన శ్రీదేవి 2018 ఫిబ్రవరి 24న మరణించారు.

నా పేరు వెనుక తోక వద్దు



'నా పేరు వెనుక మేనన్‌ను కొనసాగించకూడదనే ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. స్కూల్‌లో చేరినప్పుడు ఇంటిపేరుతో సహా మన పేరు రాస్తుంటారు. నాక్కూడా సంయుక్త మేనన్ అనే పేరును నమోదు చేశారు. అప్పట్లో దాని గురించి అంతగా అవగాహన లేదు. రాను రాను.. ఒక వ్యక్తి పేరు వెనుక ఎందుకు ఇలాంటి తోకలు ఉండాలి? అనే ఆలోచన నాలో మొదలైంది. నా తల్లిదండ్రులు ఎంతోకాలం క్రితమే విడాకులు తీసుకున్నారు. మా నాన్న ఇంటి పేరుని కొనసాగించడం అమ్మకు ఇష్టం లేదు. నా తల్లి భావాలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నాను. నా సోషల్‌మీడియా ఖాతాలు, నేను నటించే సినిమాల్లోనూ సంయుక్తగానే ఉంటుంది. విలక్షణమైన పాత్రల్లో నటించాలనే ఆలోచన ఉంది. అందుకు అనుగుణంగా కెరీర్ మొదలైన నాటి నుంచి విభిన్నమైన పాత్రలు పోషిస్తున్నా. 'సార్'లో నా పాత్ర అద్భుతంగా ఉంటుంది. నా పాత్రకు ఎమోషనల్ సీన్స్ ఎక్కువ. చిన్నప్పటి నుంచి వ్యక్తిగతంగా నేను ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. అందువల్ల ఎమోషనల్ సీన్స్‌లో నటించడం నాకు సవాలుగా అనిపించలేదు' అంటున్నారు నటి సంయుక్త.

'భీమ్లానాయక్' చిత్రంతో తెలుగుప్రేక్షకులకు పరిచయమైన మలయాళ నటి సంయుక్త ప్రస్తుతం ధనుష్ హీరోగా నటిస్తోన్న 'సార్' సినిమా కోసం పనిచేస్తున్నారు. తెలుగు-తమిళ భాషల్లో రిలీజ్ కానున్న ఈ చిత్ర ట్రైలర్ తాజాగా విడుదలచేశారు.



ఏజంట్ రవీంద్ర కౌశిక్ బయోపిక్

ఇప్పటికే పలువురు ప్రముఖుల బయోపిక్‌లు విడుదలై హిట్ అందుకున్నాయి. తాజాగా మరో రియల్ హీరో జీవిత చరిత్ర సినిమాగా రానుంది. భారత్‌కు గూఢచారిగా పనిచేసిన రవీంద్ర కౌశిక్ జీవితంలో జరిగిన సంఘటనలను 'ది బ్లాక్ టైగర్' పేరుతో తెరపై చూపించడానికి బాలీవుడ్ దర్శకుడు సిద్ధమయ్యారు. బాలీవుడ్ స్టార్ దర్శకుడు అనురాగ్ బసు పాకిస్థాన్‌లో ఇండియన్ ఏజంట్‌గా పనిచేసిన రవీంద్ర కౌశిక్ బయోపిక్ రూపొందించనున్నారు. 'రవీంద్ర కౌశిక్ ధైర్యానికి పరాక్రమానికి నిలువెత్తు నిదర్శనం. 20 ఏళ్ల వయసులోనే దేశం కోసం ఎన్నో సాహసాలు చేశాడు. జాతీయ, అంతర్జాతీయ భద్రతా విషయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఇలాంటి వాళ్లు మన చరిత్రలో ఎంతో మంది ఉన్నారు. వాళ్ల నుంచి మనం నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి' అని అనురాగ్ అన్నారు. హరియాణాలో పుట్టిన రవీంద్ర కౌశిక్‌ను అందరూ బ్లాక్ టైగర్ అని పిలుస్తారు. విధి నిర్వహణలో పాకిస్థాన్‌కు దొరికిపోయి జైలు శిక్ష అనుభవిస్తూ వీరమరణం చెందాడు.

అరుణ్ విజయ్‌కు గాయాలు



కోలీవుడ్ హీరో అరుణ్ విజయ్ షూటింగులో గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మరో వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఆయుర్వేద చికిత్సా కేంద్రంలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అరుణ్ విజయ్ హీరోగా 'అచ్చం ఎన్నదు ఇల్లైయే' అనే చిత్రం తెరకెక్కుతుంది. ఏ.ఎల్.విజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఎమీ జాక్సన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. నాలుగు రోజుల క్రితం షూటింగ్‌లో ప్రమాదవశాత్తు అరుణ్‌కు గాయాలయ్యాయి. దీంతో ఆయన కేరళకి వెళ్లి ఆయుర్వేద చికిత్స చేయించుకుంటున్నారు. తన చికిత్సకు సంబంధించిన ఫొటోను షేర్ చేసిన అరుణ్ విజయ్ ' ఇది నాలుగో రోజు చికిత్స. త్వరలోనే షూటింగ్‌లో పాల్గొంటా' అని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. దీంతో 'త్వరగా కోలుకోవాలి అన్న'.. అంటూ అభిమానులు స్పందిస్తున్నారు.

తిప్పేసిన జడేజా, అశ్విన్

- రోహిత్ అర్ధసెంచరీ
- ఆస్ట్రేలియా 177ఆలౌట్, ఇండియా 77/1



నాగ్‌పూర్: తొలి టెస్టులో టీమిండియా స్పిన్నర్ రవీంద్ర జడేజా ఐదు వికెట్లకి తోడు అశ్విన్ మెరుపులకు తోడు.. రోహిత్ శర్మ అర్ధసెంచరీతో కదం తొక్కడంతో తొలిరోజు టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాను తొలి ఇన్నింగ్స్‌లో 177పరుగులకే ఆలౌట్ చేసింది. గాయంనుంచి కోలుకున్న తర్వాత టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్న రవీంద్ర జడేజా(5/47), అశ్విన్(3/42) బౌలింగ్‌లో అదరగొట్టారు. తొలుత భారత పేసర్లు షమీ(1/18), సిరాజ్(1/30) ఆరంభంలోనే ఆసీస్ ఓపెనర్లు ఖవాజా(1), డేవిడ్ వార్నర్(1)లను ఔట్ చేశారు. ఆ తర్వాత లబూషేన్(49: 123 బంతుల్లో), స్టీవ్ స్మిత్ (37: 107 బంతుల్లో) కాసేపు అడ్డుపడినా.. రవీంద్ర జడేజా, అశ్విన్ ఆసీస్ జట్టుకు ముచ్చెమటలు పట్టించడంతో తొలిరోజే ఆస్ట్రేలియా జట్టు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియాకు ఓపెనర్లు కేఎల్ రాహుల్, కెప్టెన్ రోహిత్ శర్మ శుభారంభం అందించారు. రోహిత్(56నాటౌట్) అర్ధసెంచరీతో రాణించగా.. కేఎల్ రాహుల్(20) వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో తొలిరోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోయి 77పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ రెండేళ్ల తర్వాత టెస్టుల్లో అర్ధశతకం కొట్టాడు. ఇక కేఎల్ రాహుల్ (20)మర్ఫీ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔట్యాడు. నైట్‌వాచ్‌మన్‌గా వచ్చిన రవిచంద్రన్ అశ్విన్ క్రీజ్‌లో ఉన్నాడు.

స్కోర్‌బోర్డు..

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: వార్నర్ (బి)షమీ 1, ఖవాజా (ఎల్‌బి)సిరాజ్ 1, లబూషేన్ (స్టంప్)భరత్ (బి)జడేజా 49, స్మిత్ (బి)జడేజా 37, రేన్‌షా (ఎల్‌బి)జడేజా 0, హ్యాండ్‌కోంబ్ (ఎల్‌బి)జడేజా 31, క్యారీ (బి)అశ్విన్ 36, కమిన్స్ (సి)కోహ్లి (బి)అశ్విన్ 6, మర్ఫె (ఎల్‌బి)జడేజా 0, లియాన్ (నాటౌట్) 0, బోలండ్ (బి)అశ్విన్ 1, అదనం 15. (63.5ఓవర్లలో ఆలౌట్) 177పరుగులు. **వికెట్ల పతనం:** 1/2, 2/2, 3/84, 4/84, 5/109, 6/162, 7/172, 8/173, 9/176, 10/177 **బౌలింగ్:** షమీ 9-418-1, సిరాజ్ 7-3-30-1, జడేజా 22-8-47-5, అక్షర్ 10-3-28-0, అశ్విన్ 15.5-2-42-3.

ఇండియా తొలి ఇన్నింగ్స్: రోహిత్ (బ్యాటింగ్) 56, కేఎల్ రాహుల్ (సి అండ్ బి)మర్ఫీ 20, అశ్విన్ (బ్యాటింగ్) 0, అదనం 1, (24ఓవర్లలో వికెట్ నష్టానికి) 77పరుగులు. **వికెట్ల పతనం:** 1/76 **బౌలింగ్:** కమిన్స్ 4-1-27-0, బోలండ్ 3-1-4-0, లియాన్ 10-3-33-0, మర్ఫీ 7-0-13-1.

మయాంక్ డబుల్ సెంచరీ

కర్ణాటక 407.. రంజీట్రోఫీ సెమీఫైనల్స్

బెంగళూరు: సౌరాష్ట్రతో జరుగుతున్న రంజీట్రోఫీ సెమీఫైనల్లో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్(249) డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. దీంతో కర్ణాటక జట్టు రెండోరోజు 407పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 5వికెట్ల నష్టానికి 229పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన కర్ణాటక జట్టును కెప్టెన్ డబుల్ సెంచరీతో ఆదుకున్నాడు. వికెట్ కీపర్ శరత్(66) అర్ధ సెంచరీ మినహా మిగతా బ్యాటర్స్ నిరాశపరిచారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ ఘోరంగా విఫలమయ్యారు. సౌరాష్ట్ర బౌలర్లు సకారియా, కుశాంగ్‌కు మూడేసి, చిరాగ్, ప్రేరక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 2వికెట్ల నష్టానికి 76పరుగులు చేసింది. స్నెల్ పటేల్(0), వి. జడేజా(22) నిరాశపరచగా.. ఓపెనర్ దేశాయ్(27), షెల్డన్(27) క్రీజ్‌లో ఉన్నారు.

కటక్ వేదికగా మధ్యప్రదేశ్‌తో జరుగుతున్న మరో సెమీస్‌లో బెంగాల్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 438పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన మధ్యప్రదేశ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లు నష్టపోయి 56పరుగులు చేసింది.

శ్రీకర్ భరత్ అరంగేట్రం



నాగ్‌పూర్: తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురానికి చెందిన కోన శ్రీకర్ భరత్ రెండేళ్లుగా జాతీయ జట్టుకు ఎంపికవుతున్నా.. అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసే అవకాశం దక్కలేదు. ఫుల్‌టైమ్ వికెట్ కీపర్ కోటాలో రిషబ్ పంత్ తుది జట్టులో చోటు దక్కించుకోవడం.. శ్రీకర్ భరత్ బెంచ్‌కే పరిమితం కావడం పరిపాటి అయ్యింది. ఇటీవల కారు ప్రమాదంలో రిషబ్ పంత్ తీవ్రంగా గాయపడడంతో నాగ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో భరత్ తుది జట్టులో చోటు దక్కించున్నాడు. ఇదే క్రమంలో అరంగేట్రం టెస్టులోనే అద్భుత వికెట్ కీపింగ్‌తో అదరగొట్టాడు. మార్నస్ లబూషేన్‌ను మెరుపు వేగంతో స్టంపౌట్ చేసి మాజీ వికెట్ కీపర్ మహేంద్ర సింగ్ ధోనీని గుర్తు చేశాడు. శ్రీకర్ భరత్ తల్లిదండ్రులు ఉద్యోగరీత్యా విశాఖపట్నంలో స్థిరపడ్డారు. 2012లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన భరత్ మొత్తం 78 మ్యాచ్‌లు ఆడి తొమ్మిది సెంచరీలు, 23 అర్ధ సెంచరీలతో 4,283 పరుగులు సాధించాడు. 2015లో గోవాతో జరిగిన రంజీ మ్యాచ్‌లో ట్రిపుల్ సెంచరీ (308) సాధించిన తొలి వికెట్ కీపర్‌గా ఘనత సాధించాడు. ఈ ప్రతిభతో భారత 'ఎ' జట్టులో రెగ్యులర్ సభ్యుడిగా మారిన భరత్ 2015లో ఐపిఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2021లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, 2022లో ఢిల్లీ తరపున ఆడాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68